20 పేజీలు అణా

చందా రు. 4.

R. M. No. 3152.

జమీన్ రైతు

ఇది పల్లెటూళ్ల పత్రిక

హిందూ దేశంలో అన్ని పల్లెటూళ్లకు కావల్సిన ప్రకటన దార్లు పల్లెటూళ్లకు తెలం పాలంటే ఈ పత్రికలోనే ప్రకటన చెయ్యాలి.

సంపుటం 9 | శుక్రవారము - నెల్లూరు - 18-11-38. | సంచిక 45

జర్మనీలో యూదుల నరకం

దేవాలయాలు, దుకాణాలు నాజీలు తగులబెట్టుట.

—:o:—

బాధలకోసం అనేకులు ఆత్మహత్య చేసుకొనిరి.

యూరోపులో యూదులు ఫాసిస్టురాజ్యాల వలన అనేకబాధలు పెట్టబడుచున్నారు. తీవ్రముగ నిర్బంధాలకు గురియగుచున్నారు. ఈమధ్య జకోస్లోవేకియా, ఇటలీలు కత్తికట్టాయి. అక్కడి యూదులమీద నిర్బంధాలు చేయబడ్డాయి. ఇటలీ యూదులను ఇటలీజాతిని చేరరాదని వివాహాలు చేసుకోరాదని ప్రకటించారు. పోలెండుదేశస్థులగు యూదులను జర్మనీలో వెలిగొట్టి అరెస్టుచేసి పోలెండుసరిహద్దుకు తీసుకపోయి వదలేశారు. పోలెండువారిని తమదేశంలోనికి రానివ్వలేదు. సరిహద్దులో రెండుదేశాల సైన్యాలమధ్య వీరు అనుభవించు నానాఅవస్థలు అనుభవించవలసి వచ్చింది. హిట్లరు, ముసోలినీల ప్రోద్బలంతో పాలస్తీనాలో అరబ్బులు యూదులపై పశుబలం వుపయోగించ మొదలిడిరి. దీనికి ప్రతీకారంగా అన్నిదేశాలలో వుండే యూదులు జర్మనీ వస్తువులను బహిష్కరించడానికి పూనుకొన్నారు.

ఈవిధంగా ఎక్కడచూచినా యూదులు పడు బాధలు చూచి ఒక పోలెండు యూదుడు పారిస్‌లో జర్మనీ రాయబారి నొకని చంపాడు. ఇంతవలన నేడు జర్మనీలో యూదులు అనుభవించుచుండే నరకం యే నాగరిక దేశంలోను కాంచము. జర్మని ప్రజలందరు యూదులపై దారుణమగు హింసలు సలుప మొదలిడిరి. దేశమంతా అట్టుడికినట్టు వుడికి పోయింది. ఎర్రని వస్తువును చూచిన ఎద్దు యెటుల రేగునో అటులే యూదులను చూచిన ప్రజలు రెచ్చిరి. జనసామాన్యమంతా యేలాటి అడ్డులేకుండా యూదులకు నానాబాధలు కల్పించ మొదలిడిరి. యూదుల దేవాలయములు, దుకాణములు, ప్రార్థన మందిరములను తగులబెట్ట మొదలిడిరి. యూదుల దుకాణములు దోచుకొనబడి వస్తువులన్నియు వీధులలో చెల్లాచెదరుగా పారవేయబడెను. ప్రజలు యిష్టము వచ్చినటుల వస్తువులను తీసుకొనిపోయిరి. [illegible] ఇండ్లలోనికిగూడ జొరబడి సామానుల కిటికీలగుండ ఇవతలికి పారవేసిరి. ఒక్క బెర్లిన్ నగరంలోనే గాకుండా ఈ అంటువ్యాధియు దేశమంతటా [illegible] చేసింది. [illegible] యూదులపైన జర్మనులు [illegible]. అనేకచోట్ల యూదులను ఎక్కడ కనబడితే వారిని అక్కడనే అరెస్టుచేశారు. నిద్రపోతున్నవారిని, భోజనాలుచేస్తున్నవారినిగూడా నిర్దాక్షిణ్యంగా పట్టుకొన్నారు. ఈహింసకు, నానాబాధలకు ఓర్వలేక అనేకమంది యూదులు ఆత్మహత్య గావించుకొన్నారు.

యూదులు ఆ [illegible] దగ్గరకు పోరాదనియు, ఈ వుత్తర్వు వుల్లంఘించినవారికి 20సం॥ శిక్ష విధింపబడుననియు శాసించబడెను.

ఈహింసతో యూదుల అవస్థ అంతేదు. వాన్‌రత్ మరణానికిగాను జర్మనీలో యుండే యూదులు 100 కోట్ల మార్కులు జరిమానాక్రింద కట్టాలని నాజీప్రభుత్వం ప్రకటించినది. జర్మనీలో 4 లక్షలమంది, ఆస్ట్రియాలోను, ఇతర జర్మను ప్రదేశాలలోను, [illegible] లక్షలమంది యూదులున్నారు. వీరందరు కలసి 100 కోట్ల మార్కులు సమర్పించుకోవాలి. అంటే యూదులు స్త్రీలు, పిల్లలు, ముసలి ముతకా అందరూ కలసి సగటున ఒక్కొక్కరు 186 మార్కుల చొప్పున చెల్లించుకోవాలన్నమాట. వారి ఆస్తులన్నీ వ్యాపారాలన్నీ నాశనమై పోయినవి. [illegible] ఎటుల యూదులు కట్టగలరని నాజీ ప్రభుత్వం వుద్దేశించిందో తెలియుట లేదు. [illegible] జర్మను యూదులకు [illegible] ప్రభుత్వమునకు [illegible]. ఇంతేగాక యూదులను జర్మని ఆర్థిక వ్యాపారస్థులనుండి తొలగించి యుంచినందున ప్రజా క్రోధములకు కారణము [illegible] కఠిన చర్యలు [illegible]. ఇకమీదట యూదులు జర్మనీలో వర్తకము చేయడానికి వీలులేదు. యూదు జాతి డాక్టర్లు, లాయర్లు, [illegible] వారి వారి వృత్తులు చేసుకోడానికి వీల్లేదని ఇదివరకే నాజీ నాయకులు వుత్తర్వులు గావించారు. కాబట్టి వీరి సంపాదన అంతా నీటి కలసిపోయింది. అనేక మంది జైళ్లపాలైనారు. వీరు ఎటుల పరిహారమివ్వగలరు!

దీనితో తృప్తిపడక యూదుల పాఠశాలలను, నాటకశాలలను మూసివెయ్యాలన్నారు. [illegible] సినిమాలకు [illegible]. యూదుబాలురు జర్మని యూదుల పాఠశాలలలో ప్రవేశించడానికి వీల్లేదన్నారు. జర్మనీవారికి చెందిన నాటకశాలలకుగాని, వర్తకశాలలకుగాని, ప్రదర్శనాలకుగాని యూదులు రాకూడదట. [illegible] యూదులకు [illegible] యూదులే ధరించవాలని శాసనం గావించారు.

బెర్లిన్ నగరంలో ధనవంతులైన 800 మంది యూదుల ఇండ్లకు పోలీసులువెళ్లి యూదులపై నాజీప్రభుత్వము విధించిన జరిమానాకు వారి వారు 24 గంటలలో చెల్లించవలెనని నోటీసు యిచ్చిరి.

[illegible] నిర్బంధించిన [illegible] యూదుల [illegible] 85 [illegible].

ఈ దారుణ కృత్యాలను నిరసించని దేశంలేదు. అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్టుగారు 20వ శతాబ్దంలో కూడా యిటువంటి చర్యలు జరుగుతాయంటే నమ్మలేక పోయామన్నారు. బ్రిటిషు

దీనికొరవ 11వ పేజీలో చూడుడు.

జమీన్ రైతు చందా బాకీ లిస్టు

నెల్లూరు టవును చందాదారుల బాకీ లిస్టు వచ్చే వారం ప్రకటింపబడును.

క్షామం.

నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో క్షామ పరిస్థితులు విపరీతంగా కనబడు తున్నవి. ఆయా శాసన సభ్యులు వెంటనే సంచరించి జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి తెలిపి ప్రజలకు అవసరరక్షణ యిప్పించవలెను.

జర్మనీ కాలనీలు.

ఫ్రెంచి ప్రభుత్వం.

[illegible] జర్మని [illegible] రాజ్యాలకు [illegible] మెండలైన ఆఫ్రికా ప్రాంతాలు జర్మనీకి స్వాధీనంచేయుటం గురించి [illegible] ఫ్రాన్సు ప్రధాని [illegible] ఆఫ్రికా [illegible] వ్యాపారస్థులకు తగిన పరిహారం [illegible] జర్మని వశంచేయుటకు [illegible]. ప్రధాని [illegible] ఆయా ప్రజల సమ్మతి లేకుండా బ్రిటిష్ అధికారం క్రిందనున్న కాలనీలను ఇతరులకు అప్పగించ బడవని చెప్పారు.

ఇంగ్లాండు - ఇటలీ

* ఒడంబడిక *

ఇటలీ అబిసీనియాపై దండెత్తడం ఆక్రమించిన అప్పుడు పరిస్థితి [illegible] [illegible] ప్రయోగించింది [illegible] [illegible] పెట్టి [illegible] అన్నిదేశాలు [illegible] అబిసీనియా ఇటలీ కబ్జాలో పెట్టుకుంది. [illegible] ఇంగ్లాండు నేడు ఇటలీ రాజును అబిసీనియా చక్రవర్తిగా అంగీకరించడానికి సిద్ధంగావుంది. ఇందుకోసం బ్రిటిషు రాయబారిని [illegible] ఇటలీ రాజా [illegible] ఇంతేగాక [illegible] 16 [illegible] ఇంగ్లాండు ఇటలీ ఒడంబడికను [illegible] ఇంగ్లాండు [illegible]. ఇందువల్ల హిట్లరు [illegible] ఇంగ్లాండు ఇటలీతో [illegible] స్పష్టమగుచున్నది.

వచ్చే సంచికలో

రాజులు రక్త
పిపాసులు
అనే చక్కని
కథానూపు
వుంటుంది
తప్పక చదవాలి!

కొరడా దెబ్బలు

—రవి.

మ్యూనిచ్ ఒడంబడిక.

హిట్లరు జకోస్లొవేకియాన్ని కబళిస్తూవున్నాడు. అంతటితో నాలుగు రాజ్యాల ప్రతినిధుల్లో ఒక కొంతవుకూటు వూడింది.

ఏకో సుమకుసలు – కలలు పూవడం ప్రారంభం జరిగింది.

ఆ వ్యూహపకి మ్యూనిచ్ సభా ఏర్పాటు మూనిచ్ సభముగిసింది. ఆ నాలుగు దేశాల అధికార ప్రధాన మంత్రులు తమ్మిన దారిని పట్టారు.

తరువాత ఏకో జరిగింది తెలుస్తా?

ఇక వాళ్లు యుద్ధాన్ని తప్పించారని ప్రజలు ప్రశంసించారు.

లోకాన్ని ముంచుకుపోయే మహోపద్రవాన్ని మహామంత్రులు తొలగించారని పాక్షించారు.

కాని,

సంధిపత్రంలోని మరకలు కాని,

జకోస్లొవేకియా దేశంయొక్క ప్రత్యేక ఒడంబడికలు–

ఇతర దేశాలపట్ల ఆ దేశంవారికిగల బాధ్యతలను ఆ నలుగురు మంత్రులు గుర్తించారు.

ఆ టూరు మన జవహర్లాల్

కాని,

చిన్న స్వతంత్ర రాజ్యాన్ని బలియాయడంలో హిట్లరు నైగానదిలోను తృప్తిపడ్డారు అంతే!

***

అయితే జకోస్లొవేకియా వారికి చివరకు మిగిలింది. ఒక మూర్ఖ కీర్తి.

అంతటితో జకోస్లొవేకియా పరిస్థితి వివరించటం అంతంకాలేదు.

కాని.

ఈ మ్యూనిచ్ సంధి పరిపంచ స్వర్గాన్ని నాటిగా చేయబడ్డవన్నారు సంతానులు 'శాంతి' కటూ అన్యాయం చేయడం బిటీషు తగనిదని ప్రతిష్ఠపోగా చేయబడ్డారు లాయిడ్ జార్జి

***

అదంతా పోయిందికాని హిట్లరు ప్రకటించిన కట్టుబాటు కొంపులకు ఫేంగ్లండ్ వాదలెత్తడం.

కరు అస్తమించని బ్రిటను దొరతనం బలహీనం మాకడం చాల అసహ్యంగాను ఆశ్చర్యంగాను వుంది.

***

శాంతినియంత

కెమాల్ పాషాకూడా నియంతే కాని

హిట్లరు మహాశయులలో అధికారంలో ఆత్మీయం చేసే నియంత కాదు. ఫాసిస్టు కాదు

కెమాల్ శాంతినియంత తన టర్కీని స్వతంత్ర రాష్ట్రం సృష్టించిన మహాపురుషుడు. నవ్యటర్కీ నిర్మాత ఆయన మృతజీవి – ఆయన స్వాతంత్ర్యాన్ని ప్రేమించేవారి హృదయాలలో శాశ్వతంగా కలకలం వుంటుంది.

***

అంధుల సహాయం

కలకత్తాలో అంధుల పాఠశాల ఒకటివుంది. దానిలోవున్న విద్యార్థులంతా తాము భోజనపు బిల్లులోనుంచి కేవలం, మాంసం తగ్గించి ఒకవారం రూపాయలు నిలవజేశారు. అవిమ్మకి బెంగాలు వరదలలో నష్టపడినవారికి సహాయం కింద యిచ్చారు.

పాపం! ఆపిల్లలు గ్రుడ్డివాళ్లైనా లోకాన్ని ఒకకంట కనిపెట్టుకొనే వున్నారన్నమాట.

కళ్లు వుండికూడా అంధులెంతమందికేరు.

***

రాక్షసులున్నారా?

జబ్బల్‌పూరుకు సమీపాన ఒకనదినొడ్డున ఎన్నో సంవత్సరాలక్రితం పడివున్న ఒక ఎముకలగూడు కనబడింది.

ఆ అస్థిపంజరం మనుష్యాకారంలో వుంది.

కాని మనవాళ్లు పురాణాల్లోను కథల్లోను గాథలుల్ని కల్పించేరు. ఆఎముకలగూడు 81½ అడుగుల పొడుగువుంది ఒక్కొక్కాలు ఎముకల మాత్రం 10½ అడుగుల పొడుగువుంది. అది ఒక కమికేవార్త – దీన్నిబట్టిచూస్తే ఆకాలంలో రాక్షసులున్నారని తెలుస్తూంది!

కులాసా జీవులు.

1936 లో ఇంగ్లాండుకు వచ్చిన అక్కకేళిల సంఖ్య 30500,

1937 లో 38000.

వీరంతా ఇంగ్లాండుకు కేవలం వచ్చినవాళ్లే.

అంతులో భారతీయులసంఖ్య అధికంగట. అంటే భారతదేశంలో ఇంగ్లాండులో కేవలం గా కాలంగడిపేవాళ్లు అధికమన్నమాట.

కాని ఒకసంవత్సరానికంటే యింకో సంవత్సరం జనసంఖ్య ఎక్కువ అవడం ఎవరికి నష్టం?

***

మనం చేయవలసిన రెండు ముఖ్యకార్యాలు.

ఒకటి ప్రజాక్షేమం.

రెండవది శత్రువులబారినుండి రక్షణ– అందరికీ చాలినంత జీవనోపాధి అంటూ రక్షణ సమీకరణమంత్రి థామస్ ఇంస్కిప్ కామన్సుసభలో అన్నాడు ఈడెన్ గారు.

అయితే ప్రజాక్షేమం శత్రువుల నుండి రక్షించే సాధనంలో వుంది.

కాని ప్రజాస్వామ్యానికి పరీక్ష సమయం వచ్చింది కేదు ఇంగ్లాండులో!

భారతదేశం: ప్రపంచ సందేశం.

భారతదేశంలోని నామిత్రులకు ప్రేమపూర్వకమైన స్వాగతం పంపుతున్నాను. హిందూదేశం తన చిరకాల నిద్రనుండి మేల్కొని ప్రజాస్వామికస్పెయినును చీనా దేశాలకు సహాయం పంపడంతో ప్రపంచ వ్యవహారాలలో తిరిగి ప్రవేశించడం ముదావహంగా వున్నది.

ధర్మసత్యం, స్వాతంత్ర్య పక్షము వహించి భారతదేశం నూతన మానవ సమాజం నిర్మించడానికి తోడ్పడుతున్నది.

అనేకయుగాల నిశ్చలధ్యాన సమాధివల్ల సముపార్జించిన తన విజ్ఞాన మంతటిని విశ్వసౌభ్రాతృత్వాన్ని స్థైర్యవంతమైన శాంతిని భారతదేశం ప్రపంచానికి పంచిపెట్టగలదు.

క్రూరంగా నలిగిపోతున్న చీనా ప్రజలతో భారతీయులు అనుబంధం ఏర్పరచుకొని జగదుద్ధారణ ప్రారంభింతురుగాక! ఆసియా ఖండాన్ని సంస్కరించి తమ ప్రవర్తనవల్ల లోక మంతటా సంఘన్యాయం, అశేష శాంతి విరాజిల్లజేయునుగాక!

—రోమేన్ రోలాండ్.

* * *

చీనాప్రజలకు అండగానిలచి నందుకు ప్రపంచ విద్యార్థిసంఘం భారత జాతీయ కాంగ్రెసు అభినందిస్తున్నది ముఖ్యంగా వైద్యసహాయక దళం పంపినందుకు మా అభినందనాలు.

ఇటీవలన మాసంఘం చీనాకు కొంతమందివిద్యార్థి ప్రతినిధులను పంపించింది. ప్రపంచంలోని యువకులంతా దౌర్జన్య రాజ్యాల కాలిక్రింద నలిగి పోతున్న దేశాలకు యావచ్ఛక్తితో సహాయం చెయ్యాలని మాకోరిక. ముఖ్యంగా స్పెయిను చీనా దేశాలకు ఈ తరుణంలో ఏమైనా సాయంచెయ్యాలి. ఇండియాలోను ఇతర వలసరాజ్యాలలోను యువకులు ఈ మహాత్కార్యం నెరవేరుస్తూవుండడమూకు అత్యంత సంతృప్తి కలిగించుచున్నది స్పెయిను చీనా దేశాల స్వాతంత్రమే అధినివేశాలకు కూడా శృంఖలాచ్ఛేదం కావించగలదు.

—ప్రపంచ విద్యార్థిసంఘం.

(ఈరెండు సందేశాలు అఖిలభారత కాంగ్రెసు కమిటీ కార్యదర్శి కృపాలని గారికి చేరాయి)

పట్టభద్రుడైన భిక్షాధికారి!



ఆనంద్:— నాన్న! నాకో అణాయిస్తావూ?

రఘు :— ఆనంద్! ఈరోజు మీనాన్న పట్టభద్రుడైన భిక్షాధికారి.

—వాహినీవారి 'వందేమాతరము'నుండి.

సంపాదకునికి దోచిన సలహాలు.

—— (•) ——

[మా పాఠకులు, ఏవైనా సందేహములు తోచినా- క్రొత్త విషయాలు తెలుసుకోవలసి వచ్చినా- మాకు వ్రాస్తే యథోచితంగా ప్రత్యుత్తరం యిస్తాం. ప్రశ్న ధోరణినిబట్టే ప్రత్యుత్తరం వుంటుంది.]

ఇది 'ఫిలింఇండియా' ఎడిటర్, బాబురావు పటేలు (శాంతా ఆప్టే కుమారి చేత చెంపదెబ్బలు తిన్నవారు) గారికి అంకితము.

—పాలికుడు.

శ్రీశంకరాచార్యుల- ఆగమనం:

ఎ. వి. చంచయ్య (బ్రహ్మ) వరాలుపేట.

ఏమండీ, సర్వ్యాసి అంటూ శంకరాచార్యుల వారికి రు 150 లు. కన్యాదాన్య పటాటోపం ఎ.కు కండి?

మీరు బ్రహ్మ సమాజీకులు కాబట్టి యిది వృథా గాలో తిపుదం చ్యా- కాని, యీ సీ శాఖలకులు రాజకీయ్యులు - లేకుంటే గాజాయి గొట్టాల పకాలం మాదిరి వీధులు తిరుగకలని వస్తుంది. వారు లేని ప్రచారానికి పేలవ, ఘనతవుండదు- ఇ Respectable awe కలిగించలేకపోతే చెప్పే మాటలకు అధికారముద్ర కలుగదు లోకంలో ప్రతి మతాధికారికి యీరాజలాంఛనాలున్నవి. పోవుకు జరిగేట్లు చక్రవర్తులకు జరుగవు కాని స్వాములు టీటిని స్వార్థ వాంఛలకు వుపయోగించుకోంటే పతితులౌతారు

డి. వి. సుబ్బయ్య- టీచరు- అత్తితోటఅగ్రహారం.

శంకరాచార్యుల వుపన్యాసాలలో పాశ్చాత్య సభ్యతను అంటీ అంటనట్లు (వీరు వ్రాసినది-అంటి అంటనియుటుల) విమర్శిస్తూ- గోపూజకు ఇంగ్లీషు ఆవులను ఎందుకు పెట్టుకొన్నారు? లోపలికి పోను మనదేశ చౌక్యాలు తీయించి- ఆయన బంట్రోతులకు యూనిఫారా లెందుకు వేయించారు?

గోవులను ఎవరో దానమిచ్చి వుంటారు. ఇంగ్లీషు వాసనలున్న స్వామి కాబట్టి అంగీకరించి వుంటారు. కానీ, ఏమైతే నేమయ్యా! కాంగ్రెసువారు హోటార్ల ఎందుకెక్కడం అన్న జస్టిసువాదంగా వున్నదే ఇది. ఇంగ్లీషు నల్లావు కాబట్టి నల్లతెల్లజాతుల సమ్మేళనం అనుకోరాదా? మీకు వారితో పని కాబట్టి మీ చౌక్యాలు తీయమన్నారు- బంట్రోతులతో స్వామికి పని కాబట్టి వారిని అజ్ఞాపించలేదు. అబ్బాయీ, యీస్వామి గొప్పవారు- చెంప లేసుకో- చదివినవాడేగాదు- ఆచరించి అర్కను తెలుసుకొన్నట్లున్నది. నీవూ వాతో పాటు ఒక దండమువేయి. పొరపాటు! దంతం ఉపసంహరించుకో! హరిజనదేవాలయ ప్రవేశాన్ని గూర్చి అసహ్యంగా చెప్పినారు. హైకోర్టులే గాని లోపల గడ్డకట్టిన బ్రాహ్మణత్వమే! వీరూ దబ్బుకొచ్చిన బడాస్వామిరే! ఈ కాలంలో యీయాన మాటలేమి విలువలేస్తవు. అనుకోనీ.

వెంకటశాస్త్రి- మూలపేట.

చూడిరా! శంకరాచార్యులు కిసిన ఘోరకలి. మన పండితాగ్రేసరులు, అభినవ తిక్కన దుర్భాకుల బ్రహ్మ్యశర్మగారిని- అభినవ్యాస మహామహోపాధ్యాయ శాస్త్రిగారిని నిండు సభలలో అవమానించారట- కాబట్టి మీ ఇంగ్లీషు పద్ధతి ప్రకారం వీరిని బాయ్ కాట్ చేయకనిలేదా?

తొప్పదటా- తొప్పదటా బాయ్ కాటు వద్దు- గరల్ కాటూ వద్దు. ఒక్క చిన్నశ్లోకానికి అర్థం చెప్పలేక పోయినందువలన (లంటికాయోగం లేదిరా!) శర్మగారికి గాని, 'విద్యార్థిపోవరు' లని హాస్యం చేయించుకొనిన (శంకరాచార్యులే) శాస్త్రిగారికి గాని ఏమీ కొరత రాదు లేండి. మహా మేధావి శంకరుల లౌకిక ధాకపు ధాందసులు శాస్త్రిగారు అగలేకపోతే వ్యాసులు కాకపోయినారా! (లేదర వ్యాసుం ఎరుగని పాండిత్యంలో) అభినవ మహలిరకం వ్రాసిన శర్మగారి కవితాశక్తికి లోటురచ్చినదా? ఇదిగాక వీరు పండిత పక్షపాతులుగా వున్నట్లున్నది పదుపున్న కాళివాసు వెంకట సుబ్బయ్యగారిని పకేపకే నిబాన్ అన్నారు. నిక్కమైన అతీముత్యం రంగరామానుజాచార్యుని గారనింది పుస్తక పారితోషికం యిచ్చారు చేసుకొన్నవారికి చేసుకొన్నంత మహాదేవా! [ఈజోపంతో సంస్కృత పాఠశాలలో రంగ రామానుజాచారిగారికి కొత్త కష్టాలు వచ్చేత్తవుండునుగాక! ఇది స్వగతం]

ఎ. సి యస్. రెడ్డి- సంతపేట.

ఓదయ్యా, శంకరాచార్యులు శూద్రులకు తీర్థంయిచ్చిదట- వారి భిక్షలు గ్రహించదట నే- కాంగ్రెస్ ప్రభుత్వ దినాలలో ఇట్లా జరుగవచ్చునా?

కాంగ్రెసు దినాలలోనే మనవూళ్లో కులతత్వం బాగా రేగింది తెలుసునా? ఇదిగాక ఈ వార్త శుద్ధ అబద్ధం- శూద్రులకు తీర్థాలు యిచ్చారు- భిక్షలో మాత్రం పాదపూజలు గ్రహించరంట- ఈ భేదానికి సేమా లగ అన్నా భిక్షలే గ్రహించకపోతే శూద్రుల డబ్బు మిగిలేది- యీ స్వామి చెప్పినట్లు Assert చేసుకో- అంటే ఆత్మను దెలుసుకో అన్నీ సరిపడతవి.

ఫిలిం దుమారం.

జి. వి సుబ్బయ్య, సుబేదార్ పేట.

నెల్లూరులో ప్రతివానికి ఫిలిం విషయం తెలిసివున్నదిగదా! ఇక్కడ వున్నన్ని కంపెనీలు ఎక్కడా లేవుగదా! ఇది గర్వింపదగిన విషయమేనా?

నీవు గర్వించు - పెట్టుబడిదారులు ఏడుస్తారు వుత్తరాదిన కవులంటే నెల్లూరులో ఫిలిం కంపెనీ- డైరెక్టర్లు వున్నారు శ్రీనాథుడు తెనుగటి గాడిదను నీవూ ఒక కవివి కాదుగదా' అన్నాడట- అట్లానే వున్నది నెల్లూరు సంగతి ఫిలిం పరిశ్రమ విషయంలో. నెల్లూరు పెరజాలలకు ఇదే తార్కాణం.

Extra గా ఓ' పాని పోయినద్పిన ప్రతివాడు ఒక కంపెనీ స్థాపించడం- డైరెక్టరేస్తాను అనడం మనవారి నితిబుద్ధికే తెలుపుతుంది గదా! ఇంకొక మహానుభావుడు- ఫోటోలు తీస్తాడట! ఇంతకాడు Extra గా కూడ పోలిండా డైరెక్టు చేస్తానన్నాడట! ఈపని అంటే ఏమనుకొన్నాడో యీ మేధావి?

వై వి. యస్, రాయజీవీధి.

శ్రీరామా ఫిలింసువారు నెల్లూరువారిని ఎందుకు బుక్ చేయలేదండీ?

నెల్లూరువారు తక్కువదట్లు అనుకోవారు గాబట్టిన్నీ, పుల్లయ్యను 'బ్రదర్' అని అనరు కాబట్టిన్నీ, ఒకరిమీద ఒకరు తంటాలు చెప్పుకుంటారు కాబట్టిన్నీ.

జి వి ఎస్. సింగ్, బొందిలవీధి.

పుల్లయ్యకు - శాంతకుమారికి ఏమి సంబంధమండీ?

నాకు తెలిసి వంతవరకు- దగ్గరవరకు, ఆఖి తీర్చి సంబంధమే! ఇంకాపైన సంగతులు కావాలంటే ఆర్టిస్టు శర్మకరావుకి కనుక్కో- Care రామానుజశెట్టి- గోర్ పడె బంగళా, కొల్హాపూరు.

పి. వి. రాయులు- కావలి.

సీనుసీనులు యిక్కడనే తీయటాన్ని గురించి మొన్న మీ పత్రికలో ఒక 'క్రిటిక్' వ్రాసినాడే అసంగతి మీకు తెలుసునా? మాలపిల్లలో అంత తప్పు చేసినారా?

తెలుసునవగాని పుస్తకాలలో చదివినా! క్రిటిక్ నెల్లూరు Expert గా వున్నాడు. అసలు మాలపిల్లలోది Super- imposed Mixture. కావాలని చేసింది- ఇందులో తప్పు లేదు. ఇక తప్పు తెలిసీ తెలియని క్రిటిక్ తలలో వున్నది. దీనిని పెద్దలు Dunning అంటారు. క్రిటిక్ పిలిచినపేరు నేను వినలేదు. అంటే దూరపుసీనులు ఎత్తి Monogram Negative గా చేసి, దానిమీద నే నల్లతెరపై ప్రస్తుతపుసీను అడించి Expose చేస్తారని పుస్తకాలలో చదివినా- నేను చూడలేదు.

ఇతర విషయాలు:-

ఎల్. సి సోమయాజి, రంగనాయకులపేట.

నెల్లూరు పవర్ హౌస్ మిద్దెమీద లీకటితిన దీపాలు (అవి) శ్రీజా తీరుమగా కనబడతాయే, వారు నేమనుకోవాలి?

పెర్ హోల్డర్లు కాకుంటే వారిన్నిమీరులు; ఇది ఏదో దుకునే కన్నా కెన్నులగుంటి రాఘవయ్య గారు వ్యక్తిస్వాతంత్ర్య నిరోధం అంటారు. అదిసరే- తమరెందుకు అపరాత్రివేళ ఆమార్గం పట్టినారు మహానుభావా?

ఇది గాక మీకు కావలసినది లేదు దీపాలు కరెంటులో శక్తి తగ్గదు. ఇకమీరు కంపెనీ వారు పరదే మార్గం చూడండి. లాభమంతా ఒక్క శామాల కిటుంబానికే! కన్నులా అపరిమితం- లేట్లా జాస్తి. మీరు Consumers Association పెట్టి గోలచేయండి. అధ్యక్షులవారు నిషాలెస్ధుకుంటి. షేర్ హోల్డర్లు గట్టిగా కొస్తే ఆదగండి కంపెనీకి లాభాలు ఎక్కువౌతవి. కిస్మెంది పనిదేపే నాక్షలకు నెలనెలా తేతాలు వస్తవి. అపరాత్రివేళ కిటికీల గుండా తొంగి చూడటమూలు పగలు తిరిగి organise చేయి. సరేనా?

కాంరేడ్- వెంకటచలం- ఇందుపూరు,

కెన్నులగుంటి రాఘవయ్యగారు రెడ్లను తిట్టడు, ఎల్ రామదాస్ అయ్యంగార్ 'రెడ్డి కొర' లని వాగడమూ కారణం ఏమయ్యా!

రెడ్లు రాఘవయ్యగారికి చదువులు- పెండ్లికి ధన సహాయం చేశారు కాబట్టిన్ని- ఇప్పుడు పదిమంది మాలలు ఇంటిచుట్టూ తిరుగుతారు కాబట్టిన్ని.

కృష్ణ-రైతాంగ విద్యాలయం

4-11-88 ది ఉదయం భూమి ఆక్రమణచట్టం (The Madras Land Encroachment Act 1335) ను గురించిన్ని, సాయంత్రం సర్వే అండ్ బౌండరీస్ ఆక్టును గురించిన్నీ శ్రీ మంకర సూర్యనారాయణ గారు పెద్దకొన్నవారిగా బోధించిరి.

5-11-88 ది ఉదయం ఎస్టేటుల్యాండు ఆక్టును గురించి శ్రీ కామినేని వెంకటప్పయ్యగారున్నూ, సాయంత్రం ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి శ్రీ చంద్ర రాజేశ్వరరావు గారు ఉపన్యసించిరి.

6-11-88 ది సాయంత్రం 3 గంటల తరువాత శ్రీ ముప్పై లక్ష్మీనారాయణ బి ఏ, (బెజవాడ దుర్గాపుర్సీ) గారు ఉద్యాన కృషిలో ఏండ్ల పంటను గురించి ఉపన్యసించిరి. ఏండ్ల రకములు అంట్లు కట్టుట, భూమి తయారుచేయుట, దొరువులు, ఏండ్ల చెట్లవ్యాధులు నిరోధించుట, నిరూపించుట మొన్నగు విషయముల గూర్చి విపులముగా చెప్పి, విద్యార్థుల సందేహముల గూర్చిన ప్రశ్నలకు సమాధానములిచ్చిరి. దొంగల్లో) కల్యాణకేసరిగల పెంపకమును గూర్చి మరియొకరోజు ఉపన్యసించెదరు

8-11-88 తేది సాయంత్రం శ్రీ చలసాని వాసుదేవరావుగారు (ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి) కాంగ్రెసు రైతువుద్యమముల చరిత్రను బట్టియును గురించియూ కాంగ్రెసు చరిత్రలో జరిగి పుట్టుకొన్నన్ను విషయముల గూర్చియూ సుబోధకముగా వివరించిరి.

9-11-88 తేది ఉదయం రైతు సంఘముల నిర్మాణము చేయవలసిన పనులగూర్చి ఉపన్యసించిరి.

తలగల వెంకటనారాయణ,

ప్రధాన కార్యదర్శి.

రామకృష్ణ ఖాదీ భాండారం

ట్రంకురోడ్డు - నెల్లూరు.

మావద్ద అన్నివిధములైన శుద్ధఖద్దరు రకాలు దొరుకును.

సన్నము - జరీపేటు - రాజుపాళెం - పొందూరు - నుప్పూరు అన్ని రకాలు దోవతులు - అంగవస్త్రములు - సాదా గీరల షర్టింగు రకాలు- తుండ్లు అన్నివిధములైనవి కిలవు.

ఇంకా అవసరమయిన రకాలు ఆర్డరిస్తే నేయించి యిస్తాముగూడ.

వెల సరసం - ఫలమధికం.

రాయవరపు జగన్నాధం

ప్రొప్రయిటరు.



పాదరక్షలు:

—"పతాభి"
శాంతినికేతన
మూలాపేట - నెల్లూరు.

అదంతా: బ్రహ్మాయ్యకుట్టిన చెప్పల వల్లనే జరిగింది. తెల్లవారే ముత్యాలు అపూరినంతలోనికి పోతూపోతూ, బ్రహ్మాయ్య తనయింటిలో కూర్చోని ఒక చెప్పలజతను ముగిస్తూవుండుటను చూచాడు. ఏమా చెప్పలసోయగము! వాటి మీద సూర్యకిరణాలు ధగధగ లాట్లాడుతూ సూర్యోదయం లాగా వాటికి రంగు వున్నదని తలంచినాడు ముత్యాలు.

అంతటా పవలు రాతిరి మరే ఇతరాన్ని గూర్చి తలంచలేదు. వాటిని తన కాళ్ళకువేసుకోని ఆకాశంలో ఎగిరిపోతున్నట్లుగా కలగాంచి వులిక్కిపడిలేచి దిగులుగల కళ్ళతో కొయ్యకాళ్ళల్లోకి మగిసిపోవు తనకుంటికాళ్ళను కాంచినాడు. రెండుకిన్నేటి చుక్కలు తొణికి, తనవూసిపోయిన జుబ్బామీద జారిపడినవి. వాటినితుడిచివేస్తూ ఈలా తలంచినాడు. "కానీ వాటిని పరితిదినము చూచియన్నా సంతోషిస్తాను. దేవుడా! నాకు కళ్లిచ్చినందుకిన్నా చేమోడ్పులు"

పరితిదినము వాడు, బ్రహ్మాయ్య ఇంటిప్రక్కపోయినప్పుడంతా వాటిముందు ఒకనిమిషమునిలిచి దినదిన ప్రవర్థమాన ఆశ్చర్యంతో అచెప్పలను చూచేవాడు. మరలీసాయంత్రంవచ్చేటప్పుడూ తనచేతులు, బుజాలునొప్పి పుట్టినాకూడ, వాటిముందు గబగబా వచ్చేవాడు కాదు.

ఒకరోజను సరికి అవిలేవు. ఆదలాబాదలా అయింటిలోనికిపోయి వాటిని బ్రహ్మాయ్య కాగితంలోచుట్టుచుండుటను చూచాడు. "ఎచ్చటికి, ఎందుకు?" అని ఆవేశంతో అడిగినాడు. "ఇవా? పటిపక్కన యిల్లువుండే అయ్య కొన్నాడు వీటను. ఇవి వాడికి చాలా అందాన్నిస్తాయి కూడా" అని యన్నాడు బ్రహ్మాయ్య. అయినా బ్రహ్మాయ్య ముత్యాలకన్నులలో విషాదమేమైనా గమనింపకుండావుండుట. "ఫరివా లేదులేవారూ, బహుశా సన్యాసి ఈవూరికివస్తారు. అయినవస్తే నీకే బ్రహ్మాయ్య అపురూపమగు బలే మంచి కాలిజోడును చేసిస్తాములే."

"ఎవరా సన్యాసి?" అని మహా ఆసక్తాతో అడిగినాడు ముత్యాలు "నిజంగా నాకేమి తెలియను. ఉత్తరాన నాలుగామడ దూరంలోవున్న వూరిలో ఒక సన్యాసియున్నాడని, వారికరస్పర్శ ప్రభావమున జబ్బులన్నీ నయమయి, అశుభములన్నీ శమించునని కర్ణాకర్ణిగా విన్నాను. అంతమాత్రమేకాని దానిసత్యం నాకు తెలీను. నీభాగ్యం మంచిదైతే నీకు వారి దర్శనముకల్గుతుందిలే కలుగవలసినవ్వాడు" అని బ్రహ్మాయ్య తనవని సాగిస్తున్నాడు.

కానీ ఆ రాత్రియంతా ముత్యాలు తన ఈతాకు చాపమీద మేలుకోనేయుండినాడు. అదంతా నిజమా అని సందేహించినాడు. అయినా తర్వాత వేకువజామున్నే ఇక ఓర్చుకోలేక, తన దగ్గరున్న ఎఆబియ్యాన్ని దానితోగూడ పాతపచ్చడ్డిని మూటగట్టి భుజాన వేసుకొని ప్రశాంతంగా వున్న ప్రత్యూషంలోకి బయల్దేరినాడు. తను సన్యాసిదగ్గరకు పోదలచుకొనినది బ్రహ్మాయ్యతో చెప్పటకుగాను బ్రహ్మాయ్య యింటికి పోయినాడు

"ఎమిటి? నాల్గామడ కుంటుకుంటూ నడచిపోతావా నీవు? నీకేమన్నా పిచ్చిపట్టిందా? అదేలా వీలవుతుంది? అని బ్రహ్మాయ్య విభ్రాంతుడయినాడు. కానీ ముత్యాలు తాను పోవుటకు నిర్ణయించుకొన్నానని చెప్పి, యింటినుండి వెలికి నస్తూండగా బ్రహ్మాయ్య తానప్పుడే కుట్టి ముగించిన యస్కృతమగు కాలిజోడును బహూకరించినాడు. వీటితో నేనేమి చేస్తాను అని అరచినాడు ముత్యాలు. "నీతోకూడా తీసుకొనిపో సన్యాసికరమును స్పృశించిన తర్వాత నీనవనీతములాంటి పాదములకు తొడుకోక మత్యం!"

రోజువెంట రోజు వస్తూవుంది. పార్థసారధినడచిపోతున్నాడు కుంటుకుంటూ ఒక్కొక్కసారి రస్తాలో తోడిప్రయాణీకులుంటారు. ఒక్కొక్కసారి మయిళ్లపర్యంతం ఒక్కడే పోతుంటాడు. ఒకసారి ఒకరెండెడ్డుల బండి వాడిని కొంతదూరం ఎక్కించుకొని పోయింది. తన బడలిన దేహానికి కొంత విశ్రాంతిని యిచ్చినాడపుడు. వారం రోజులయిన తర్వాత మహాధనికులగు వర్తకులను చాలామందిని కలుసుకొన్నాడు. వారు వీడిని ప్రక్కకు తోసి వెళ్ళిపోయారు "సన్యాసి మనం తీసుకొనిపోయే యీ కానుకలంకా చూసి చాలా సంతోషిస్తారుగదా' అని ఒకవర్తకుడు యింకో వర్తకునితో మాట్లాడుట ముత్యంవిన్నాడు. వాడిహృదయము క్రుంగిపోయింది తనవద్ద గుడ్డిగవ్వయినా లేదు కానీ తాను పోతూనే వున్నాడు. పోతూ పోతూ ముత్యం "ఆసన్యాసి బంగారు నస్త్రాలధరించి తలమీద కిరీటం పెట్టుకొని వుంటాడు కాబోలు- రాజాధిరాజుకదా నాము, యీ చినిగిసోయిన జుబ్బాతోవున్న నన్ను ఎట్లాచూస్తారు వారు. నావద్ద ఏమీలేదే నాకాళ్లను మూసుకోడానికన్నా గుడ్డలేలికయినా లేదే" అని చింతించినాడు.

కడాకు సన్యాసి యాశ్రయముండే వూరికివచ్చి చేరినాడు. ఒకమిట్టివృక్షం క్రింద ముగ్ధులయి ప్రజా సమూహము, ఒకలేయని వింతకంఠస్వరమును వింటూవుంది సన్యాసి యుపనిషత్తులను వివరీకరించుచున్నాడని యెవరో చెప్పినారు, ముత్యాలునకు నాడంత అగుంపులోనికి దూరినాడు- ఆహా! ఆసమామానుష్య కల్లోల తరంగాలమీద ప్రజ్వరిల్లుచున్న రవిలాగావున్న ఆకాషాయి వస్త్రధారి ఎవరు? అసన్యాసి బంగారు వస్త్రాల ధరించియుండలేదు- తలమీద మకుటములేదు- తనకళ్ళనువంచి పార్థుని చూచినప్పటికి ఆమహాను భావుడు ప్రేమమూర్తియని కరుణా సింధువని ముత్యాలునకు అర్థమైనది..... అతవాడు సన్యాసి దగ్గరకుపోయి మోకరిల్లి ప్రేక్షకులుఆశ్చర్యపడ సన్యాసికరస్పర్శ ననుభవించినాడు-

"నీవు చాలాదూరమునుండి వచ్చినటులున్నదే. నీవాంఛితమేమి వత్సా!" కానీ, ముత్యం తాను దేనికొరకయి వచ్చినాడో ఆకార్యం మరచిపోయి, తన్ను శిష్యునిగా చేసుకోమని సన్యాసిని ప్రార్థించినాడు. "నత్సా నీ కింకేమి కోరిక లేదా?" "స్వామీ! ఇంకేమిలేదు" "ఇంతదూరమునుండి నీవు తీసుకొని వచ్చిన పాదరక్షలను వేసుకొనుటకు నీ కాళ్లు బాగుకావలయునని నీకు కోరిక లేదా?" అది అంత ముఖ్యంకాదు స్వామీ! నాగురువులను చూచినాను నేనిప్పుడు. వారిని భక్తితో యనుసరింతును. వారిని కుంటివారుకూడా యనుసరింపకలరు "ఇకమీదనుండి నీవు నా శిష్యుడివి ముత్యం!" అని సన్యాసి అచటనుండి వెడలిపోయినారు. ప్రజకూడా పోయింది.

కొంతసేపుదాకా ముత్యం బాహ్యప్రపంచం మాట మరచిపోయినాడు. ఉల్కలాగా గగనములో పురుకుచున్నట్లుగా తలంచినాడు. హఠాత్తుగా లేచి నిలంబడినాడు. కొయ్యకాళ్లు ప్రక్కకు జారిపడిపోయినవి. ధృఢంగా తన నవనీత పదాలమీద ముత్యం నిలబడినాడు. ఆ ముహూర్తమున వా డనుభవించిన సంతోషము వర్ణనాతీతము. బ్రహ్మాయ్య కుట్టియిచ్చిన పాదరక్షలను తన నూత్న పాదాలకు తొడుకొక్కనినాడు.

బ్రహ్మశాపం తనకాళ్లనుండి వీడిపోయింది. అంతసంతోషమును తనలో పట్టజాలక పోయినాడు. మహావృక్షమున ధిరోహించులతలాగా అవ్యాజంగా లాస్యంజేయ ప్రారంభించినాడు. పయిన వేల్లాడు శాఖలనుండి పువ్వులనుగిల్లి నాలుగుదిక్కులా రువ్వుచున్నాడు. ఏదో దేవుడు ఆకాశంలోనిలచి, చుక్కల్ను జవిరి చుట్టూ ప్రవాహాల్లాగా విసరుతున్నాడా అని యనిపిస్తుంది. ఒకనిమిషం పరిగిస్తాడు, మరునిమిషము దూకతాడు, కానీ ఏనిమిషం వాడు కూర్చోడు.

సాయంత్రం అయ్యేసరికి సన్యాసి, శిష్యుడు ఆశ్రమద్వారముముద్దకు వచ్చినారు. అన్నిఆశ్రమాల మాదిరిగా, ఆశ్రమంలోకి పాదరక్షల వెలుపలవిడచివేయాలయును. ఏమీ సంకోచింపకుండా ముత్యం తనపాదరక్షలనువదలి లోనికిపో

తొరవ 17వ పేజీలో చూడుడు.

ముఖ్యముగా బిడ్డలకు
డాంగే
గారి
బాలామృతము

మహమ్మదీయ సామ్రాజ్యాలే ఏకమైతే ఏమవుతుంది?

వి. యస్. వెంకటనారాయణ బి. ఏ. (ఆనర్సు)

ప్రస్తుతం మహమ్మదీయ ప్రపంచం కోపంతో వుడికిపోతూవుంది ఉన్నట్టుగావుండి ఈ కోపం పుట్టడం ఎందుకల్లా? పాలస్తీనాలో సంఘర్షణలన్నీ తీవ్రరూపాన్ని పొందివున్నవి. బ్రిటిష్ వాళ్లు అరబ్బుల ఇండ్లని స్వాతంత్ర్యస్థాపన పేరట ఖాళీలుచేసి జ్యూ లకు వారికి ఆశ్రయమివ్వాలని నిర్ణయించారు.

ఏదైతే వద్దు పైనే దిగించె నన్నట్లు నాజీ జాతీయమితి యాజమాన్యంలో పాలస్తీనాకు గార్డియన్లు (పోషణకర్తలు) గా బ్రిటిష్‌వారు నియమింపబడి అక్కడ వారి గావాదుకొని తమ సామ్రాజ్య తత్వాన్ని వదలకుండా మహమ్మదీయ దేశంలో యూరోప్‌లోని తెల్లవారల దురంతానికి ప్రతి ఫలంగా తావులేకుండా తరుముబడిన జ్యూలకు పాలస్తీనాలో ప్రవేశం యివ్వవలయునని ప్రయత్నించుచున్నారు.

దీనికి ప్రతి ఫలమే ప్రస్తుతపు మహమ్మదీయ దేశాలయందు ఆగ్రహం.

దీనికి ఇంకొక కారణంవుంది.

ఇటాలియన్లు, జర్మనులు యిక్కడకూడ ఒక చేయిచేసి యున్నారు.

అరబ్బులలో విప్లవదృష్టిని కలిగించి వారికి ఇంగ్లీషువారి పైన ద్వేషాన్ని పురికొల్పి అన్నీ చేయించినవారు ఇటాలియన్లును, జర్మనులును.

ఇంతేకాదు. తొలుత 10 వేల చదరపుమైళ్ల విస్తీర్ణముగల పాలస్తీనాలో 98% మహమ్మదీయులును 7% ఇతర మతస్థులును ఉండినారు కాని 1920 లో ప్రకటింపబడిన శాసనముల వల్ల జ్యూలు పూర్తిగా దేశంలోకి రావడమునకు వీలైనది. పీల్ కమీషన్ రిపోర్టులో జ్యూలకు లాభం జాస్తిఅయింది.

దీనిలో బ్రిటిష్‌వారల వుద్దేశమేమి?

నిలకడములేని 'జ్యూ' లకు ఆశ్రయమివ్వడమేనా?

ధర్మపరాయణత వారిని ఈపనికి పురికొల్పినదా? లేదు. జ్యూ లకు మహాయుద్ధంలో డబ్బు ఎంతో బాకీఉన్నారు. బ్రిటనుకు ధనవంతులైన వారిసహాయముతో పాలస్తీనాను దృఢంగా తమచేతిలో ఉంచుకోవలయుననే అభిప్రాయం ఇంగ్లీషువారిలో ఉంది. మొదట 98% ఉన్న మహమ్మదీయ నిష్పత్తి ఇప్పుడు 70% కన్నా తక్కువగా జరిగిపోయింది. ఈవిధంగా అధికమైన జ్యూలకు మిక్కిలి ముఖ్యమయిన పరిశ్రమలని ఇవ్వడానికి ఏర్పాటుచేశారు. అరబ్బులకు నిస్సారమైన పరిశ్రమల నిచ్చారు. దేశానికంతా ముఖ్యమైన హైఫారేవుకూడ జ్యూలకే అంటగట్టారు. వ్యాపారశూన్యమైన వాటిని అరబ్బులకు ఇచ్చారు. ఎందుకిదన్నీ? బ్రిటిషువారు ఈ విధంగా పాలస్తీనాను రక్షించడానికి [illegible] కారణమేమి? పాలస్తీనా హిందూదేశప్ర[illegible] ముఖ్యమైనది. [illegible] బ్రిటిష్ వారి [illegible] ఆధారస్థానము [illegible] ఏర్పడినది సూయజ్ [illegible] పాలస్తీనాను [illegible] పరిశీలించేదు. బ్రిటిషువారికి విరోధ్యాన్ని [illegible] అధికారాన్ని సుస్థాపితం చేసుకోడానికి ఇది చాలా అవసరం. యుద్ధసమయంలో దీనికి ఎంతో ప్రాముఖ్యం వస్తుంది.

ఇలాగా పాలస్తీనాను తమఅధికారంలో ఉంచుకోవడానికి ప్రయత్నాలు ఇంగ్లీషువారు చేయగా మహమ్మదీయ ప్రపంచం కోపంతో భూ[illegible]గా సంచలనము చెందిఉన్నది. ఇప్పుడే గనుక, ఈ ఉద్రేకంతోనే మహమ్మదీయ సామ్రాజ్యాలన్నీ ఏకమైతేనా— ఏమవుతుంది?

ఇంతవరకుండు టర్కీ సామ్రాజ్యాన్ని ఛిన్న భిన్నం చేయడానికి అరబ్బులకు ఆశపెట్టి దానికి ఎదురుగా వారిచేతేటు చేశారు

ఇదేవిధంగా ఈజిప్టులో తమఅధికారాన్ని ఎదురూ లేకుండా చేసుకోవడానికి వీలుగా ఉండేటట్లు ఈజిప్టును తిప్పుతూ ఉన్నారు. బ్రిటిష్‌సామ్రాజ్యపు సంకేతమార్గము తెన్నేదో ఈజిప్టునందున్నది. మతవిషయముగా ఈజిప్టునకూ అరేబియాకు ఎన్నో బంధములున్నవి. టర్కీ అధికారములు పూర్వమున ఉండిన పాలస్తీనా, ఇప్పుడు దానితో సహకారమును పొందగలుగును

ఈవిధముగా అన్ని మహమ్మదీయ సామ్రాజ్యాలూ ఏకమైతే బ్రిటిష్‌వారికి పుట్టుగతులు లేకుండాపోతుంది. ఆఫ్రికాలో ఈజిప్టుదగ్గరగా ఇటలీవారి కాలనీ లిబ్యా ఏర్పడి ఉంది. దీనికి తోడుగా ఎబిసీనియా ప్రాంతంలో కూడా ఇటలీవారలు ఏర్పడిఉన్నారు. ఒకవేళ ఇటలీ ఈజిప్టును సన్నిహితంగా వుండకుండా పాలస్తీనాకు చుట్టుప్రక్క దక్షిణంలో ఈజిప్టును చెందిన రాష్ట్రాలు వున్నవి. సిరియా ఒకటిట్లు. ఈవిధంగా బ్రిటిష్‌వారికి వారి కాలనీలతో సంబంధము కలిగించే మార్గాలన్నీ పోతుంది.

వారికి ప్రాముఖ్యం లేకుండాపోతుంది.

అలాగే మొరాకో (ఫ్రెంచివాళ్ల అధీనంలోనిది) కూడా బలవర్ధకమైనదే. అక్రమాల్లోనూ పొందడానికి ఇంగ్లీషువారికి వీలుకాదు.

అపుడు ఇటలీ, జర్మని రాజ్యాలకే ప్రాముఖ్యం వస్తుంది. కత్తి గోయి [illegible] ఢం! ఢం! అని బ్రిటిష్ వాళ్ల వృద్ధత [illegible] రాజ్యాలప్రతిష్ఠ జాస్తిఅవుతుంది.

అన్నిటికీ మూలకారణమైన జ్యూల దురు తెగుతుంది. సామ్రాజ్యతత్వం [illegible] హోరు దిస్తుంది. [illegible] పొద్దులేదు ఇండియాకు మిక్కిలి వుపద్రవం అవుతుంది. కాని ఇండియా అహింసామార్గంలో సత్యాగ్రహ విధానంలో నడిచేది. ఈవిధానం మెత్తటిచెప్పుతో కొట్టడానితో సమానం. ఎప్పటికైనా ఇది మనకు తరిగిపోయాం.

అయితే ఈవర్గంలో మహమ్మదీయరాజ్యాలన్నీ ఏకమగలవా?

ఇది ఆలోచింపతగిన ప్రశ్నయే!

దీనికి ఎలాలు పెక్కులున్నవి.

పాలస్తీనాలో ఇంకా కొన్నాళ్లు ఇప్పటి పరిస్థితియే వుంటేట్లయితే.

ఇటలీ జర్మనీల ప్రచారం అడ్డులేకుండా సాగుతుంటే అయితే-

చెంబర్లేను మంత్రివారామంలో యుద్ధభయం పెట్టేవానికి కొంచెం కొంచెం భూతబలి చేస్తూ చరించే విధానం ప్రబలంగానే వుండేట్లయితే-

సమయాన్ని పురస్కరించుకొని ఇటలీ జర్మనీ జపానూ మహమ్మదీయ వర్గాలు ఒక్కమ్మడిగా ప్రబలితేట్లే అయితే-

ఇది సంభవిస్తుంది-

అయితే దీనికి అవకాశాలా-

చూడవలసిన విషయమే ఇది- రాజకీయంగా ఏవిషయాలని గురించీ తాదా నిర్ధారణగా చెప్పడానికి వీలులేదు-

తుమ్మలపెంట పం॥ ఎలెక్షన్.

కావలి తాలూకా తుమ్మలపెంట పంచాయతి బోర్డు అధ్యక్షుని యెన్నిక తే 10–11–88 మధ్యాహ్నము 2 గంటలకు జరిగినది. అధ్యక్షులుగ, మావుశెట్టి రాఘవయ్యగారు ఎన్నుకోబడిరి.

—ఒకవిలేకరి.

నెల్లూరు రాజకీయ బాధితుల సంఘము.

పల్లిపాడు సత్యాగ్రహాశ్రమము.

పల్లిపాడు సత్యాగ్రహాశ్రమము పునరుద్ధరణ గావింపవలయునని సైసంఘమువారు 31-10-88 తేదిన నెల్లూరుజిల్లా కాంగ్రెసు కార్యాలయమున సమావేశమై యొకతీర్మానము గావించిరి. ఈ ఆశ్రమమును బాగుచేయుటలంపుకు కోరుతూ యీవిషయమై శ్రీ మహాత్మాగాంధి గారికిని, కొండా వెంకటప్పయ్య గారికిని, డాక్టరు పట్టాభి సీతారామయ్య గారికిని, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుల వారికిని వ్రాసినారు. ఈ ఆశ్రమమును శ్రీ పరువేదుల కృష్ణయ్యగారు 1932 సంగవ కార్యదర్శిగ యుండి ఆశ్రమము నడిపించుచుండిరి. ఆఖరున 1939 లో పుదుచ్చేరిలోని శ్రీ అరవింద ఆశ్రమమున చేరిరి.

ఈ ఆశ్రమమును శ్రీ మహాత్మాగాంధిగారిచే 1921 సంగవ స్థాపించబడెను. గాంధిగారు తిలక్ స్వరాజ్యనిధినుండి రు 10 వేలు ఒసంగియుండిరి. శ్రీయుత పొనకా కనకమ్మగారు ఆశ్రమనివేశము గొనియిచ్చిరి. నెటాలులోని శ్రీ యద్దూరి దేశభక్తుడు రు 5000 లతో యొకభవనమును కట్టించిరి. 18 ఎకరముల భూమి ఆశ్రమముయొక్క ఆస్తి. ఇదిగాక జిల్లాలోని పెక్కురు దేశభక్తులు అనేకవిధములుగ ద్రవ్యసహాయము చేసిరి ఇంకను సహాయముచేయ సంసిద్ధులుగ నున్నారు.

ఆశ్రమము పినాకిని నదిని ఆనుకొని యుండుటవల్లను, విశాలమగు ఆవరణములో నానావిధ జాతి వృక్షములతో నిండి యుండుట వలనను మిక్కిలి రమణీయముగ నున్నది.

ఆశ్రమము నెల్లూరునకు తూర్పు 6 మైళ్లలో యున్నది. పూర్వము రస్తాలేదు ఇప్పుడు రస్తా వేసి యున్నారు. పూర్వము యిచ్చట నేత యున్ను, పరిసరగ్రామ ములలో రాట్నములు వడకు చుండిరి.

ఆ క్రమము నందు స్థిరముగ వాసము చేయువారలను సేకరించి, వారలకు భోజనవసతి కుదిర్చి, వారివల్ల జిల్లాలోని కాంగ్రెసు కార్యక్రమము లను సాగించుటయే సైసంఘము వారి వుద్దేశ్యము. ఇట్టు ఆ క్రమ వాసులుగ నుండు వారలు తమ పేర్లను, విలాసములను నాకు వ్రాయగోరి నాను. ముఖ్యముగ నెల్లూరు జిల్లావారుగనే యుండవలెను.

ఈ ఆశ్రమమును గురించి ముందు మరికొన్ని ప్రకటనలు చేయబడును.

తూ. అనంత పద్మనాభయ్య,
అధ్యక్షుడు, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.

మాదరాజు గూడూరు హారిజనుల చిక్కులు.

ఈ గ్రామహరిజనులు 20 యకరాల పోరంబోకును సాగుచేసుకొన్నారు- వెంకటాద్రిరెడ్డి గారు ఆభూములకు ఏవిధంగా సియాహారేకుండా అన్యాక్రాంతముల బంధింపగా- [illegible] మాదరాజు [illegible] పరిస్థితి కల్పిస్తుంది.

[illegible]

—ఒక విలేకరి.

18-11-88,

నకలు మందుల చూచి మోసపోకుడు

40 సం॥లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలముబాధనివ్వాలిని.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పను, వాయుపోటులను వాపులు, [illegible], దోమకాట్లు [illegible], తేలుకుట్ల [illegible], మొదలగు [illegible]

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.



కృష్ణాపట్నం సాల్టుఫ్యాక్టరి వలని యిబ్బందులు.

—x—

లంచాలు - పశువుల నిర్బంధము - మంచినీటి బావిపై నిషేధము - హరిజనులపై శివాయి—

గోపాలపురం గ్రామస్థుల మహాసభలో శ్రీలం సుబ్బరామానాయుడుగారి అధ్యక్షోపన్యాసం.

గోపాలపురం గ్రామస్థుల మహాసభ 31-10-38 తేదీని శ్రీ శీలం సుబ్బరామానాయుడుగారి అధ్యక్షతన జరిగెను. షుమారు 1000 మంది ప్రజలు హాజరైరి. నాయుడుగారు తన అధ్యక్షోపన్యాసంలో క్రింది విషయములను తెలిపిరి:—

ఫ్యాక్టరీ ఉద్యోగులు రైతెవ్వరార్లను, వ్యాపారస్థులను, కూలీలను కాపురమున్న యితర జనులను అనేక యిబ్బందులు పెట్టుచున్నారు. ముఖ్యమైనవి లంచగొండితనం, రెండవది పశువులను బందెలదొడ్డికి తోలించి భరించరాని బందెల రుసుము చేయుట. వీరి అక్రమాలగురించి లోకల్ పత్రికలలో ఆందోళన చేయగా కడప సర్కిల్ యిన్స్పెక్టరువారు విచారణ ప్రారంభించిరి. ఈయిబ్బందుల గురించి ముత్తుకూరులో ఆచార్య రంగాగారి అధ్యక్షతన రైతెవ్వరాయలసభ యొకటి గావించబడియుండెను. అప్పటి సాల్టు కలెక్టరువారు లంచగొండుల శిక్షించు విధానము నిరంతరము శ్రద్ధతో జరిపించుట వల్లను గా లంచాలు తీసికొనుట నిలచిపోయింది. బందెలదొడ్లకును దా పశువులు తోలుట ఆగిపోయింది. కాని తరువాత కొంతకాలము నకు లంచగొండితనం, అక్రమాలు మరల తలెత్తి మొదలైనవి. 20 తేదీన సాల్టు ఫ్యాక్టరీ ఆఫీసరువారు ఈగ్రామస్థుల పశువులను అన్యాయంగా ముత్తుకూరు బందెలదొడ్డికి తోలించి, బీద జనుల వద్దను, రైతుల వల్లను షుమారు 40 రూపాయలు జరిమానా చేయించినారు. ఆర్. యే. జార్డికోరవారు వచ్చిన లగాయతు యిప్పటికి యీగ్రామ రైతుల రైతెవ్వరి భూములలో మేయుచున్న పశువులకు బందెమూలంగా షుమారు రు 200/-లు జరిమానా చేయబడెను. వారి పశువుల నన్నూ, కిబ్బంది పశువులనన్నూ రైతులు రైతెవ్వరి భూములలో మేయుటకు బోర్డు స్టాండింగు ఆర్డరు కలదనిన్నీ, రైతుల పశువులు వారి స్వంత భూములలో మేయుటకు అధికారములేదని వారు తెలుపుచున్నారు. ఫ్యాక్టరీ పొత్తంమీద బర్రెలు ఆవులు, దూడలు కలసి షుమారు 100 పశువులున్నవి. ఈపశువులు రైతుల భూములలో నిరాటంకముగా మేయుటకే, సాల్టు కయ్యలు గనిమలు కాలవలు త్రొక్కి పాడుచేసి, పాగుబడి చేయుటకు వీలుకాక అనేక లోపాలు కష్టపడి మరామ్మత్తు జేసుకొనవలసియున్నది.

ఈఫ్యాక్టరి అధికారులు యీగ్రామంలో వాకిళ్ల వరకును సాల్టు భూములని హద్దు రాళ్లు పాతి [illegible] చేయించి, హరిజనుల [illegible] నివాసముచేయుచున్నారు [illegible] గ్రామంలోని పశువులుగాని బండ్లుగాని [illegible] బయటికి అడుగుపెట్టవలెనంటే సాల్టువారి భూముల లోనికి వచ్చిన నిర్బంధించుచున్నారు [illegible] ఫ్యాక్టరీ అనవసర ప్రజల జీవితములకు [illegible] నుగనున్నా, సౌఖ్యమునకున్నూ యేర్పడినదిగా ప్రజలను బాధించుటకున్ను, నష్టకరముగను యేర్పడి యుండలేదు. ఈసాల్టు ఫ్యాక్టరీయొగాక ప్రభుత్వమువారు జరిగించు యెట్టి పబ్లికు పనులున్నూ ప్రజల సౌఖ్యానికి హానికలిగించుచున్న యెడల వాటిని ప్రభుత్వమువారు వెంటనే తొలగించవలెను. ప్రభుత్వమువారు ఫ్యాక్టరీలవలన కలుగు లాభంకొరకు ప్రజల జీవితాధారములను బలియకూడదు.

ఈ గ్రామంలో వుండే 100 కాపురములలో షుమారు 30 కాపురాలవారు స్వంతయిండ్లు లేక నిలవనీడలేక పలుకష్టముల పాలగుచున్నారు వారు ప్రక్కనుండు భూములలో యిండ్లు వేసుకొనగా ఫ్యాక్టరివారు పీకాల్టిలు, శిస్తులు విధిస్తూ వెరికి చేయుచున్నారు ఈబాధలు పడజాలక గ్రామంలోయున్న యితర కొరముల లోనున్న చెట్లక్రింద నివసించుచూ దరిద్రులగువారు పడుబాధలు చెప్పశక్యముకాదు. ఈ బాధలు నివారణచేయని యెడల 100 యిండ్ల 800 జనం లేచి వెళ్లవలసిన పరిస్థితి యేర్పడును.

గ్రామం చుట్టునున్న సాల్టువారి భూమి 8 యకరాలు గ్రామ వత్తంక్రిందను, 150 యకరాలు బీటిభూమిని గ్రామ శేఖడాక్రిందను, మందబయలు క్రిందను, వ్యవసాయం నిమిత్తం ప్రభుత్వంవారు మినహాయించవలసినది.

సాల్టు ఆఫీసరువారు గ్రామాధారముగు మంచినీళ్లబావి విషయమై అనేకచిక్కులు పెట్టుచున్నారు. షుమారు 100 సం॥ నుంచి యీ గ్రామస్థులు తాగడానికి ఉపయోగించే మంచినీటి బావినీరు సాల్టునాకర్లు తప్ప యితరులు ఉపయోగించకూడదని పబ్లికు దండోరామూలంగా తెల్పి, తన ఆఫీసువద్ద ఒక నోటీసుబోర్డును వేసినారు. అప్పటినుండి షుమారు 1000 మంది ప్రజలకు త్రాగుటకు మంచినీళ్ళులేక పడుబాధలు వర్ణనాతీతము.

ఈగ్రామంలో 20 యిండ్లు హరిజనులవివున్నవి వారు యిండ్లస్థలములకు శివాయి జమలు విధించుచున్నారు ఈ శివాయి జమలు, అపరాధపన్నులు ప్రభుత్వంవారు తొలగించి యిండ్ల స్థలములు, మందబయలు యేర్పాటు చేయుట అవసరము.

నెల్లూరుజిల్లాలోని ఫారెస్టు యిబ్బందులు.

—:o:—

భరింపరాని కాంపౌండు ఫీజులు.

గూడూరు డివిజన్ అసెంబ్లీ కాంగ్రెసు సభ్యుడు బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి గారును, నేనును, దేగారామిరెడ్డిగారును అక్టోబరునెల 11, 12, 13 తేదులలో రాపూరు తాలూకాలో ఫారెస్టు యిబ్బందులను గురించి విచారించితిమి. పంచాయితీ రిజర్వులుగల గ్రామాలలో పులవర్లు ఆవుకు 0-12 0 బర్రెకు 1-0-0 వుండినవి యే మాత్రం తగ్గించలేదనీ, పులవరి కట్టుటకు శక్తి లేదని, పశువు కరీసు పులవరి మేతకూలికి చాలుటలేదని చాలా గ్రామాలలో అర్జీలుయిచ్చిరి.

రాపూరు మొదలు, కలువాయి వరకును వెలిగొండ ప్రాంతములలో ఫారెస్టువారి స్వాధీనంలో వుండు రిజర్వులకు సగంపులవరి తగ్గించినారని చెప్పచూ, దానికి బదులు కాంపౌండు మూలకముగా ఇబ్బడి వసూలు చేయుచున్నారని చెప్పిరి. ఆరైతులు చెప్పు ఫారెస్టు బాధలుచూడ, రైతులు ఫారెస్టు బాధలతోటే కృశించి పోవుచున్నారనిన సందేహము లేదు. గోనుపల్లెలో ఒకరైతు పశువులకు పశువు 1కి రు 5-8-0 కంపౌండు విధించినటుల చెప్పెను. ఇది నిజమో అబద్ధమో కాని యిది నిజమైనచో రైతు కృంగిపోవుటకు సందేహం లేదు. బహుశా వెలిగొండల ప్రాంత ములంతయు, ఉదయగిరి ప్రాంతముల లోను యిదేవిధముగా ఒకగ్రామ రిజర్వు 4, 5 బ్లాకులు చేసి, ఒక బ్లాకునుంచి మరొక బ్లాకుకు పశువులు పోరాదని నిర్బంధము వుండుటవలన రైతు అనేక కష్టముల పాలగుచున్నాడు. మనజిల్లాలో ఫారెస్టు ఇబ్బందులు గలవారు, పంచాయితీ ఇబ్బందులు గలవారు అందరును ఒకచోట సమావేశమయి తమయిబ్బందులను విపులంగా గవర్నమెంటువారికి తెలుపుకొని నివారించుకొనవలసి యున్నది ఇందునుగురించి యీనెలలో నెల్లూరు ఫారెస్టు యిబ్బందుల గురించి ఒకసభ యేర్పాటుచేసి; జిల్లాలోని అందరు రైతులు సదరు సభకు వచ్చులాగున యేర్పాటుచేసి, సదరు సభకు ఫారెస్టు మంత్రిగారినికాని, పార్లమెంటరి సెక్రటరిగారినిగాని ఆహ్వానింపదలచి యున్నాము. వారువచ్చు వీలునుబట్టి తేదీనిర్ణయించి జిల్లాఅంతటికి తెలుపుచున్నాము గాన అందరు సదరు సభకు రావలయునని ప్రార్థన.

ఈసంవత్సరం చిత్త, స్వాతి కార్తెలలో కురవవలసిన వర్షములు ఇప్పటికి కురవనందున కంచెలలో గడ్డిలేక పశువులను పులవరికట్టి తోలుటకే కష్టముగ వున్నది.

పంచాయితీ కంచెలు గలవారైనను వెంటనే గౌ॥ రివిన్యూమంత్రి గారివద్దకుపోయి యిబ్బందులు చెప్పుకొని గవర్నమెంటు కిస్తి ఈసంవత్సరం తోసివేయమని ప్రార్థించుట అత్యంత అవసరము.

యన్. నరసారెడ్డి,
గుడంచెర్ల.

పీఠాపురం యస్టేటు

వూటుకూరు ప్రజల కడగండ్లు

— (•) —

నిఘామాను దౌర్జన్యము.

రైతుల భూముల పరిగేయేరి తెచ్చుకొనుచున్న చేరుకొనగకాయ మా జమీందారుగారి భూములలో యేరితెస్తున్నారని హరిజన స్త్రీలను జాలిప్త, వెంకటరత్నం (నిఘామాను) దారుణంగా కొట్టి అగచాయలు లాగుకొనెను.

బల్లిపోకు బస్విగాడు కాలిపోయిన తనయిల్లు కట్టుకొనుటకు అడవినుండి ఈతమెల్లతెచ్చెనని చెప్పుకొనెను.

రైతులు పచ్చిగడ్డి అమరకమునకు తీసుకొస్తే దొడ్డికి పశువులను తోలుకొని కొప్పుతుంటే [illegible] పాడుచేస్తున్నారని దివాణంలోనికి తోలించి [illegible] మరుదినం పాయకత్రింప పశువు 1కి రు 1-12-0 లు జరిమానాలువేసి వదలిరి.

దళితులు జరిమానా చేయుటకు అడవిలోనికి [illegible] పశువులకు మాత్రం కల్లు జరిమానాలు చేయక యింటియున్న పశువులన్నిటికి పుల్లరి జరిమానాలు వేస్తున్నారు.

రైతులు కూలీలు వెట్టిచేయుటలేదనియే వీరు చేయుచున్న యీ దౌర్జన్యములకు కారణం.

ఎస్టేటు వుద్యోగులు పెట్టుబాధలిట్లుండ వీరి అనుకూలురగు పోలీసుల దౌర్జన్యం చెప్పవలని గాకయున్నది పోలీసుస్టేషను ప్రక్కనయున్న బంజరును సెం. 208 ను కానిస్టేబిల్ తన స్వంత పశువులు మేపుకొనుటకు నట్టిలవి ఆ భూమిలో గుండా యున్న దారిన పశువులను చెరువునీళ్లకు పోనివ్వక అచ్చటయున్న దానికవుగా వుత్తిపోనివ్వక అరకట్టునివ్వక పోటువురేగాక రైతులను బట్టలను అరకట్టు నివ్వక సోటువురేగాక యెవ్వరైవెళ్ళి బూతులు తిట్టుచున్నారు.

—ముదుకుట్ల వెంకటప్పయ్య.

బ్రిటనులో ఫాసిజం
శ్రీ జవహరలాల్

బ్రిటను లోని సామ్రాజ్య వాదాన్ని బలపరుచుచుంటూ ఫాసిజాన్ని ఆహ్వానిస్తూంది అని ఈ చిన్న వ్యాసంలో "దేశ ప్రాణ" శ్రీ జవహరలాల్ నేషనల్ హెరాల్డ్‌లో వ్రాశారు.

ఛాంబర్లేను కుయుక్తి-కుట్ర.

ఒకసారి బ్రిటనులో ప్రజలు ఛేంబర్లేను మంత్రి వర్గమువారి పద్ధతిని తీవ్రంగా నిరసించారు. అప్పుడు ఛేంబర్లేనుగారు హిట్లరుతో రాయబారాలను జరిపారు. ప్రపంచయుద్ధం వస్తుంది. బ్రిటను దేశం నాశనమయి పోతుందని ప్రజలను భయపెట్టడానికి గొప్ప ప్రచారం చేశారు. ఈవిషయంలో ఛేంబర్లేనుగారి ప్రజ్ఞను ప్రశంసించక తప్పదు. ఈసారి యుద్ధం వస్తే పల్లెలంతా కూడా చచ్చిపోతారు. పట్టణాలన్నీ నాశనమవుతాయి, ఇది వెనకటి యుద్ధంలాటిది కాదని పదే ప్రకటించడంవల్ల ప్రజలంతా భయపడిపోయి యేలాగయినా యుద్ధం రాకుండా చేయాలని కోరారు. అందువల్ల ఛేంబర్లేనుగారి సంకల్పం నెరవేరింది. హిట్లరుకు సంపూర్ణ విజయమున్నూ చెకోస్లోవేకియాకు అపారమైన నష్టమున్నూ కలిగాయి. ఫాసిజానికి బలం కలగడానికిన్ని రష్యాదేశాన్ని ఒంటరిగా చేయడానికిన్ని ఛాంబర్లేను గారు నాలుగు దేశాల ఒడంబడికకు పునాదిని కూడా వేశారు.

* * *

చార్లిమానును తరువాత నెపోలియన్ అటు తరువాత హిట్లరు-

ఈపట్టంలో ప్రధానపురుషుడు హిట్లరు ఛాంబర్లేను గారు అతనికి మద్దత్తు చేశారు. ఇప్పుడు 80000000 మంది జర్మనులకు హిట్లరు ప్రధాన నాయకుడయ్యాడు. యిరోపా ఖండంలో ఇతర దేశాలలో పెక్కు కోట్లమందిమీద హిట్లరుకు నిరుపమానమైన పలుకుబడి కలిగింది. కాబట్టి యిరోపాఖండంలో మొదట ఛార్లిమానును తరువాత నెపోలియనును వదలేస్తే యిప్పుడు హిట్లరుతో సమానమైన అధికారంగల రాజులు మరెవ్వరూ లేరు, అని కరుకు హిట్లరును ప్రోత్సహించేస్తూ యివాళ వ్రాసిన వ్యాసాన్ని అబ్జర్వరు పత్రిక ప్రకటించడమే కాకుండా హిట్లరునున్నూ నాజీలనున్నూ మహావిజయం కలిగినందుకు అపరిమితానందాన్ని వెల్లడిచేస్తూ కూడా వ్రాసింది. ఛాంబర్లేను మంత్రివర్గాన్ని బలపరచుకొన్న కుట్రదారులే యీపత్రికను పోషిస్తున్నారు కనుకనే ఇది యీలాగు వ్రాసింది.

* * *

ఛేంబర్లేను హిట్లరుకు సాయం.

ఛేంబర్లేనుగారు చేసిన ప్రయోజకత్వం యేమిటో యిప్పుడు భారతీయుల కందరికిన్ని బాగా తెలియచేశాను. అతడు ప్రజాపరిపాలన పద్ధతికి ద్రోహం చేశాడు. చెకోస్లోవేకియా దేశాన్ని బలిచ్చాడు. హిట్లరుకు అఖండవిజయం కలగడానికి పూర్తిగా సహాయంచేశాడు. ఇందులకు భారతీయులు అతనిని ప్రశంసించడం అవసరమని వారికితోస్తే ఎంత ప్రశంసించినా నాకు సంతోషమే!



హిట్లరు ఫ్రాన్సును అంతంచేస్తాడు.

ఇప్పుడు ఎక్కడ చూచినా ఆకస్మిక యుద్ధ ప్రయత్నములు అతి శీఘ్రముగా సేనలను చేర్చడం నాయకులు ఆందోళనపడుతూ, కలిసి ఆలోచించడం యుద్ధంచెయ్యడమా లేక లొంగిపోవటమా ఏదోఒకటి నిశ్చయించటం యివన్నీ యిప్పుడు యిరోపా ఖండములో ఆకస్మాత్తుగా కలిగాయి. వెనకటి ప్రజాసత్తాక పద్ధతులన్నీ అంతరించిపోయాయి. ఫ్రాన్సుదేశం యిప్పుడున్నంత బలహీనముగా యింతదాకెన్నడూ వుండలేదు. కాబట్టి జర్మనీవారి యిష్టప్రకారం ఒడంబడిక చేసుకోడానికి అంగీకరించవలసి వచ్చింది. అలా ఒడంబడిక జరిగినా అది క్షేమంగా వుండదు. ఫ్రాన్సుదేశం ప్రజలు అధికమయిన ఆత్మగౌరవం కలవారు. స్వాతంత్ర్యాన్ని వారు మిక్కిలి హెచ్చుగా ప్రేమిస్తారు కాబట్టి వారు నిలకడగా లొంగిపోరు కాని, ఫ్రాన్సువారు తమకు సహాయంగావున్న చెకోస్లోవేకియాను ద్రోహంచేసి అపఖ్యాతి పాలయినారు అందువల్ల ఫ్రాన్సు బలంకూడా తగ్గిపోయింది. అలాంటి ఫ్రాన్సు దేశానికి ఆపత్కాలంలో ఎవరు సహాయం చేస్తారు. ఫ్రాన్సును పూర్తిగా అంతరింపచెయ్యాలని హిట్లరు తనపుస్తకములో వ్రాశాడు. కాబట్టి ఫ్రాన్సు జర్మని దేశాలకు స్థిరమయిన మైత్రి యెన్నటికీ కలుగదు.

రష్యా అజేయం.

రష్యా దేశానికి బలం చాలా అధికమైనది. రష్యాదేశానికిన్నీ యూరోపులోవున్న యితర దేశాలకిన్నీ విరోధాలు ఎక్కువైన కొద్దీ రష్యావారి దృష్టి తూర్పుదేశాలపైని అధికంగా ప్రసరిస్తూవుంటుంది గనుక, జయించాలనే గర్వంతో ఉబ్బిపడుతూవున్న జర్మనీ మొదలైన ఫాసిస్టు దేశాలకున్నూ రష్యాదేశానికిన్నీ కూడా స్థిరమైన మైత్రి యెన్నటికీ కలుగదు.

బ్రిటనుకూడా జర్మనీకి బలి అవుతుంది.

జర్మనీ [illegible] నానాటికి పెరిగిపోతుంది. ఈజర్మనీ [illegible] బ్రిటనుదేశం యిదివరకే యితరదేశాలను బలి యిచ్చింది. క్రమక్రమంగా జర్మనీ బ్రిటనుదేశానికే యెదురునిలుచును. తనకోరికలు కాదనలేని స్థితి వచ్చినప్పుడు బ్రిటనువారు [illegible] ఆలోచించవలసివస్తుంది. వెనకటి మహాసంగ్రామం ముగిసిన తరువాత యేవిధమైన క్రమాలకుండా కొన్ని దేశాలు బ్రిటిషు వారికి లభించాయి. వాటిని తిరిగియివ్వాలని యిప్పుడు జర్మనీవారు కోరుతారు. అందుకు బ్రిటిషువారు అంగీకరించరు. కాబట్టి బ్రిటను జర్మని దేశాలకుకూడా స్థిరమైన మైత్రి యెన్నటికీ కలుగదు.

బ్రిటనుకు చావుదెబ్బ.

కాబట్టి యేమూల చూచినా యుద్ధప్రమాదం కనబడుతూనే వుంది. నిజమైన శాంతియెక్కడా కనబడడంలేదు. యుద్ధ సన్నాహాలు ఆయుధ నిర్మాణాలు యింకా చాలా హెచ్చుతాయే గాని తగ్గవు.

బ్రిటనుదేశపు ప్రజలలో యిప్పటి ప్రభుత్వం పట్ల యిదివరకే ప్రతికూల భావం కలిగింది. అది క్రమక్రమంగా హెచ్చుతుందే గాని తగ్గదు. ఈ ప్రభుత్వం వున్నంతకాలమున్నూ ఫాసిస్టుదేశాలకు అనుకూలంగానే వుంటుంది స్పెయిను మొదలయిన దేశాలలో దాని ఫలితాన్ని మనం చూడ [illegible].

భారతదేశం అవకాశం.

ఈమహా కష్టసమయంలో దేశనాయకులు చాలా ధైర్య స్థైర్యాలతో పనిచేశారు. ఆత్మగౌరవానికి భంగం కలగకుండా క్రమపద్ధతిని కట్టుబాటుతో కాంగ్రెసు పని చేస్తున్నారు. మనం వారిపట్ల అధికమైన సానుభూతిని చూపాలి. ఈసంక్షోభం వల్లకూడా మనం కొన్ని కొత్త విషయాలను నేర్చుకోగలిగాం. ఉత్తరోత్రా మనం అపాయాలకు గురికాకుండా తప్పించుకోడానికి అవి మనకు బాగాపని కొస్తాయి.

బ్రిటను దొరతనంవారు సామ్రాజ్యవాదాన్ని ఫాసిజమును బలపరుస్తారు. గాని ప్రజాప్రభుత్వ పద్ధతిని బలపరచరు.

ఇంగ్లాండులో అపుడే ఫాసిస్టుపద్ధతులు అమలులోకి వచ్చాయి. బ్రిటిషు దొరతనంవారి పద్ధతిని నిరసించడానికి 30—9—38 తేదిన లండనులో ఆల్బర్టుహాలులో ఒక గొప్ప సభను జరపడానికి కొందరు ఏర్పాటుచేశారు. దొరతనంవారు ఆ హాలు అధికారులకు వ్రాయడంవల్ల ఆల్బర్టుహాలు యజమానులు ఆహాలును యియ్యమన్నారు ఎంత ప్రయత్నించినా మరేహాలు కూడా దొరకింది కాదు. జర్మనీలోలాగే ఇంగ్లాండులో కూడా పత్రికలన్నీ ప్రభుత్వానికి లొంగిపోయాయి. ఇపుడు యింగ్లాండు దొరతనంవారి మాటలే వినవలేకుండా పోయింది. వారిని నమ్మినవారికి వారు ద్రోహం చేస్తున్నారు గనుక వారిమీద నమ్మకం కూడా పోయింది.

స్వయం నిర్ణయసూత్రం

ఇప్పుడు హిట్లరు మొదలయినవారంతా తరచుగా స్వయం నిర్ణయాన్ని గురించి మాట్లాడుతున్నారు. ఇండియాలో మనకుకూడా స్వయంనిర్ణయాధికారం కలుగుతుంది. మనదేశంలో వున్న కోట్లకొలది ప్రజలు ఫాసిజంమన్నిన్నీ, యింపీరియలిజం మన్నిన్నీ [illegible]. మనకు స్వరాజ్యం వస్తుంది. బ్రిటిషువారి ఫాసిస్టుపద్ధతితో మనకేమీ సంబంధం వుండకుండా చేస్తాం. యిరోపాఖండంలో ఫాసిజం పూర్తిగా వ్యాపిస్తుందనుకొన్నా ప్రపంచంలో యింకా కొన్ని ఖండాలున్నాయి. వాటిలో ఫాసిజం వ్యాపించదు. రష్యాలో ఫాసిజం వ్యాపించదు.

కందుకూరు తాలూకా ప్రాథమిక విద్యాసంఘము.

పై సంఘముయొక్క స్థాయిసభా సమావేశము, ఈనెల 6 తేదీ కందుకూరు బోర్డు హైస్కూలులో జరిగెను. తాలూకా అన్నిప్రాంతములనుండి సభ్యులు విచ్చేసిరి. ఈ సమావేశములో గ్రామ్యపదనిఘంటు నిర్మాణమునకు ప్రాంతీయమైన గ్రామ్యపదములు సేకరించవలెననియు, నేతివారిపాలెం- పెదపవని పొన్నలూరు- [illegible] గ్రామములలో గ్రంథాలయములు స్థాపింపవలెననియు, జిల్లాసంఘ కార్యనిధి వసూలు చేయవలెననియు, డిసెంబరులో డైరెక్టరుగారు వచ్చుసమయమున కందుకూరులో మహాసభ జరుపవలసినట్లున్నూ, సర్కారువారు గ్రాంటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన సర్వీసు రిజిష్టర్లు పంచాయతీ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా ఏర్పాటుచేయవలెననియు, తీర్మానించిరి. సెంటరు సంఘముల కార్యక్రమము- హిందూయెయిడెడ్ పాఠశాలల సెలవుజాబితా- తయారుచేయబడెను. గ్రాంటు పాఠశాలల ఉపాధ్యాయులకు నెలజీతము ఏర్పాటు చేయుచున్నందులకు ప్రభుత్వంవారిని అభినందించిరి.

సూ. కోటయ్య,
కార్యదర్శి.

ఆ॥ రా॥ కా॥ కార్యసంఘ మీటింగు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘ సమావేశం పల్లిపాడు ఆశ్రమంలో 30 తేది జరుగును.

నెల్లూరు జిల్లా రాజకీయ బాధితుల సంఘము-

సాధారణసభ 19 తేది రాత్రి 8 గంటలకు పల్లిపాడు ఆశ్రమంలో జరుగును.

కిసాను నాయకుల విడుదల

జూలై, ఆగష్టు నెలలలో అత్యవసర శాసన క్రమంలో శిక్షింపబడిన 29 మంది కిసాన్ నాయకులు క్యాంపు బెల్లారీ జయిలునుండి విడుదల చేయబడిరి. శ్రీ శ్రీ [illegible] స్వామి, సోమశేఖర్లకు కాంగ్రెసు నాయకులు ఘనముగా స్వాగత మొసంగిరి.

శ్రీమాన్ పండిత చక్రవర్తి శ్యామయ్యంగారు
నెల్లూరు మున్సిపల్ ధర్మాయుర్వేద వైద్యాలయ ప్రధానవైద్యులు ఇట్లు వ్రాసిరి:—
వైద్య పెంచలు నారసింహుని
పెంచలు చర్మరంజక (రిజిష్టరు)


చర్మరోగములు నివారించుటకు దివ్యౌషధమని [illegible] కనుగొంటిని. [illegible] సొమ్ము [illegible].
చర్మరంజన్ డిపో (రిజిష్టరు),
ట్రంకురోడ్డు, నెల్లూరు.

కాళీపట్నం రైతుల గొడవ

కాంగ్రెసు వాదులు దౌర్జన్యమును పురిగొల్పుచున్నారని డా॥ పట్టాభిగారు నమ్ముట, గాంధిజీ సమర్థించుట విచారకరము

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు
కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారి స్టేటుమెంటు

గతనెల 27 తేది నేను, ఆచార్య రంగా, ప. గో. జిల్లా రైతుసంఘ ప్రధానకార్యదర్శి పేటేటి వెంకటరత్నం, ప. తా. కాం. కమిటీ ప్రెసిడెంటు వు. రామం, ఆం. కాం. సో. పార్టీ కార్యనిర్వాహక సభ్యుడు బొబ్బిలిగడ్డ రామలింగయ్యతో కలిసి అచటి పరిస్థితులు విచారించుటకు వెడలితిని. సభకు వందలకొలది రైతులు హాజరైరి. ఆ రాత్రి కాయిద్యతోకనజరిగిన బహిరంగ సభలో ఆచార్య రంగాగారు కోరగా కాళీపట్నం రైతులు, ఆ రైతుల స్థితిగతి తెలిసిన యితర పరిసర గ్రామ రైతులు, ప్రముఖులు సభలో నిలబడి వారి స్థితి, నేడు జమీందారు, వారి తాబేదార్లు, వారికి సహాయభూతులుగనున్న పోలీసు ఉద్యోగులు వారియెడ జరుపుచున్న నిర్బంధములు, ఆక్రమ దుష్ప్రచారము గురించి స్టేటుమెంట్లు నొసంగిరి. అమాయకులును, నిరుపేద రైతులును అగువారు నిర్భయముగా బాధానుభవపూర్తియైన ఆవేదనతో వెల్లడించిన విషయములు సత్యదూరములని అనుకొనజాలను. ఈ విషయం కోర్టులలో గల రికార్డులను, పరిశీలించిన ఇంతకు పూర్వము జరిగిన రైతుల పోరాట చరిత్ర పరిశీలించి నిష్పక్షపాతముగ విచారణ జరిపిన రైతులెట్లు జమీందారివల్ల బాధింపబడినది యూ స్పష్టపడుటయే గాక మహాత్మ గాంధిగారు సమస్యను దృష్టియందుంచుకొని యిచ్చిన స్టేటుమెంటు వారా విధముగ స్టేటుమెంటు నిచ్చుటకు కారణభూతమైన శ్రీ డాక్టరు పట్టాభిగారి స్టేటుమెంటు సమగ్రవిచారణ ఫలితము గాదని నేను అభిప్రాయపడుచున్నాను. గాంధిగారిచ్చిన స్టేటుమెంటులో నేను భూమిపై పనిచేయువానికే భూమిహక్కు వుండాలను సోషలిస్టు సిద్ధాంతము నేను అంగీకరించజాలననియూ, వారు దౌర్జన్యము పురిగొల్పుచున్నారనియూ, కాంగ్రెసు కమిటీవారు చర్య తీసుకోవాలనియూ, లేనిచో రాజాజీ గవర్నమెంటు చర్య తీసుకొననవలెననియూ ప్రకటించినారు.

ఈ స్టేటుమెంటువలన ఆంధ్రసోషలిస్టు శ్రేణులపై రైతులు తమహక్కులేని భూమిని దౌర్జన్యముగ జమీందారు దగ్గరనుండి లాక్కొనుచున్నటుల గాంధిగారభిప్రాయ పడినటుల స్పష్టపడుచున్నది. ఇందలి సత్యాసత్యములను కూర్చి పరిశీలింతము. కాళీపట్టణంభూమి ప్రస్తుత జమీందారు యెటుల సంక్రమింపజేసుకొన్నది తావారసత్వపు ఆస్తికి ధర్మకర్తృత్వము యెటుల పొందగలిగినది, సదరు భూమిపై రైతుల కెట్టిసంబంధమున్నది గమనింతము. ఆస్తి 1777 లో కలిదిండి తిమ్మరాజుగారు సత్రం నిమిత్తం దానంచేసిరి. 1818 బ్రిటిషు గవర్నమెంటు ధర్మసత్ర సొంమపై భూదానము జేసెను. 1197 వ ఫసలీలో ధర్మసత్ర వారసముగా రిజిష్టరు చేయబడెను. 1346 వ ఫసలీలో ప్రభుత్వంవారు జమీందారుగారికేసదరు ఆస్తిని ముమారు రు 1000 లు కట్టుబడి సత్రం పోషణార్థం ప్ర యంచేసిరి. ఈ ధానవిర్మ ఆస్తిని అత్తిలి గల్లడు దానంచేసినట్లు, 1928 లో శ్రీ శాస్త్రుల అల్లాడి పల్లి వెంకటాచలంగారికి ప్రాజెక్టు నిర్మింపజేసి కొని శిస్తుకట్టి సాగుచేసుకొనే నిమిత్తం దాదాపు 2500 యకరాల భూమిని యిజారాదారు యిచ్చిరి. యిజారాదారు జమీందారు ప్రాజెక్టు నిర్మాణ ప్రయత్నములను భూమికొనిరి. కాని అప్పటి గవర్నమెంటు అధికారులు ప్రాజెక్టు నిర్మాణమును ఏయిద్దరి వ్యక్తుల బాధ్యతపై ఆధారపడుట గాని కూడదని అభిప్రాయపడి ప్రాజెక్టు నిర్మాణమునకు ఆభ్యంతరము కల్పించిరి. అప్పుడు ఆనాటి నుండి ఆ పల్ర భూములనే తమ పాడిగోవుగా భావించుచు వల్లెకట్టుకొని చేపలు పట్టుకొనుచు జీవించుచున్న అమాయిక బీదరైతులను జమీందారుగారు, యిజారాదారు కలిసి యెటుల మోసగించినది యీక్రింది విషయములవలన తెలియగలదు.

అప్పట్లో రైతులకు జీవభృతి కల్గునని ఆశకల్పించి భూమిని తమ కొసగుదమని ఆశపెట్టి ప్రాజెక్టు నిర్మాణానికయ్యే ఖర్చు కోరుచు రైతులతో పిటీషను పెట్టించినారు. మరియు వారుభయులు కలిసి 1928 వ సం॥ లో శేబరు కమిషనరుగారికి జిల్లా కలెక్టరు ద్వారా సదరు 4000 యకరములభూమిని 1/5 భాగం అనగా 800 యకరాల భూమిని డిప్రెస్సడు క్లాసులకు రారు శేకుండా అనుభవించుటకు యిచ్చెదమనీ అంగీకరించుచు ప్రాజెక్టు గాంటు చేయవలసినదని పిటీషను పెట్టియుండిరి. అందు యిజారాదారు పోటుకురాబడిన భూమిలో 500 యకరాలు రైతులకు ప్రత్యేకింపబడినటుల చెప్పుకొని యున్నారు. ఈ పిటీషను భావమేమి? అటుపిమ్మట జరిగినదేమి?

రైతులను మధ్యపెట్టి ప్రాజెక్టు నిర్మాణమును పూర్తిగావించుకొని రైతుల కిచ్చెదమని వాగ్దానము చేసిన భూమిని వారికి యివ్వకపోవుటయేగాక వారిని భూమినుండి వెళ్లగొట్టసాగుచుండుట జమీందారు రైతులను మోసగించిరో లేక అనాదినుండి అనుభవించుచున్న రైతులే జమీందారు భూమిని యాక్రమించ చూచుచున్నారో పాఠకులే గమనించుదురుగాక.

అప్పటి ప్రభుత్వ ఒత్తిడితో జమీందారు, యిజారాదారు అనాద రైతులకు వాగ్దానం చేయబడిన భూమిని రైతులకిప్పించుట ప్రజల బాధ్యతయని ప్రభుత్వమందురు కాంగ్రెసు ప్రభుత్వ ధర్మమును తెలుసుకొనదగ విషయము.

ఇక రైతులకు సోషలిస్టులు దౌర్జన్యమును పురిగొల్పుచున్నారను విషయం పరిశీలింతము. స్వాభావికముగ రైతులు ప్రత్యేకకారణ యున్నగాని తప్ప తమభూమిని అన్యులకిచ్చి ఆక్రమింపనీయలేదు. అప్పుడు కుడకు కెడపోలమునకు రావలసిన నీరు యితరరైతు అడ్డగించినప్పుడు, పెద్దల ఎవరైనను కుడకు తపలోడి రైతులపైన తమకు నష్టము కల్గుచున్నప్పుడు రైతులు సర్వవిధముల విరోధించుటకు పూనుకొనుట సహజం. అందు ముఖ్యంగా జీవనాధారమునే కోలుపోవలసివచ్చినప్పుడు, తిండికి లేకుండునప్పుడు తిండికొరకు తమ ప్రాణములైన పోగొట్టుకొన యేవిధముగనైన భుక్తి నిచ్చుకొనవలయుట రైతుల స్వభావికము. ఆహక్కు నిచ్చుకొనుటకు దౌర్జన్యమార్గం అవలంబించుట లేక దౌర్జన్యరాహిత్యంగా సాధించకొనవలయుట వారిక్రమశిక్షణ ఆవేదనతో కూడి ఉద్రేక మానసికస్థితిని అనుసరించియుండును. పూర్వం ఈ రైతులు భూమిహక్కుకొరకు పోరాడిన చరిత్రను అవలోకించిన క్రమశిక్షణలేక వేరు మార్గము తెలియక, గత్యంతరములేక, పశుబలమునే ఉపయోగించుచు వచ్చిరి. ఇందుకు తార్కాణము 1914 సం॥లో సత్రంధర్మకర్త తన హక్కును స్థిరపర్చుకొనుటకు ఈ రైతులను సదరు భూములను తొలగించుకొరకై ప్రక్కనున్న నాగిడిపారం కాపురస్థులను పురికొల్పి సదరు భూమిని చేపలుపట్టుకొనుటకు కొలుకివ్వగా ఆనాడినుండి ఆభూములలో చేపలుపట్టుకొని జీవించుచున్న కాళిపట్నం పేదరైతులు ఆ కొలుదారులను దౌర్జన్యంగా అడ్డగించుటవలన పెద్ద దెబ్బలాటలు జరిగి హానీలు జరిగినవి. ఆకేసులో విచారణకర్త దెబ్బలాడుకొన్నందులకు శిక్షలు విధించుచు చేపలు పట్టుకొనుహక్కు కాళీపట్నం రైతులకేనని తీర్పునొసగినటుల వింటిని. అటుపిమ్మట జమీందారులకు, యిజారాదారుకు తమలో తామూ తగవులాడుకొని ఈభూమి స్వాధీన అనుభవత విషయమై పోరాటానికి దిగినప్పుడు ఈ జమీందారుగారే నోరులేని రైతుల భుజబలమును తనస్వార్థమునకు ఉపయోగించుకొనుటకుగాను వారికి భూములు నొసగెదనని వాగ్దానము గావించియూ, యిజారాదారు భూములలోనికి రాకుండా రైతులను దౌర్జన్యమునకు ప్రేరేపించి వారి పశుబలమును ఉపయోగించుకొనుటయేగాక వారితో యిజారాదారునకువ్యతిరేకముగా సాక్ష్యము నిప్పించుకొనిరి. పిటీవలన ఏమి తేలుచున్నది? ఇంతకు పూర్వం తమహక్కులను యెటుల శాంతియుతముగ సక్రమ పద్ధతులపై సాధించుకొనవలయునో వారికి తెలియని రోజులలో క్రమశిక్షణ నడిపేవారు లేని రోజులలో స్వార్థపరుల జమీందారుగారి చేతులలో కీలుబొమ్మలైరి. జమీందారు సంచరించిన రోజులలో అనాథరైతులకు జమీందారుగారికే తమ ప్రత్యర్థిపై దౌర్జన్యమునకు పురికొల్పుటలను వారి దౌర్జన్య ఏకైక రైతాంగబలము తమ స్వార్థమునకు ఉపయోగించుకొని వటుల స్పష్టంగ కనపడుచున్నది. ఇప్పుడు పోరాటం దౌర్జన్యము చేయకపోవుటకు కారణమేమి? పరిస్థితుల నిష్పక్షపాతముగ విచారించిన సర్వాపురం తాలూకా కాంగ్రెసు కమిటీవారి రైతుల రిపోర్టునైన అప్పటికి వెడలి రైతులలో తనంతటతానుగ ప్రజ్వరిల్లిన చైతన్యమును కేంద్రీకరించి శాంతియుతముగ, దౌర్జన్యరాహిత్యముగ సక్రమ పద్ధతుల మీద తమ హక్కులను సాధించుకొనగలరో బోధించుట మూలముననే వారి పూర్వపు అనాలోచితమైన సహజ దౌర్జన్య మార్గములు సంపూర్ణముగ విడనాడి నేడు కార్యసాధనకు శాంతియుత పద్ధతులు అవలంబించుచున్నరని స్పష్టపడును. ఇట్టి సందర్భంలో తాలూకా కాంగ్రెసుకమిటీతరపున బాధ్యతగల కొంతమంది వ్యక్తులు రైతులలో దౌర్జన్యము పురికొల్పుచున్నారని జమీందారీ పక్షపాతులు ఉద్యోగులు చేయుచున్న దుష్ప్రచారమును శ్రీ పట్టాభి సీతారామయ్య గారు నమ్ముట, గాంధిజీ సమర్థించుట విచారకరము అప్పులకు కాళీపట్నం రైతులకు తీరని అపకారం చేసినవారైరని ఉద్యోగులు నిరసించి కర్తనకు దుష్ప్రచారమునకు హేతువౌసగి జమీందారునకు బలము చేకూర్చినవారైరని చెప్పవలసి వచ్చినందులకు చింతిల్లుచున్నాను. పట్టాభి గారు అచ్చటికి వెళ్లి స్వయంగ పరిస్థితులు గమనించి ఎక్కటువారిని రైతులను బహిరంగముగ విచారించక జమీందారీ ప్రభుత్వోద్యోగులను జమీందారీపక్ష పౌరులను రహస్యముగ విచారించియూ, లేక సి. ఐ. డి. లు ఉపన్యాసములు చెప్పునప్పుడు ఉపన్యాసములు సరిగా రిపోర్టు చేయజాలరని నేను రుజువుచేసి చెప్పగలనని కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడిన పిమ్మటనే పత్రికల ముఖమున వెల్లడించిన పట్టాభిగారే సి. ఐ. డి. ల రిపోర్టు ఆధారముగాగొని విషయ నిర్ధారణలో తొందర పడిరని చెప్పక తప్పదు. నిష్పక్షపాతమైన బహిరంగ విచారణ తామూగాని, కాంగ్రెసు కమిటీగాని జరిపిన సోషలిస్టులపట్ల తాము వెల్లడించిన భావములు సమగ్రవిచారణ కాని ఫలితములని అంగీకరించగలరని నానమ్మకము.

పైవిషయములను బట్టి అనాదినుండి ఆభూమిపై ఆధారపడి జీవించుచున్న పెద్దరైతాంగమును అవసరములకొరకు స్వార్థములకొరకు ఉపయోగించుకొని యేరుదాటి తెప్పతగల్చిన చందాన వారికొసంగిన వాగ్దానములు మంటకల్పి రైతుజీవనాధారమును పోగొట్టజూచుచున్న జమీందారుగారి చర్యలను రైతులోకము గ్రహించి కాళీపట్నం రైతుల పోరాటమునకు అఖిల రైతాంగము సానుభూతిచూపి వారలకు ఆర్థికముగను, యితరవిధములగను సహాయముచేయ రైతులను, రైతు సంఘములను కోరుచున్నాను. ఆ కా. కాం. కమిటీవారుగాని, గాంధిగారు కాని, ఒక నిష్పక్షపాతకమైన విచారణ కమిటీని నియమించి రైతు జమీందారీమధ్య జరుగుచున్న వాదములవిషయమై సత్యమును బయల్పరచవలెనని కోరుచున్నాను. కాంగ్రెసు ప్రభుత్వంవారు వెంటనే అధికార అనధికారుల సభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించి కాళీపట్నం సమస్యను పూర్తిగ పరిష్కరించుట అవసర ధర్మమని నా అభిప్రాయము.



వ్యాధులు - చికిత్సలు

కామెర్లకు

అన్నిరకముల కామెర్లకు గురివిందపూడి ఆదివారము నాడు చెట్టు తిరగ తేవలెను. ఒక కాసు ధాన్యకాలి యాత్రియు సెరకేస్తున్నా. ఇదుడు కొంచెము, మూడు రంగుల కూలు, కలు, బెల్లం, దక్షిణ 0-0-6 రోగినికి తుకపోవలెను. మొదటి వారికే నయమగును. లేదిరుదల వరకెండు ఆదివారముల పైచెప్పిన వస్తువుల తీసికొని పోవలెను. రెండోమాట పోవునప్పుడు లేదు వైకస్తువులయిచ్చి మీకు గోత్రము, యింటి పేరు చెప్పవలెను. యింత మాత్రము చేత యీ వ్యాధి కుదురును.

పాము కాటుకు

వెంకటాచల సత్రమునకు 1½ మైళ్ల దూరంలో వుండే తిక్కవరప్పాడు అను గ్రామంలో ఒక మాల, దండే తేయును. పాము కరచిన మనిషిని తీసుకపోవలెను. ఒక దండను దిగవిరుడల కెం దివది మూడవది కూడా వేయును. మూడవదానిలో రొట్టెవిన మైళా దిగిపోవును. యింటివరకు నడచును కానివాడులేదు.

దుష్టపురుగులు, తేళ్ళు మొదలగునవి కుట్టి అమావాస్యకు, పౌర్ణమికి తగ్గివాచు వాటికి మిరియాలు మంత్రించి యివ్వబడును.

బిడ్డలుపుట్టి పోవువారికి

గంగపట్నంలో, తమ్మల తలుపూసలోను వసూరు యివ్వబడును.

గంగపట్నములో చికిత్స:— ఆదివారమునాడు వెన్నపూసు తీసుకొని తెచ్చవలెను. నూరిన ఆకు వెన్నపూసతో కలిపియిచ్చును. ఆ దినము పుదయాం అన్నములో నెయ్యిమాత్రిం వేసుకొని తినవలెను. రాత్రి పెసలపప్పు మాత్రము వేసుకొని తినవలెను. మరుదినమునుండి యిష్టమువచ్చినది తినవచ్చును.

బిడ్డలు పుట్టిన తరువాత చనిపోవుట మొదలగువాటికి మందు యిచ్చును. గర్భిణి అయిన మూడు నెలలలో యీమందు తీసుకొనవలెను. కన్న తరువాత 10 పలముల వంటఆముదమును తీసుకపోయిన అందులో పసుపు పిండియిచ్చును. దానిని పురిటిలో బిడ్డకు వాడవలెను. ఇందువలన బిడ్డలు బ్రతికి సుఖంగా వుందురు.

కండ్ల జబ్బులు.

కండ్లు ఎరుపగుట, పటలమగుట, చూపు మూపు మసకు, నొప్పులు కలుగుట, పుక్కులు యేర్పడుట, వీటికి తిక్కవరప్పాడులో మచ్చా శివరామయ్యగారు పసరు కేలపై పిండి పోగొట్టదరు. మూడు పూటలలో నయమగును. లేదా అయిదు పూటలు పట్టును.

ఈదలూరి పాలెంలో శ్రీమతి తిక్కవరపు కమలమ్మగారు కావిలో పసురుపిండి పోగొట్టును.

చర్మ వ్యాపులు - పగుళ్లు.

గొరిమిడి చెట్టు సమూలంగా తెచ్చి పుల్లసీళ్ళతో నూరి వంటికి పట్టించిన పసిపిల్లల చర్మముపై పగుళ్ళు, వాపులు తగ్గును.

—కా. వెం. రంగయ్య.

యిణచట్టంవలన కేసులు చాలావరకు తగ్గచున్నవి.

* * *

ఇటలీలో సినిమాపరిశ్రమ అభివృద్ధికై రు 10 కోట్లను ప్రభుత్వం శాంక్షన్ చేసింది.

సాయంకాలపు తమాషాలు.

—పోలూరు శ్రీమన్నారాయణయ్య.
"ఉభయభాషా ప్రవీణ"

సాంధ్యరాగాలు సకల దిశాంగణముల
 వ్రాలుచున్నవి, మోదుగుపూల మాడ్కి.

అల పినాకినీ తీర విహార భూమి
 చెంత, జల్లేడు వల్లేరు చెట్లుగలిగి,
 మిట్ట పల్లాలు గల పొల్లుగట్ట మీదఁ
 నేను నామిత్రరత్నము నేస్తమొప్పఁ
 గూరుచుంటిమి, స్వైర సంచార లీల!!

పట్టపగలెల్లఁ జెప్పరానట్టి, కాయ
 కష్టముల వలపటనొంది, కరములందు
 ములుకోలలు, నాగళ్లు బుజములందుఁ
 బూని, చనుదెంచుచున్నారు, పూజ్యకా కృ
 షీవలులు దమయిండ్లకుఁ జిత్తమలర.

పచ్చగాఁ బాడి, బంగారు పండినట్లు,
 కంటి కింపౌనగూర్చెడి, పంటచేలఁ
 గోసి, కుప్పలు వైచి, విలాసమొప్ప
 గృహములకు నేగుచుండిరి కృషికు లెల్ల!

ఆలమందలఁ బచ్చిక బీళులందు
 నిండుగా మేపి, పడియల నీళ్లఁ గ్రోల్చి,
 పిల్లఁగ్రోవుల నూఁదుచుఁ బెందలకడ
 నింటికి మరల్చు గోవుల విదిగో కంటె!

కూటికున్నను లేకున్నఁ గొంచెమైనఁ
 జరితపింపక, యేనాది పడుచువాండ్రు
 భార్యల భుజాలపై తమ బాహువులను
 మోపి, విహరించుచున్నారు, ముద్దులొలుక!!

పాలి మాలక రాట్నాన నూలువడికి,
 కమ్మచీరెల నేయించి, కట్టుకొనిన
 కాపుముత్తైదువలు, తమ కాంతులకును
 గూటిదుత్తలు దెచ్చెడి కొమరుఁ గంటె!

మిరప తోటలలో మిడుతలు గొలుపఁ
 గాపుఁవారలు నిలిపిన గడ్డిబొమ్మ
 లను, బడేపడె వీక్షించి, వనిత లదిగో!
 నవ్వుచున్నారు, కడుపులు నవయునట్లు!!

పగటి నాలుగుజాము లపారమైన
 గగన తలమునఁ దిరిగిన కారణమునఁ
 బొడమిన చెమటబిందువుల్ బోవునట్లు
 స్నానమొనరించుచున్నాడు, భానుఁ డపర
 జలధియందు, నదే గనుమెలమి, సఖుఁడ!

ఏమెఱుంగని యట్టుల నెందరో మ
 హాత్ములున్నారు, కాలమహాత్మ్యముఁగని
 మొగులు విడిచినపిమ్మట మిగులవెలుఁగు
 సూర్య చంద్రుల చందాన, శోభఁగాంత్రు.

సరస రాజకీ యార్థిక సాంఘికాది
 వార్తలను బ్రకటించుచుఁ బ్రజలచేత,
 మెప్పులను గాంచినట్టి "జమీనురైతు"
 పత్రికల నమ్ముచున్నారు, బాలురదిగో!
 ముందరగనె, "అణా" యిచ్చి, కొందముపద!

తూరుపు కన్నె నెన్నొసటి
  తోరపుఁ గుంకుమ బొట్టనంగ, శో
 భా రమణీయ వైఖరుల
  హారముగా వెలిగించె నిప్పుడీ
 శైరవమిత్రుఁ డొప్పెనొగి,
  కంజదళాక్షులు మన్మథార్తలై
 మేరలు మీఱఁ; జీకటుల
  మింటికి గంటెను గంటివే సఖా!!

తిరువూరు తాలూకాలో లాఠీచార్జీ.

జమీందారీ పరిషత్తో
3 వేల సభ్యులచేర్పుట.

ఈతాలూకాలో యెప్పుడు 1000 మందికంటె యెక్కువగా కాంగ్రెసుసభ్యుల్ని చేర్పించింది లేదు. అలాంటిది యీసంవత్సరం 6000 మందిని చేర్పించారు. కొంతమంది కాంగ్రెసు ప్రతిబోధంచేస్తూ 60 గ్రామాల్లో 3 వేల మందిని చేర్పిస్తే, కొందరు జమీందార్ల సహాయంతో షుమారు నాల్గు గ్రామాల్లోనే 3 వేలమందిని చేర్పించారు. మొదట డబ్బుయివ్వ నవసరం లేదని తరువాత నిర్బంధ పెట్టారు. చేవ్రాలు చేసేవారినిగూడా అంగుష్టాలు వేసుకున్నారట. మైనారిటీ వెళ్లనివారినికూడా చేర్చారట.

—రహస్యశోధి

కారణ మెవరన్నా చెప్పగలరా?

నూజవీడుకు ఏ గవర్నమెంటు ఉద్యోగి యైననూ మొదట వచ్చేటప్పుడు చాలా కష్టంతోవచ్చి. తర్వాత వదలి పోవాలంటే చాలా కష్టంమీదగాని వదలిపోరని, చాలామందికి యిచ్చటనే వుండి పెర్‌ పెర్‌ పుచ్చుకోవాలని కోరిక వుంటుందని అంటారే దీనికి కారణ మెవరన్నా చెప్పగలరా?

—రంధ్రాన్వేషి.

లింగగిరి ఎస్టేటు.

లింగగిరి జమీందారిణీగారు ఈమధ్య సైరాం సంస్థానమునుండి కొంతమందిని తెప్పించారట. అవసరం అగ్రగామంలో రైతులనువారు రూపాయల తోడమూ, కర్రలతోనూ చంపుతాం అని బెదరించారట. కాని రైతులు జమీందారిణీ గారివద్దకు వెళ్లి, పరిపాలన సామ్యంగా జరిగేటట్లు చూడమని ప్రార్థించారట. మరునాడు పోలీసులకు రిపోర్టు. ఏమనీ రైతులు తమధనవాన్ని తగలబెట్టడానికి బెదరించారని పోలీసులు విచారణ చేస్తున్నారు.

(నవశక్తి)

కెమాల్ పాషాగారి అంత్యక్రియలకు లక్షపౌన్లు.

కెమాల్ పాషా అంత్యక్రియలకు గాను టర్కీ శాసనసభవారు ఒక లక్ష పౌనులను శాంక్షన్ చేశారు.

***

జమీన్ రైతు

18—11—38

కెమాల్ పాషా అస్తమయం.

దివ్యజ్యోతి, వీరాధివీరుడు, రాజకీయ వేత్త, ఆధునిక టర్కీ నిర్మాతయగు కెమాల్ పాషా ఈ నెల 10 తేదీన అస్తమించి ఒక్క టర్కీదేశమునే గాక ప్రపంచమంతటిని విషాదసాగరమునముంచివైచెను.

అనేక సంవత్సరాలుగ జీర్ణించి, శిధిలమై, యూరోపు "రోగి" యని పేరు వడసి, నిర్జీవమై శవప్రాయమైన జాతికి జీవముపోసి, అపజయంపొంది తెల క్రిందులైయున్న టర్కీని స్వతంత్ర దేశంగా ప్రతిభావంతమైన రాజ్యంగాచేసి ప్రజాహృదయమును జూరగొనిన మహాపురుషుడు కెమాల్. తడు సామాన్యకుటుంబమునజన్మించి తన అసమాన శక్తిసామర్థ్యములచేత యింతటి మహోన్నత స్థానమునకు వచ్చిన యోధుడితను.

గత మహా సంగ్రామంలో కెమాల్ పాషా గల్లిపోలీరంగంలో బ్రిటిషు సైన్యములను ఓడించి తన పరాక్రమాన్ని, సంగ్రామ కళాప్రతిభను ప్రపంచానికి మొట్ట మొదటి సారి చాటెను. సంగ్రామానంతరము మిత్రమండలివారు టర్కీని రూపనామ క్రియలు లేకుండా చేయవలెనని సుల్తానుపై అవమానకరమగు సంధిని విధింపగా, కెమాల్ రక్తము ఉడికి, రోషావేశుడై సంగమునకు మరల వచ్చి మిత్రమండలివారి ఎత్తులను పటాపంచలు చేసి తురుష్క ప్రాంతముల నాక్రమించియున్న గ్రీకుసైన్యములపై అద్భుత విజయ పరంపరలు సాధించి, ఆంగ్ల పరాసు ప్రభుత్వములకు భీతిగొల్పించెను. మిత్రమండలివారు ఇంతకు పూర్వము 1918 లో విధించిన అవమానకరమగు సెవర్సు సంధికి తిలోదకాలిచ్చి, తురుష్క ప్రాంతములను మరల టర్కీకి ఇచ్చివేసి 1922 లో లాసేనిఒడంబడి కెమాల్ పాషాతో నూతన సంధి గావించుకొనవలసి వచ్చెను. ఈసంధి వలన జాతీయ గౌరవము నిలబెట్టినందున ప్రజల హృదయంలో ఇతనికిప్రథమ స్థానం లభించెను.

1923 అక్టోబరు 29 నాడు టర్కీ ప్రజాపరిపాలనా రాజ్యాంగం ప్రకటింపబడెను. భోగలాలసులై, దేశ సంరక్షణ కార్యమందు అప్రమత్తులై యుండిన సుల్తానును, వారి రాజబంధువులను తొలగించి రిపబ్లికును స్థాపించెను. కెమాల్ అధ్యక్షుడాయెను. ప్రజాప్రేమ చూరగొనుట చేతనే 15 వత్సరములు యీపదవి యీనకు గుత్తఆయెను.

ఒక్క రాజ్యాంగ విషయముననే కాదు, సాంఘికంగాను, వైజ్ఞానికం గాను యీతను టర్కీలో గావించిన సంస్కరణలు, విప్లవము ఏదేశంలోనూ కానము. టర్కీకి నాలుగేండ్లలోనే నూతన, తేజోవంతమైన జవసత్వములను పోసి, ప్రపంచం నివ్వెరపోవునట్లు చేసెను ప్రపంచంలో బయలుదేరిన సంస్కర్త లందరిలోనూ, ధైర్యవంతులలోనూ అగ్రతాంబూలం యీతనిదే.

కెమాల్ పాషా భౌతికశరీరము అస్తమించినను, యీయన వెలిగించిన జ్యోతి ప్రచండంగా ప్రజ్వరిల్లి టర్కీ దేశానికి మహోపకారం యింకను చేయగలదు.

కెమాల్ నిర్యాణమునకు పరితాపము సానుభూతి తెలుపని దేశం లేదు. ఇండియాలో మౌనవ్రతం అవలంబించియున్న గాంధీజీమొదలు, అందరును పక్ష, జాతిభేదం లేకుండా విచారం తెలిపిరి. ఢిల్లీ అసెంబ్లీసభ సానుభూతి సూచకంగా తే 14 దిన ఆపబడింది. మరణవార్త వీనుల సోకినతోడనే దేశమంతటా, ప్రపంచమంతటా జరిగిన సానుభూతి సభలకు మితిలేదు. ప్రతిపట్టణంలోను హర్తాళం జరుపబడింది.

కెమాల్ పాషాగారి అంత్య క్రియలకు గాను టర్కీ శాసనసభవారు ఒకలక్ష పౌనులను మంజూరుచేసిరి.

రేపు తే 19 దిన దేశమంతటను సానుభూతి దినము జరిపి, బహిరంగసభలు గావించవలెనని కాంగ్రెసు అధ్యక్షుడు సుబాసు చంద్రబోసుగారు ప్రకటించియున్నారు.

యూరోపీయనుల హస్తగతము గాకుండ టర్కీని సంరక్షించి, ప్రజల దాస్య శృంఖలములను త్రెంచివైచి స్వాతంత్ర్య యోధుడగు కెమాల్ పాషా ఆత్మకు శాంతి కలుగు గాక.

నెల్లూరు ముచ్చట్లు:

—విమర్శకుడు.

ప్రెసిడెంటు ఎలెక్షన్

జిల్లాబోర్డు మెంబర్లు 51 మందిలో కాంగ్రెసు సైడ్లో చేరినవారు చేసినవారు 34 మంది— దువ్వూరు నారాయణరెడ్డి, తిరుమల కొండారెడ్డి గారలతో సహా.

***

కాంగ్రెసుపక్షంలో కోదండరాంరెడ్డి, కళ్యాణరావు, జేవరపల్లివారు, వెంకటయ్య నాయుడు గారలు ప్రెసిడెంటుగిరి కావాలంటున్నారు.

ఎదటిపక్షంలో గోవిందయ్య తీవ్రంగా పని చేస్తున్నారు

***

పార్టీ నిబంధనలు తెలిసిన గోవిందయ్య కాంగ్రెసుసభ్యుల యిండ్లకువెళ్లి వ్యక్తిగతంగా చీల్చి మాట్లాడడం రాజకీయపెద్దలు చేయరానిపని

***

కాంగ్రెసు పీనపాహెబును ఎదటి పక్షం వారు అపహరించి ఎక్కడనో బందిఖానాలో ఉంచారు.

కాంగ్రెసు మద్దుకృష్ణారెడ్డిగారూ! యీవిషయం తమరు తెలియుదంటారా!

***

కాంగ్రెసుపక్షసభ్యుడు తిరుమల కొండారెడ్డిగారు గోవిందరెడ్డిగారి కారులో వెళ్ళి కావలి ప్రాంతపు బోర్డు మెంబర్లను క్యాన్వాస్ చేసి వచ్చినట్లు సాక్ష్యం ఉన్నది. ఈలాంటి పార్టీపద్ధతుల తూటు బొడిచే పందికొక్కులను వెలుపటకుమిచే పార్టీకి లాభమవుతుందా!

***

కాంగ్రెసు పార్టీసభ్యులు ప్రెసిడెంటు గిరీకి వ్యక్తిగతంగా క్యాన్వాస్ చేయకూడదని మేమంటే! హార్ హిట్లర్ వేమూరు లక్ష్మయ్యపంతులు గారెన్నడు అన్నారు. ఇప్పుడేమైంది! ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారి దేవాలయం తమాషా లక్ష్మయ్య తీసిపక్కదగ్గ పెట్టుకొని అందరు బహిరంగంగా క్యాన్వాసింగ్ చేసి పార్టీని చెరుపు తున్నారు.

***

కాంగ్రెస్ వారు కళ్యాణరావుగారిని సెలెక్టు చేస్తే సులభంగా గోవిందయ్య గెలుస్తాడనే మిషతో కళ్యాణరావుగారిని కొందరు పరాయి పక్ష కుట్రదారులు ప్రోత్సహించారని- యిప్పుడు అవిధంగా గాకుండా కాంగ్రెసువారు తమపక్ష అభ్యర్థికే సెలెక్టుచేయుచుండా కలిసి గోవిందయ్యకు ఛాన్సుఇంక లాభవ్వ అప్రయత్నం చేస్తున్నారని కొన్ని రహస్యవార్త లొస్తున్నవి. ఇవి నిజంగాకపోవచ్చు కాకపోవచ్చు. కాని వీటిని కూడా ఆలోచనారంగంలో పెట్టుకోవడం అవసరం.

***

కాంగ్రెసులో పూర్తి మెజార్టీ ఉన్నప్పుడు- ప్రెసిడెంటుగిరిని కోరే అభ్యర్థులు కాంగ్రెసు తత్వలను ధిక్కరించనివారున్నప్పుడు- దారితప్పంగా రక్షించదిపితే తప్పక ధంకామీద దెబ్బ కొని గెలుస్తారనే ధైర్యం ఉన్నప్పుడు తప్పక నిల్చి పోరటం సిందేకాని ఇతరమాటలు వినవద్దు

ప్రెసిడెంటును ఎవర్ని సెలెక్టుచేస్తే బాగుంటుంది అనే విషయం రాష్ట్రసంఘంవారికే వదలకుండిదని నాయూహా.

వెంకట నారాయణరెడ్డి- కల్యాణరావు- కోదండరాంరెడ్డి- జేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగార్ల నాలుగుపేర్లు యిచ్చి రహస్యఓటింగ్ చేసికే సభ్యుల అభిప్రాయం తేలిపోతుంది. అభ్యర్థులుగాని, సభ్యులుగాని, పల్లెవిశ్మగాని, అసంతృప్తి ఉండదు. మరేవిధంగా చేసినా పార్టీలో లేనిపోని మనస్పర్థలు కలిగి అసంతృప్తి హైచ్చేదుకుంది. దాన్ని ఆధారం చేసుకొని పరాయిపక్షంవారు ప్రయత్నం చేస్తారు. కావున రాష్ట్రసంఘంవారు ఈ పద్ధతిని అవలంభిస్తే చాలా బాగుంటుంది.

19 తేది కాంగ్రెసుపార్టీ మీటింగు- 20 తేది రాష్ట్రకాంగ్రెసు సంఘంవారి ప్రెసిడెంటు సెలెక్షన్ - 21 తేది ఉదయం 9 గంగ ప్రెసిడెంటు ఎలెక్షన్ - పాయింత్రం వైస్ ప్రెసిడెంటు ఎన్నిక—

***

వెంకటగిరి లాలూచీ

జిల్లాబోర్డు ప్రెసిడెంటు ఎలెక్షను తే 21 న ఉన్నది కాబట్టిన్ని, కల్యాణరావుగారు కూడా ఒక క్యాండిడేటుగా ఉన్నారు కాబట్టిన్ని, ఈ లాలూచీ భారతాన్ని విమర్శించకుండా మానుతున్నాం. తర్వాతే చూద్దాం.

కల్యాణరావుగారి కొకమాట—

అయ్యా! నిన్న బాగుపరచడానికి గాదు యీ రొమ్ములు; నిన్న కోళ్ళ దోయడానికి చేసె కత్తులు ఇవి; కమ్మర అదుపైతే కదుక్కుంటే పోతుంది. ఇదికమ్మర అదును తెగగాలుతుంది. కావున నిప్పుతో చెల్లాటమెందుకు! కాలిమికి దూరంగా కూర్చోవడం మంచిది.

అన్నాసామయ్యరు నిర్యాణం

నెల్లూరు న్యాయవాదప్రముఖులును, జమీన్ రైతు సంఘానికి కొంతకాలం సేవచేసిన వారును నైన బి. అన్నాసామయ్యర్ గారు దివంగతులైనందుకు మా విచారాన్ని వారి కుటుంబానికి తెలుపుతూ వారి యాత్మకు శాంతిని ప్రసాదింప భగవంతుని ప్రార్థిస్తున్నాము.

నెల్లూరు మహమ్మదీయులు

కెమల్ పాషా స్మరణార్థం.

మరణ చెందిన కెమాల్ పాషా స్మరణార్థం నెల్లూరు మహమ్మదీయులు హర్తాళు జరిపిరి మరియు వారు మసీదుల్లో ప్రార్థనలతోటి గాయబానా నమాజు చదివిరి.

ఖిలాఫత్, మ. రహీంతుల్లాసాహెబు.

చిత్తూరు ఎన్నికలు:

—చిత్రగుప్తుడు.

కాళహస్తి

పట్టాభిరెడ్డి ఎక్కడ పడతలన్ని విల్లిబటి నిప్పు నించి బోర్లపడి వెళ్లిపోయాడు.

***

అరవధూమి బలరామరెడ్డి అనే లైట్ హౌస్ ముక్కలైంది. తెప్పతెరచాపా ఆధార రహితంగా తిరుగుతున్న వీరి తలరాతలన్ని పట్టాభిరెడ్డిని రేవ పెట్టడానికి సముద్రంలో పాపాసంతో దూకి కదు పునిండా నీళ్ళుదాగి బుటక్కున మునిగింది.

***

మాజీ జిల్లాకాంగ్రెసు ప్రెసిడెంటు సుబ్బరామరాజ్ అనే పాతపడవ స్వంతచేవుతుంది. తాను దంపుళ్ళని విడిచిపెట్టి శాస్త్రి చేవుకలకపడి పట్టాభిరెడ్డి ఓట్ల బస్తాలన్నీ కొనుక్కొని స్వర్ణముఖిలో ఒడ్డు బట్టి అమాంతంగా పడవలగిలిడిపోయిందని కొట్టింది.

***

పట్టాభిరెడ్డీ! ఇంత పెద్ద ప్రయాణం తలపెట్టుకొన్నప్పుడు ఈ చిన్నచిన్న పడవల్లోనా ప్రయాణం చేసేది! నీవు సరిగ్గా టయిముకుపోయిందున విరపాయకరంగా గమ్యస్థానం చేర్చే పెద్దస్టీమరు ఒకటి కాల్లిపోయిందనలో మళ్లీ నావలెక్కకు రాదా; అయ్యో దిక్కుమాలినదా! ఇంతలోపల్లే తొందరపడి ఈ చిన్నచిన్న పడవలెక్కి ఇంత ప్రమాదం తెచ్చుకొంటే పాపానికి ఎవరు తప్పుకొంటారా!

***

పట్టాభిరెడ్డి కేంగాని అభివృద్ధికి రాతలవిన యీ వను లెంతోమంది కరుణాగాల్ని కాన మూల కూర్చున్నారు పాపం!

***

పెద్దస్వాంతం చిన్న మాటలూ మునిక్రిష్ణయ్య ఒద్దన్నందుకనే పట్టాభిరెడ్డిని బావిలోకి దింపి లోతు చూడాలన్న మాట-

***

కాంగ్రెసు ఓట్లు.

కాంగ్రెసు అభ్యర్థి రామచంద్రరావు గారికి-	2868
మునిక్రిష్ణయ్యగారి అభ్యర్థి పట్టాభిరెడ్డిగారికి-	1129
రద్దయిన ఓట్లు-	2
కనపడకుండా దాక్కున్న ఓటు-	1

1789 ఓట్ల తేడాతో కాంగ్రెసు అభ్యర్థి గెల్చాడని బొజ్జల గంగిరెడ్డి ఒప్పుకొన్నాడు-

***

ఇదంతా కాంగ్రెసు విజయమేగాని రామచంద్రరావుగారి ధనబలం కాదని తెలుసుకోవడం అవసరం- ఇంతటితోనైనా రావుగారి ప్రజాభిమానం సంపాదించుకోవడం అవసరం

***

పట్టాభిరెడ్డి కొకమాట- సెబా కాంగ్రెసే వస్తావు. సంతోషం! ఓడుగెలుపులు తుదికి అంతర్వాయకం. ధనం మీద దెబ్బతీసి గెల్చిన మునిక్రిష్ణయ్య పార్టీ తేరు గొంతుకార్చుతున్నది. అన్నీ అంతే! కావున ఓడిన తెంగమాని అమాస రామిరెడ్డిని ఆదర్శంగా పెట్టుకొని దానికొంటే కాంగ్రెసు పక్షంలోనే ఉండి ప్రజాసేవలోనే ఎలక్షన్లలో ఓడినా ప్రజాసామ్రాజ్యం నీదిక్కే ఉంటుంది. మరోకనాడైనా టిక్కెటు పట్టాభిరెడ్డి భంగిరిగి నీయింటికొస్తుంది. ఈ దినంతోనే యీ నాటకం కట్టిపెట్టితివా భవిష్యత్తులో ఇక నీకు పడవలెక్కవలసిన అవసరం లేకుండా జాగ్రత్త!!!

***

చంద్రగిరి.

ఈ ఎన్నికల్లో భూలోకం పుట్టిం తర్వాత తొండవాడ మెంగిలి రామకృష్ణారెడ్డిగారి ఆజ్ఞ లేకుండా వాయుదేవుడు కూడ సంచరించి ఎరుగడు.

జస్టిసు పార్టీ సంగ్రామంలో యిక్కడ ఏ ఎలెక్షనులో కూడా నిల్చి గెల్చిన రాఘవులుగారి వేళ-

బొబ్బిలి ధోరణిని కార్యవాహిని రెడ్డిగారి వాకిటముందే ప్రవహించినట్లు చెప్తున్నారు-

ఇంత పెద్ద పార్టీ శక్తిని ధిక్కరించడానికి గత ఎలెక్షను యుద్ధంలో పాల్గొన్నట్టు కాంగ్రెసు మహత్వం తెలియ అనే దానికోసం నిల్చి పోరాటం చేస్తున్నారు- అది జస్టిసుయుగం

ఈనాడో జస్టిసుపక్షం స్వర్గం అలంకరించినా (స్వర్గం అంటే మరణానికి పర్యాయపదం) తొండవాడ రెడ్డీ, పాములపాటి చౌదరీ, ఈరెండు పక్షాల పుత్రపౌత్ర, పారంపర్యంగా తామే తమ వారసులు ఎలెక్షనులో నిల్చి గెలవాలనే తెరచాటు మొండిపట్టు

ఈ ఎన్నికల్లో తొండవాడ పక్షాన నిల్చిన మెంగిలి కోదండరామిరెడ్డితో కాంగ్రెసు అభ్యర్థి ఆర్. నాదమునిరెడ్డి పోటీచేశాడు. పెల్లూరునుండి పోవలిప్టు [illegible] వెళ్లింది. పోరాటంలో యుద్ధ జరిగి పరి తెలగాణుల రాజకీయ పక్షం- అతడు రాలా 520 ఓట్ల తేడాతో ఓడిపోయింది-

ఇక్కడ పాములపాటి ఓడిపోయాడు- జస్టీసులో మిగిలిపోయిన యీ రెండు గడ్డిపోచలన్న కూడ కాలదేవత నమిలి మింగివేసింది.

'ప్రారబ్ధకర్మము- అనుభవించక
విడ- నాడదెవ్వారి కైనను'

అనేపాట పాడుకొంటూ జస్టీసు యువకులు 16 తేదీ పెరుమాళ్లపల్లెలోను, నిరుపేదలలోను కొంతసేపు భజనచేసి దీపం ఆర్పేసినారు—

ఇతి జస్టీసు ఎలెక్షనా
ధ్యాయః పరిసమాప్తం.

కాళహస్తి జమీన్ రైతు కమిటీ మీటింగు.

పై కమిటీ మీటింగు తే 4-12-38 ది పగలు 2 గంటలకు తొండమనాడు గ్రామంలో జరుగును.

కాళహస్తి ప్రాంతంలో క్షామపరిస్థితులను గూర్చిన్ని, జమీందారీ విచారణ రిపోర్టును గూర్చిన్ని చర్చించబడును. కమిటీ సభ్యులున్నూ, రైతు ప్రముఖులున్నూ తప్పక దయచేయవలసినదిగా ప్రార్థన.

మల్లెమాల వెంకురెడ్డి,
అధ్యక్షుడు
దబ్బల వెంకటరాఘవరెడ్డి,
సెక్రెటరి.

బహిరంగ సభ

ఆసాయంత్రం 4 గంటలకు (4—12—38) తొండమనాడులోనే అడ్డూరు బలరామిరెడ్డి బి.ఎ. గారి అధ్యక్షత క్రింద బహిరంగ సభ జరుగును. జమీన్ రైతుల కర్తవ్యాన్ని గూర్చి పెద్దలు ఉపన్యసింతురు. రైతులెల్లరు దయచేయవలెను.

పోలంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి.
పుత్తూరు రాఘవరెడ్డి.
లేబాక రామిరెడ్డి.
కార్యనిర్వాహకులు.

కెమల్ పాషా మన దేశానికి కావాల.

—"పతాక"

పునర్జన్మము మాకీవ
గయికొనవయ్య యికోకెమా
పునర్జన్మము కనుమన్నాకి
ఘటించినట్టి కమల్పాషా
ఆమోఘంబగు నీమేధస్సు
అఖండమయ్యిన నీశక్తి
ఒకింతుంచ్ఛా యిప్పుడుమీకు
మా కిలమందు నే ముక్తి

***

యూరోపంత మూన కల్లడిల్లగ
బ్రిటీషు సేనల గర్జిగాగ
యుద్ధమధ్యందున చిల్లాపల్లగ
కలిమిన ఓ యిపరాక్రమశాలీ
"యూరోపు రోగిగ,, నుండిన టర్కీ
ముందర, గ్రీసులు కొట్టర గిర్కీ
ఆహా! ఏమి నీ రణకుశలత్వము
టర్కీకమ్మను స్వేచ్ఛా కల్పము॥

***

ఖలీఫాను తొలగించి కమల్పాషా! నీవు
ప్రజాస్వామిక ప్రభుత్వమును ప్రతిష్ఠించితివి.
ప్రతిష్ఠించి యుద్ధశక్తితో అధిష్టించితివి
ఓ స్వాతంత్ర్యజ్వాల జాజ్వల్య మహామూర్తి॥

***

మతజూలకోసం మతాలుకాదీ
మతాలకోసం మనజాలు కాదని
చాటి మతత్వమన్నూమ మాపిన
నీవుంటేనా భారత పేదని!
ఓముస్తాఫా! టర్కీసింహము!
నీ వేగాన మూడన్నా
ఈలావు డీ యుండేవారా
మా సావర్కార్ మా దేశ్నా॥

***

టర్కీ స్త్రీ మాహనులకు ఘోషా
నిషేధము చేసిన కమాల్పాషా
ఆత్యద్భుతం నీ యింద్రజాలం
నీ యాదర్శము మనగలకాలం॥

***

మహామానవా! ఓ
మహావీర! టర్కీ
నియంతా! నమోమా
కమయ్యాతమర్కీ
పునర్జన్మము మాకీవ
గయికోవయ్య కమల్పాషా॥

నెల్లూరుకు రాష్ట్రకాంగ్రెస్ వారిరాక.

జిల్లాబోర్డు ప్రెసిడెంటు శెల్కి మహోత్సవ రాష్ట్రకాంగ్రెసు సంఘ కార్యనిర్వాహక వర్గం వారు 19 తేదీ రాత్రి నెల్లూరు వస్తారు. 20 తేది [illegible] పోగిస్తారు. జిల్లాబోర్డు భవ్యాలంతా 19 తేదీ రాత్రికే రమ్మని ప్రెసిడెంటు ఇంకా ఆహ్వానం పాదరు చేశారు.

ఈ మీటింగు పర్లేవాను ఆఫీసులో జరుగుతుంది. నెల్లూరులోనే [illegible].

టాకీ కీలు.

20వ తేదీలోపల.

శాంతీ యందలి 45 వ ఇండియను నేషనల్ కాంగ్రెసు (ఈస్టరన్ ఫిల్ము కంపెనీ)

* * *

మహాత్మురి వదలి తెపిపరయువారి (సాగరువాక్ ఫిల్ము కంపెనీ)

* * *

సభ జరిగిన తరువాత మహాత్మా గాంధీజి (సింగ్ సైత్మా) ఇంపీరియల్ ఫిల్ము కంపెనీ)

* * *

జాతీయపతాక స్థాపన, వందనోత్సవము (బొంబాయి రాష్ట్రకాంగ్రెసు కమిటీ)

* * *

గాంధీజీ చరిత్రాత్మకమైన లండను యాత్ర (సరస్వతీ ఫిల్ము లేబరేటరీ)

* * *

దేవదాసి.

సమాజ విప్లవాన్ని అణిస్తూ సంఘమురాదా గాల్ని ఖండించే చిత్రాలు తెలుగువారులో వచ్చాయికాని అజన్మ అన్యాయాల్ని గాకేసే దురాచారాన్ని గాళంజేసే ఫిల్ములు మన తెలుగు సీమలో యింకా రాలేదు.

ఆ కొరతను శారదు అమరావతీ ప్రొడక్షన్ లిమిటెడ్ వారు తీర్చ సమకట్టినందుకు అభినందనలు.

"దేవదాసి,, అనే పేరుతోనే పూనాలో చక్కని స్టూడియోలో ఫిల్ము తీయడానికి అన్ని ఏర్పాట్లు ఏర్పడ్డాయి.

ఇక షూటింగు యీ నెలాఖరులోగా అవుతుంది ఈ పుత్రము చిత్రాన్ని అతి త్వరలో ఆంధ్రలోకానికి అందిస్తారని ఆశిస్తున్నాము.

* * *

చార్లిచాప్లిన్.

రాబోయే డిసెంబరులో చార్లిచాప్లిన్ ఒక ఫిలింలో హిట్లరుగారి భూమిక నిర్వహించబోతున్నాడని హాలివుడ్డు వార్త.

జర్మనీలో యూదులనరకం.

మొదటి తేదీలోపల.

పత్రికలలో కూడా వాటిల పత్రకర్తన తీవ్రంగా నిరసింపబడింది. బ్రిటిష్‌వారి విమర్శలకు జర్మను పత్రికలు అతి ఘోరంగా జవాబిచ్చిన విధం చూడండి!

జర్మన్ పత్రికల పౌరుషం.

ఒకపత్రికనే కాకుండా, రేడియోలలో కూడా బ్రిటిష్ విమర్శలపట్ల తిట్లవర్షం ఆరంభమైంది.

నాజీపత్రిక యిలా వ్రాసింది:— ఇతరదేశాలలో బ్రిటిషువారు సాగించిన క్రూరకృత్యాలకు ఇంగ్లీషుప్రజలు తలవంచుకోవచ్చును. విశేషప్రజల రాజ్యంలో వీరు ఇండ్లు కాల్చారు, స్వాతంత్ర్య ప్రియులను చంపిరి, ధిక్కరించి ప్రభుత్వం ప్రకటిస్తున్నారు. వజీరిస్థాన్‌లోని కొండజాతుల వారు స్వాతంత్ర్యం పొందడానికి ప్రయత్నించినపుడు బ్రిటిష్ కార్యం ఎటువంటిదో చూడండి చూశారు.

ట్రాన్సువాల్‌లో బోయర్ ప్రజలను యీ బ్రిటిష్‌వారే కదా కాన్సెన్‌ట్రేషన్ క్యాంపులలో క్రూరబాధలకు గురిచేసినారు. బ్రిటిష్ సామ్రాజ్య విస్తీర్ణ చరిత్ర రక్తసిక్తమైంది. ఇలా చేసినవారు ఏ ముఖం పెట్టుకొని మా "క్రూరపు చర్యలను" విమర్శించడానికి వస్తారు!

బ్రోకర్‌పూర్ బాంగ్‌పత్రిక ఇలావ్రాసింది:- దురంతాలను నిషేధాలను ఆడకపోతే తీరని అవమాన ప్రకటన చెక్కపెట్టుకోవాలనుకోవాలి ఏలాగైనా మాజిలు మోత్తంమీద బ్రిటిష్ ప్రజలంతా ఎప్పుడు వ్యాపారబుద్ధి ఏకీభావం చూపిస్తున్నారు.

వార్తాలహరి

యూదులపై నిషేధము.

జర్మనీలో యూదులు ఆయుధములను ధరించరాదని ఒక శాసనం గావించబడింది.

***

సి. పి. గారి సంప్రదింపులు

తిరువాన్కూరు దివాను సర్ సి. పి. రామస్వామి అయ్యర్ గారు బొంబాయిలో హైదరాబాదు, బరోడా, గ్వాలియర్, కిల్హాపూరు సంస్థానాల దివానులతో ఫెడరల్ సమస్యలగురించి సంప్రతింపులు జరిపిరి.

***

వింత శిశువు.

సీతాల ఆసుపత్రిలో పుట్టిన ఒక బిడ్డకు మూడు కన్నులు, రెండు ముక్కులు, రెండు నోర్లు వుండెను. పుట్టిన ఒక అరగంటలోనే యీబిడ్డ చనిపోయెను. చనిపోయిన బిడ్డ ఫోటోనుతీసిరి. సారాయిలోపెట్టి జాగ్రత్తచేసిరి. బిడ్డ తలిదండ్రులు అనుమతించుటతో ఆ శరీరాన్ని మద్రాసు మ్యూజియమునకు పంపుదురట.

***

భోపాల్ సంస్థానంలో హరిజనులకు హక్కులు.

భోపాలు సంస్థాన ప్రజలలో అన్ని మతాలవారికిన్నీ సమానహక్కులు, సమానావకాశాలూ వున్నాయని, సవర్ణులకుగల హక్కులన్నీ హరిజనులకుకూడా వున్నాయనీ సంస్థానంవారు ప్రకటించారు.

***

బీహారులో సైనికపాఠశాల.

బీహారులో సైనికపాఠశాలను నిర్మించుటకు యేర్పాటు చేయుచున్నారు. దీనియందు సైనికశాస్త్రం దానికి సంబంధించిన విషయాలు, బ్రిటిషు సైనికచరిత్ర, అంతర్జాతీయ విషయాలు, ఇంజనీరింగు, విద్యుచ్ఛక్తి శాస్త్రం, సిగ్నల్స్, నేటికాలపు భాషలు, లెక్కలు, బుక్ కీపింగు, సేద్యశాఖ. నాయకత్వం వహించడానికి అర్హత, యోగ్యత కలుగజేస్తారు.

***

రాజుగారి 80 యకరాలదానం.

విండ్సరు దగ్గరవుండే 80 యకరముల ప్రదేశమును రాజుగారు విండ్సరు మునిసిపల్ కార్పొరేషనుకు దానము చేసిరి. ఈజాగా యువకుల వ్యాయామ క్రీడలకు, దేహపరిశ్రమారోగ్యాభివృద్ధికి వినియోగించుకొనవలెనని కోరిరి.

***

జంతుబలి నిషేధము.

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా నేలటూరు గ్రామంలో ముత్యాలమ్మ, గొల్లాలమ్మ జాతరకు జంతుబలికి బదులు కేవలం పండ్లు, కొబ్బరికాయలు మొదలగు సాత్విక ఫలములతో పూజలు సల్పిరి.

***

ఘోషాస్త్రీలకు టీకాలు.

ఘోషాస్త్రీలకు టీకాలు వేయించుటకొరకు స్త్రీ వైద్యాధికారులను నియమించుటకు ప్రభుత్వంవారు యేర్పాటు గావించియున్నారు.

***

ఈదడానికి చెరువు.

బొంబాయిలో హిందువులు యీదడానికి ఒక పెద్దచెరువును హిందూ జింఖానావారు త్రవ్వించనున్నారు. స్త్రీలకు, పురుషులకు ప్రత్యేకంగా చెరువులుంటాయి. ఈదడానికి రుసుము బహుకొద్దిగా వుంటుంది

***

32 వేల జనుము పనివారల సమ్మె.

బెంగాలు ప్రభుత్వంవారు కొద్దికాలం క్రిందట జనుము ఆర్డినెన్సును అమలు జరిపిరి. ఈఆర్డినెన్సును ఉల్లంఘించు వుద్దేశముతో 6 గురు పనివారలు తీవ్రప్రచారము గావించిరని, స్టాండర్డ్ జనుము మిల్లువారు పనినుండి తొలగించిరి. వీరిని మరల పనిలో చేర్చుకొనమని పనివారలు కోరినను యజమానులు నిరాకరించుటవలన, ఎనిమిది మిల్లుల పనివారు 32 వేలమంది 14 తేదిన సమ్మెకట్టిరి

***

20 గ్రామాలలో 144 సెక్షన్

కార్మికులలో రెండు పార్టీలు యేర్పడి ఒకరు గావించే సభలను రెండవవారు భగ్నముచేయ ప్రయత్నించు చున్నందున మధురలోనూ, పరిసర గ్రామాలలో కార్మికుల సభలు ఊరేగింపులు నిషేధింపబడినవి-

***

"డ్రం" ఫిలింపై నిషేధము తొలగుట.

బొంబాయిఫిలిం సెన్సారుబోర్డువారు అక్టోబరు 20 తేదీన ఒసగిన సర్టిఫికేటు మూలమున బోర్డుఅనుమతిని పొందినట్టి "డ్రం" ఫిలిం మద్రాసులో ప్రదర్శించుటకు మద్రాసు ప్రభుత్వంవారు ఆక్షేపణలేదని ప్రకటించిరి-

***

బెల్లపు నీటినుండి యంత్రపు సారాయి.

బెల్లపు నీటినుండి యంత్రములు ఉపయోగించు సారాయిని, పెట్రోలును తయారుచేయుటనుగురించి విచారణచేసి నివేదికను సమర్పించుటకు మద్రాసు ప్రభుత్వంవారొక సంఘమును నియమించిరి.

***

కాకినాడ ఓడకూలీల ఘోష.

పేటకు పగలు కూలి 0-8-6 రాత్రి కూలి 0-12-0 అని వున్నా చివరకు యిచ్చేది పగలు 0-5-0, రాత్రి 0-8-0 మాత్రమే. మిగిలింది ఈవిధంగా కమీషన్లు పోతాయి

మామూళ్లు	పగలు	రాత్రి
కూలీలను పిలిచేవానికి	0-0-8	0-0-6
మేస్త్రీకి	0-0-8	0-0-6
బిల్లు గుమాస్తాకు	0-0-0	0-0-8
8 జు 12 వరకు		0-0-8
[illegible]		0-0-8
7 [illegible]		0-0-8
[illegible] (కూలీకి)		0-0-8
[illegible] (మిల్లాయికి)		0-0-8
[illegible] పెద్దకి [illegible] గుంటకు		0-0-8

***

కాంగ్రెసు సభ్యుల జాబితా.

ఈసంవత్సరం వివిధ జిల్లాలలో చేర్చబడిన కాంగ్రెసు సభ్యుల లెక్కలు.

ఉ. విశాఖపట్నం	6215
ద. విశాఖపట్నం	44728
తూ. గోదావరి	61814
ప, గోదావరి	41810
ప కృష్ణా	62309
తూ. కృష్ణా	15526
గుంటూరు	27489
నెల్లూరు	26075
చిత్తూరు	16000
కర్నూలు	4859
కడప	5000
అనంతపురం	9000
బళ్ళారి	5600
మద్రాసు	2809
మొత్తం	328284

***

6 సం॥ల బాలుని ప్రభావము.

దర్శి తాలూకాలో గాడిపర్తివారిపాలెంలో 6 సం॥ల బాలుడు గతాగతముల గురించిన ప్రశ్నలకు జవాబిచ్చుచున్నాడు. ఏవ్యాధి యైనను నివారణ కాగలదో లేదో చెప్పి నయమగునని చెప్పిన వ్యాధులకు ఒక పసరును మంత్రించి యిచ్చును. దాని వలన అనేక వ్యాధులు నయమగుచున్నవి.

***

రాజమండ్రిలో పాలవారి సమ్మె

పాలు అమ్మువారి మీద మునిసిపల్ అధికారులు కేసులు పెట్టుటవలన తమ అసమ్మతిని తెలుపుటకై పాలవారు 18 తేది నుండి సమ్మెకట్టిరి

***

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సేవకుల మహాసభ.

14 తేది శ్రీయుత రెబ్బాప్రగడ మందేశ్వర శర్మగారి యాజమాన్యమున జరిగెను. జిల్లాకాంగ్రెసు సేవకుల మహాసభ జరుపుటకు ఆహ్వాన సంఘము ఎన్నుకొనబడెను. దీనికి కొమ్మారెడ్డి చినఆంజనేయులుగారు అధ్యక్షులు, సత్తిరాజు రామశాస్త్రిగారు కార్యదర్శి.

***

ధ్రువ విజయము.

నెల్లూరు మూలపేట వేద సంస్కృత కళాశాల సహాయార్థము.

నెల్లూరు ఆంధ్రసభవారు 27 తేది సాయంత్రం 6-15 గం॥లకు నెల్లూరు వేదసంస్కృత కళాశాల సహాయార్థం "ధ్రువవిజయ" నాటకమును పురమందిరమున ప్రదర్శించెదరు.

ఉత్తానపాదుడు– యం. యస్. నరసింహారావు; నారదుడు– కేసరి కృష్ణమూర్తి; సునీతి– మిస్. కె. సుబ్రహ్మణ్య కుమారి; సురుచి– మిస్. యశోదకుమారి.

9 సం॥ బాలుడు ధ్రువ, ఉత్తమ భూమికల ధరించును.

దర్శి వార్తలు

కాంగ్రెసు మెంబర్లు.

1938 సంవత్సరమునకు గాను దర్శి తాలూకా కాంగ్రెసు సంఘమువారు 1800 మందిని కాంగ్రెసు మెంబర్లుగా చేర్పించినారు- ఈ విషయంలో తాలూకా సంఘమువారికి సహాయము చేసిన వారికి ధన్యవాదములు- జిల్లాలోని 18 తాలూకాలలో యీ తాలూకాకు మూడవ స్థానము వచ్చినది-

పొట్లపాడు గ్రామసంఘం.

పొట్లపాడు గ్రామంలో 100 మంది కాంగ్రెసు సభ్యులుగా చేరినారు- ఈ నూరుమందిచే 30—10—38 దిన సమావేశమై మ॥రా॥శ్రీ వ, సు, రామిరెడ్డి తరఫు మసలారెడ్డిగారిని ప్రెసిడెంటుగాను మ॥రా॥శ్రీ కురుమెళ్ల వెంకయ్యగారిని కార్యదర్శిగాను ఎన్నుకొనిరి- ఇంతవరకున్న రెండు పార్టీలవారు కాంగ్రెసు ఆదేశానుసారం రాజీపడిన మిక్కిలి గౌరవప్రదంగా యుండి గ్రామం మిక్కిలి అభివృద్ధి గాంచును-

వెంకటగిరి జవానుల సమ్మె.

పాతకమూరులో యుండు వెంకటగిరి వారి తాలూకా జవానులు, అక్రమంగా వారిజీతాలను పిరస్థాదారు యిరగ్గోసినాడని కడుపు మండి ముప్పయిమంది రాజీనామా దాఖలుచేసి సమ్మెకట్టినారు. 4 రోజులనుండి సమ్మె జయప్రదంగా జరుగుచున్నది. పాటిత పేష్కారు మధ్యవర్తి రాజీలు మాట్లాడుచున్నారు. స్వతంత్రబుద్ధిగలిగి గౌరవముపై దృష్టిగల జవానులు హీనమైన రాజీ షరతుల కొప్పుకొనరని వదంతిగలదు.

పాతకమూరు చెర్వు.

చెర్వుకు గండిపడినపుడు రాజాగారి పేష్కారు తహశీలు దగయిరాలు ఉపేక్షచేసినందున నీరంతా వృథాగా వీటిపాలైపోయినది. 8 రోజులనాడు చెర్వు యెండిపోయినది. 2 నెలలకుగాని పైరు కోతకురాదు. మిక్కిలిఖర్చుపెట్టుకొని అనేకులు రైతులు బీదలు అల్లాడిపోతున్నారు. ఈఅవస్థకు మోక్షమెప్పుడో.

కాంగ్రెసువాలా.

కాంగ్రెసుకు అఖండ విజయము.

ప. గోదావరి బోర్డు

పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు 48 స్థానములలో 38 స్థానములు కాంగ్రెసుకు లభించినవి. ఏలూరు, నరసాపురం, చింతలపూడి, భీమవరం, తాలూకాలలో అన్ని సీట్లున్నూ, తాడేపల్లిగూడెం తాలూకాలో 2, తణుకు తాలూకాలో 3, కొవ్వూరు తాలూకాలో 1 కాంగ్రెసువారికి లభించినవి. 7 గురు మాత్రమే పాత జిల్లాబోర్డు మెంబర్లు. మిగిలినవారందరును క్రొత్తవారు.

* * *

కర్నూలు బోర్డు

మొత్తం 62 స్థానములలో 27 పోటీలేకను, 15 ఎన్నికలలోను కాంగ్రెసుకు లభించినవి.

చిత్తూరు జిల్లాలో భీకర క్షామ సూచనలు.

—X—

కె. వరదాచారి ఎం. ఎల్. ఏ. గారి సలహాలు

అతివృష్టి వలన నీటు నటు సంచరించుటకు వీలుకాకుండవలసిన యీ దినములలో గడచిన 1 నెల దినములనుంచి ఋతు విపరీత ధర్మములేర్పడి పగటిపూట నత్యంత ఎండవేడిమియు, రాత్రి కాలమున నత్యధిక మంచుబావియున్ను సంభవించినది. ఆకసంబున మేఘము లెచ్చటనున్ను గన్పట్టక లీనమయినవి అచ్చటచ్చట శీత జ్వరములచే జిక్కబడి ప్రజలు కష్టపడు చున్నారు రైతు సముదాయమున కన్నివిధముల దోర్పును. పుంజపైర్లు విశేషముగ వేరుశెనగచెట్లు మలమల మాడిపోయినవి. మిట్టభూములలోని నంజపైర్లు బొత్తిగ కంటికగపడుటలేదు. బావుల నీటి యాధారమున కొంచెము జీవకళతో నుండు నంజపైర్లన్నియు వ్యాధి గ్రస్థములై, తెల్ల బారి నశించి పోవుచున్నవి. పుత్తూరు తిరుత్తణి చంద్రగిరి, కాళహస్తి తాలూకాలలో "కఱవు" అను శబ్దమెచ్చటనున్ను ఘోషించుచున్నది. మిగిలిన తాలూకాలలో నున్న క్షామభయము కొంత వరకేర్పడినది. జిల్లాలో నన్ని ప్రదేశములయందును జనులు కుయ్యో మొఱ్ఱో, వాన దేవుడాయని యార్తధ్వనితో విలపించుచున్నారు.

ఇకమీదనైనను, శీఘ్రకాలములో కొంత వర్షముపడిన కొంచెము మేలు గల్గును.

వరదాచారిగారి అభిప్రాయం.

చిత్తూరుజిల్లాలో క్షామమేర్పడవచ్చునను వ్యాపించిన భయముగురించి శ్రీ వరదాచారిగారు ఈక్రింది అభిప్రాయము తెలిపిరి:—

కాళహస్తి తాలూకాలో నేను విశేషముగ సంచారముజేసి యిప్పుడె తిరిగి వచ్చితిని. తూర్పు టుత్తరపువానలు బొత్తిగ లేవందున చిత్తూరుజిల్లాలో విశేషముగ భయంకరమైన స్థితి యేర్పడినది నంజ, పుంజపైరులన్నియు 100 కి 99 భాగములు వరకు నశించిపోయినవి.

కార్వేటినగరము, కాళహస్తి జమీనులలో వానలుకురియు ననునాశతో పెంపబడిన నంజపైర్లన్నియు వాడిపోయినవి. అందులో కాళహస్తి తాలూకాలో బావులనీటి యాధార మెంతమాత్రం లేనందున నచ్చటి రైతు లెవ్వరున్ను అనుభవింపని యిట్టిదురవస్థను నెదుర్కొనవలసివచ్చెను. ఒకప్రక్క అప్పులబాధయు, మరియొకప్రక్క జమీన్దార్ల యొక్క తీవ్రమైన పన్నులబాధయు ఋణములు దొరకకపోవుటయే మరియొక ప్రక్కనున్న అచ్చటి వ్యవసాయదార్ల దుస్థితికి కారణములైనవి.

కాళహస్తి తాలూకాలో కొన్నిచోట్లయందు త్రాగుటకుకూడ నీరులేకపోవచ్చునని తోచుచున్నది.

పై తాలూకాలో పెక్కు గ్రామములయందనేక రైతులు 1347 ఫసలీకి పన్నుల చెల్లించి, ఋణనివారణ చట్టంవలన నేర్పడిన లాభమును పొందుటకు సాధ్యముగాక కష్టపడుచున్నారు.

భూస్వాములు పన్నుల వసూలుచేయుటకు నిర్బంధపద్ధతుల నవలంబించునట్లు భయపరచుచున్నారు.

అచ్చటి బీదరైతులు నిస్సహాయులైయుండుటచే వారిముఖములు ఆశాభంగము నెంతయు చూపించుచున్నవి.

మరియు నచ్చటి కార్మికులకు పైకారణములవల్ల కూలీలు దొరకకపోవుటచే నాయాపూట అన్నమునకే కష్టమేర్పడినది.

ప్రస్తుత పరిస్థితులలోను, రానున్నవానిలోను ప్రభుత్వంవారేమి చేయగలరు? చిత్తూరుజిల్లాలో కొంతభాగమును క్షామప్రదేశముగ గవర్నమెంట్ వారికి ప్రకటింప సాధ్యమగునో కాదోయని నేను శంకించుచున్నాను. ఈ విషయమై జిల్లాలోని ఉద్యోగస్థులయొక్క అభిప్రాయ మెట్టిదో తెలియదు. అయితే గవర్నమెంట్ వారికి యిచ్చటిపరిస్థితులను మార్చుటకు పెక్కుమార్గములున్నవి.

కొన్ని సూచనలు

అందులకై యీ క్రింది యంశములను నేను సూచించుచున్నాను.

1. కాళహస్థితాలూకాలో చాలకాలముగ నుపేక్షచేయబడిన నేదో యొక ముఖ్యమైన రోడ్డును బాగుపరచుటకు చిత్తూరు జిల్లాబోర్డువారు 50000, రూపాయలు ప్రభుత్వమువారిని అప్పుగనడిగినట్లు తెలియుచున్నది. ఈరోడ్డు కాళహస్థి తాలూకానుంచి నాగలాపురము మీద మదరాసుకు బోవుచున్నది. దీనిని బాగుచేసినయెడల రెండువందల గ్రామములకు మిక్కిలి యుపకారముగనుండును.

2. పై తాలూకాలో నొక గ్రామము నుంచి మరియొక గ్రామమునకు రహదారులు లేనందున జిల్లాబోర్డువారు సదరు తాలూకాలనుంచి వచ్చు రోడ్డులన్ను నీతాలూకాలో రోడ్లనుబాగుచేయుటకే యుపయోగించి యాపనులను లాభము పొందు కంట్రాక్టర్లు మూలముగకాక, బోర్డువారే జరిపించిన బాగుండును.

3. జమీన్దారీ ప్రదేశములలో భూమి తనఖాబ్యాంకులను నేర్పాటుచేయుట కంగీకరించిన గవర్నమెంటువారు యీకాళహస్థి, కార్వేటినగరం జమీన్దారీలలో నచిరకాలములో స్థాపించుటకుత్తరువునిచ్చిన నచ్చటి రైతుల దురవస్థ కొంతవరకు తగ్గును.

4. జిల్లాకలెక్టరువారు, మద్రాసు గవర్నమెంటువారును సూచించి జిల్లాలో క్షామపూరితమైన ప్రదేశములలో నివశించు చిన్న వ్యవసాయ దారులకు, ముఖ్యముగ కాళహస్తిలోని వార్లకు తాత్కాలిక అప్పులనిచ్చిన నీరైతుల దుస్థితి చాలవరకు బోవును.

5. అనేక జమీన్దారీలలోని రైతుల కీలాటి అసాధారణపరిస్థితు లేర్పడినందున 1347 ఫసలీ పన్నునుగూడ కట్టుటకు సాధ్యముకాకపోయినందున గవర్నమెంటువారట్టి పన్నును 1939 సెప్టెంబరులో కట్టునట్లును, లేక మరికొంతకాల వ్యవధినిన్ని నిచ్చునట్లున్ను వ్యవసాయదారుల ఋణనివారణ చట్టమును మార్చిన బాగుగానుండును.

కావున, జిల్లాబోర్డున్ను గవర్మెంటువారును కలిసి యీలాటి సహాయముననియ్యనంతట జిల్లాలోనంతట, ముఖ్యముగా కాళహస్తి తాలూకాలో నసంతృప్తియు, నితర కష్టములున్ను నేర్పడును.

—

చేలకాలది
కృషి బాల్టీ సుఖి
వ్యాధులు కుదిర్చిన దేవరు?
జి. రెడ్డి. అండ్ కో
రవ్వపల్లి
గోపాలపురం, తూర్పుగోదావరి
ప్రాప్రయిటరు. జి. వి. రెడ్డి

సింహపురి ఫ్రెండ్సు నాటకం
చెన్నూరు సహాయార్థం
చిత్రనళీయం - 21_11-38

పాత్రధారులు
నల_బాహుక ... కామరాజుగడ్డ
సుదేవ ... పాకాల
దమయంతి ... చెన్నూరు
ఎల్లరువచ్చి ప్రోత్సహించండి.
టి. ఆర్. పరమశివం.

2 రత్నములు

మహాత్మునిచే కనిపెట్టబడిన పునర్జన్మము కలిగించు, రెండురత్నములు

పుంసత్వ ఖర్జూరపు కాయలు-అమృతతిలా


నపుంసకత్వమును పోగొట్టి ధాతుపుష్టి వీర్యవృద్ధి దీర్ఘస్ఖలనములవల్ల స్త్రీ పురుషునికి ఆనందము యిచ్చును. నరములకు పటుత్వము కలిగించును. ముసలివారు సహా 20 యేండ్ల బాలురవలె శక్తికలిగియుందురు. 11 రోజులు 22 కాయలున్నా అమృతతిలా 1 సీసా సహా రు 6-0-0 పోస్టుఖర్చు వేరు. నిజమైన శక్తి, పుష్టి, కావలయునన్న 1 తూరి వాడి చూడుడు. మోసముగాదు

రాజవైద్య
H. M. కమాలుదీన్,
కార్వేటినగరం (చిత్తూరు జిల్లా)

యూనాని వైద్యసారము
(తెలుగు)

నాడిపరీక్ష, వ్యాధులపేర్లు, వాటి గుణములకు చికిత్సలు ధాతుపుష్టి, క్షయ, పుట్టుకనపుంసకత్వము, యిటువంటి కఠిన వ్యాధులకు నమ్మకమైన చికిత్సలు వ్రాయబడియున్నవి. సుమారు 400 పేజీలు బైండుచేసియుండు కాపీ 1-కి 2/8/- పోస్టుఖర్చులు 0-7-0 కలియువారు.
రాజవైద్య H. M. కమాలుద్దీన్,
కార్వేటినగరం (చిత్తూరుజిల్లా)

స్వర్ణ రజత ఆభరణములకు



నమ్మకమైన వర్తకులు.

రజత గృహోపకరణములకు

* అశరీర వాక్యాలు *

బొబ్బిలి రాజాగారికి,

మద్రాసు

జస్టిస్‌పార్టీ మాజీనచివోత్తమా—

నాయకోత్తమా?

కాకిబంగారంలో యెంత బంగారముందో మీ పార్టీలో అంతే న్యాయముంది. అదంతా యెందుకులేకాని యిన్నాళ్లు జస్టిసుపార్టీని అంటుగట్టుకొని ప్రభుత్వానికి అండగా నిలిచిన మీరు హఠాత్తుగా మద్రాసు మెయిలుకు జస్టిసుపార్టీకి రాజీనామా యిచ్చినట్లు స్టేటుమెంటు దాఖలు చేయడంలో అతిరహస్య కారణం ఏమిటి?

గత ఎన్నికల్లో జస్టిసు కాగడా ఆరిపోవడమా? లేక ఏదైనా ఫెడరేషను వస్తుంద నిగాలిసోకి వున్న పలుకుబడి పోతుందని భయపడ్డారా?

కాని రాజీనామాయిస్తూ "వెనుకబడిన జాతిసంఘాల అభివృద్ధికి, దేశాభ్యుదయానికి పాటుపడడానికి సేవచేయడానికి నేను జస్టిసుపార్టీనుంచి నిష్క్రమిస్తున్నానన్నారు. అంతటితో అసలు మీజస్టిసుపార్టీ నాటకంలో మీప్రముఖపాత్ర అయిపోయింది. పాపం.

* * *

కాని మీప్రకటనవలన తేలుతూన్నదేమిటంటే ఇంతకుముందు మీరుగాని మీపార్టీగాని దేశానికి నిమ్నజాతులకు పాటుపడినట్లు మీరు వొప్పుకొని వక్కాణించునట్టు అయింది. అది కాంగ్రెసు మహత్యం. సత్యాగ్రహదివ్యశక్తి. దివ్యవాణి ఆలాపలికించింది.

ఇంకొకటి. ఇకమీదట అధ్యక్షస్థానానికికూడా పోటీ చేయనన్నారు. సంతోషం. మొగుడు చచ్చినా కొందరి ముండలకు బుద్ధిరాదు.

* * *

అయితే మీరు రాజీనామా ఇచ్చినా లక్షణాలు పోయాయా?

ఈసారి మీఅధ్యక్షస్థానం అరవవారికి దక్కుతుందా ఏమిటి కొంపదీసి.

అయితే ఆంధ్రరాష్ట్రానికి ఒకతీరని దెబ్బ.

కానిదీనికి వెంకటగిరి రాజాగారేమంటారు?

లేకపోతే గుమ్మిడదల సుబ్బారావుగారు ఏమంటారు?

కాని జస్టీసుమాత్ర గొడ్డుపోవలేదే? పాత్రో, రెడ్డి, పిఠాపురరాజాగార్లున్నారుగా.

పిఠాపురం రాజాగారు బొబ్బిలి హయాం పోయాక నేనుజస్టీసులో వుంటానన్నారటగా.

కాని పదిలక్షలు ఖర్చుచేసిన పీపుల్సు పార్టీని వదలుతాడా?

వదలినా తాపీ ధర్మారావు గారి పుణ్యమా అంటూ 'జనవాణీ'సి దక్కించుకున్నారు జననాయకమ్ పీపిల్సు పోయినా! కిం కర్తవ్యం ఎమిటి?

కాని బొబ్బిలిరాజాగారు ప్రజాసేవచేయాలని ఆసించినందుకు ధన్యవాదాలు. జస్టిసుపార్టీనుంచి విరమించినందుకు డబ్బుయెంతో మిగిలించుకున్నందుకు అనభిందనాలు.

యిక సెలవు.

ఇట్లు,

"త రా జు"

వెంకటగిరి తాలూకా ఎయిడెడ్ పాఠశాలల టీచరు, మేనేజర్ల సంఘము.

పై సంఘము యొక్క సాధారణ సభ తే 5-11-38 దిని వెంకటగిరి ఓ. యి. యల్. యం పాఠశాల ప్రధానోపాధ్యాయులగు జే. నాగవికేశంగాగారి అధ్యక్షతవలన వెంకటగిరి నదీతీర బాలికా పాఠశాలయందు సమావేశమాయెను.

ఇందలి ప్రతిసభ్యుడును సంఘకర్చులకొరకు తలావొక పావులా సభ్యత్వరుసుము చెల్లించవలెననియు ఈసంఘమును త్వరలో జిల్లాసంఘముతో కలుపవలెననియు తీర్మానింపబడెను. మరియు నీ సంఘమునకు జే. కామేశ్వరరావుగారు, అధ్యక్షులుగను, బి. వి. సుబ్బరావుగారు కార్యదర్శిగను, యం. వెంకటప్పగారు కోశాధిపతిగను ఎన్నుకొనబడిరి.

జి. కామేశ్వరరావు,

అధ్యక్షులు.

ఆంధ్రనాటక కళాపరిషత్తు.

అష్టమ సమావేశము నెల్లూరునందు జరుపుట కేర్పాట్లు

అష్టమ ఆంధ్రనాటక కళాపరిషత్సమావేశమును యీ సంవత్సరం నెల్లూరు పురమున జరుపగలందులకై (18-11-38) నెల్లూరు టవున్ హాలులో సభ జరిపిరి.

శ్రీయుత అష్టకాల పట్టాభిరామయ్య, అడ్వకేటుగారు సభ కధ్యక్షత వహించిరి.

ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యదర్శులలో నొకరగు శ్రీయుత కొత్తపల్లి లక్ష్మయ్యగారు ప్రత్యేకముగా ఇందులకై నెల్లూరుకు వచ్చియుండిరి. నెల్లూరు పురమున యీపరిషత్సమావేశమును జరుపవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ లక్ష్మయ్యగారు సభవారితో సంప్రదించిరి. కొంత సమాలోచన జరిగిన పిమ్మట ఆంధ్రనాటక కళాపరిషత్తున కధ్యక్షులైన శ్రీయుత, కూనములూరు వెంకటశివరామయ్యగారు యీదిగువ తీర్మానముల నుపపాదించిరి ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

1. ఆంధ్రనాటక కళాపరిషత్తుయొక్క అష్టమ సమావేశము రాగల డిశంబరు నెల 25 26, 27, తేదీలలో నెల్లూరులో జరుపుటకు తీర్మానించిరి.

2. ఈదిగువ నుదహరించిన వారిని ఆహ్వాన సంఘ కార్యనిర్వాహక వర్గముగను ఎన్నుకొనిరి.

అధ్యక్షులు:- శ్రీయుత బెజవాడ

రామచంద్రారెడ్డిగారు,

బి. ఎ., ఎం. బి. యి.

ఉపాధ్యక్షులు:-

1. శ్రీయుత రేబాల పట్టాభిరామిరెడ్డి, జమీందారుగారు, (కోశాధికారి)
2. శ్రీయుత కొత్తపల్లి లక్ష్మయ్యగారు.

కార్యదర్శులు:-

1. శ్రీయుత టి. ఆర్. పరమశివంగారు, అడ్వకేటు
2. ,, పి. వి. కృష్ణయ్యగారు ,,
3. ,, ఎం. ఆదిశేషారెడ్డిగారు ,,
4. ,, వి. వెంకటరమణారెడ్డిగారు ,,
5. ,, ఎస్. సుబ్బరాయుడుగారు ,,
6. ,, పై. వి. సుబ్రహ్మణ్యంగారు ,,

3. ఆహ్వానసంఘ సభ్యత్వ రుసుము రు 5 లుగాను ప్రత్యేక సభ్యత్వ రుసుము రు 10 లుగాను నిర్ణయించుచున్నారు: ఆహ్వాన సంఘమునందు సభ్యులుగా చేరువారందరికిని, పరిషత్సమావేశము జరుగుకాలమందు పరిషత్తుయందు ప్రదర్శింపబడెడి నాటకములకు ఉచితముగా ప్రవేశము కల్పింపబడును.

ప్రతినిధులుగా వచ్చు మండలిగాములందరును రు 1-8-0 లు ప్రతినిధి రుసుము చెల్లింపవలెను.

నెల్లూరుజిల్లాకు చెందిన కళాభిమానులందర్ను ఆహ్వాన సంఘమునందు సభ్యులుగానుండ వచ్చును. కాబట్టి సభ్యులుగాగోరువారు యీ నవంబరు మాసాంతము లోపలనే సభ్యత్వ రుసుముతో సహా తమ దరఖాస్తులను ఆహ్వానసంఘ కార్యదర్శిగారికి పంపవలెను.

పరిషత్సభలకు ప్రతినిధులుగా వచ్చెడివారలు డిశంబరు తే 20 దీకి ముందుగా కార్యదర్శులకు తెలియజేయు పక్షమున వారికి 8 దినములకును బసలు, భోజనం వగైరా సౌకర్యములు ఆహ్వాన సంఘమువారే కావింతురు.

పరిషత్సభ్యత్వపు రుసుము రు 2-0-0 లుగా నిర్ణయింపబడినది వారికి మాత్రమే సభ్యుల సమావేశమునందు వోటింగు అధికారముకలదు

4. మైసూరు కాలేజి పండితులగు శ్రీయుత రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు పరిషత్సభలకు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

కళాభిమానులును, మద్రాసు గవర్నమెంటు స్థానిక సంస్థల మంత్రులునగు గౌరవనీయులైన మహారాజ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిచే పరిషత్సభల ప్రారంభోత్సవము జరిపించుటకు ఏకగ్రీవముగా తీర్మానించబడెను.

5: నెల్లూరు పురమునందు యీ పరిషత్తు జరుపుటకుగాను విరాళముల నొసంగువారికి యీ సభవారు వందనము లర్పించుచున్నారు. నాటక కళాభిమానులెల్లరును, తమకీటి మహాసభ జయప్రదముగా జరుగుటకు తోడ్పడ ప్రార్థితులు. ఆంధ్రదేశమునందలి తదితర నటులును నాటక సమాజములవారును తమ సహకార మొసంగగలందులకు ప్రార్థింపబడుచున్నారు.

నాటకాలకు దరకాస్తులు

కార్యక్రమము 8 దినములలో ముగియును కాబట్టి 8 నాటకములును, 8 చిన్న నాటకములు (ప్రహసనములు) మాత్రమే ప్రదర్శించుటకు అవకాశముండును.

కాబట్టి పరిషత్తు కార్యక్రమమునందు పాల్గొనదలచు నాటక సమాజములవారు తాము ప్రదర్శింపదలచిన నాటకముయొక్క పూర్తి వివరములు, అందుపాల్గొను నటీనటుల సంఖ్యయు, వారికి ప్రయాణాధికములకగు నవసరవ్యయమును మున్నగు అన్నివిషయములను వివరముగా తెలుపుచు తమదరఖాస్తులను యీనెలాఖరులోపుగా అందునట్లు పరిషత్తు కార్యదర్శికేర నెల్లూరుకు పంపవలెను.

దరఖాస్తులన్నియు పరిశీలించి పరిషత్తు కార్య సంఘమువారు సమావేశమై: కార్యక్రమమును స్థిరపరచి డిశంబరు 15 తేదిలోగా ప్రచురించెదరు.

ముందుగా నెన్నుకొనబడిన సమాజములవారి యొక్క ప్రయాణపుఖర్చులు పరిషత్తువారే భరించెదరు.

నాటకములు క్రొత్తవిగా యుండవలెను

టి. ఆర్. పరమశివం,

ప్రధాన కార్యదర్శి.

పైల్‌సాల్ ఔషధము క్యూరాల్ లేబొరేటరి.

(రిజిష్టర్డు)

బెంగుళూరు సిటివారి అసిస్టెన్సీ తయారుచేయబడినది.

పైల్‌సాల్.

KUREALL LABORATORY PILESOL BANGALORE CITY

మూల వ్యాధులకు శస్త్రము లేకనే పూర్తిగా నయము చేయుటకు ప్రసిద్ధ డాక్టర్లవలన ఆస్పత్రులలో మెప్పుబడసి వాడబడుచున్నది. బ్రిటిషు గూడ. గొప్ప గొప్ప డాక్టరులవలన ఆస్పత్రులలో మెప్పుబడసి వాడబడుచున్నది. ప్రపంచ మంతటను రిజిష్టరు చేయబడిన గవర్నమెంటు వారి వలన హిందూదేశములోను. ప్రపంచ మంతటను రిజిష్టరు చేయబడిన ఔషధము. పైల్‌సాల్. విలువగల పైల్సు ఔషధము. ఇది లోపల బెలుపల, మూల కయినను, రక్తము, చీముపడుట, ఎంత ఎక్కువ ఎక్కువ బాధలను వెంటనే కుదుర్చును.

పైల్‌సాల్ మందు చల్లగా వుండును, ఆసనమందు మంట, అతిసార రక్తస్రావములు, మందువుంటే వలనే నైతే పోవును. ఆసన మందు జిల, మంటలను వెంటనే ఆపును. పైల్‌సాల్: సుఖ విరేచనము కలుగజేయును ఉపయోగించు విధానము ఔషధములతో పంపబడును.

అనేక యోగ్యతాపత్రములు గలవు

కలయువారు దిగువవిలాసమునకు వ్రాయుడు:—

ది. మెడికల్ హాల్. - గుంటూరు.

నేను- మా అమ్మ:

ఆంధ్రమాత- విషాదము

కోట పెద్దకృష్ణయ్య,
(వావిళ్ల)

నేను:—

కన్నీటి- ధారలా
కార్చెదేటి- తల్లీ!
కష్టాలు- ఏమైన
కల్గెనా- మరతల్లీ!
ఎన్నడూ నీమోము
చిన్నబో- వదుగదా!
అన్నదమ్ములు- మేము
ఎన్నడైనను- నీదు
ఆజ్ఞలను- జేయంగ
అలసిం- రామా!
అపచార- మేమైన
ఆచరిం- చామా!
అలసింపక- చెప్పు
అమ్మనా- తోడ!
ఏలయీ- రీతిగా
జాలిమా- పెదవో!
కన్నతల్లిని- నిన్ను
కష్టపెట్టే- దెవరో!
కరుణించి- చెప్పవే
కట్టుదిట్టము- జేతు
చింతింపగానేల- తల్లీ!
చిన్న- బోనేలనే- కల్పవల్లీ!

మా అమ్మ:—

మాయమా- కష్టాలు
మాకిప్పుడే- కాదు
"ఇన్నాళ్ల- మన్నారు
రెండ్లక్రిందట- మీరు
యాంగ్లమ్మ- యమసట్టి
యాతనను- గొనితెచ్చి
నాతోడ- యేసాదు
యతికించి- నారో!
నన్నామెతో- జేర్చి
మిన్నకు- న్నారో!
నన్నామెనం గల్పి
నవలలా- వ్రాశారో"
ఆనాడె- కష్టాలు
మాకబ్బి- నాయి.

***

అంతంతకూ- జేను
అచింత- తోడనే
కుల్లిమాలా- చంద
మల్లిమా- రిపుడు.
నాకడుపు- నకొట్టి
నాయునకత్వము- బట్టి.
మరలయిపు- డింకొక్క
సవతినీ- గొనివచ్చి
నాతోడ- సంధించి
నగలాము- చున్నారు!

***

నన్నింతులక- గుడుప
నాణ్యమున- కొన్నారు!
నాబిడ్డ- లందరిని
నాకంకి- రానీరు!
యుతరభాషల- సేగి
సకరుని- చాలేరు!

***

నాబిడ్డ- శ్రీకృష్ణ
రాయలని- ఎరుగరా!
ఆస్థానమా- నందు
అష్టకవులను- జేర్చి
అలరార- నాకీర
వలవరచు- గొంటిరా!
నాకొడుకు- పోతన్న
నాకొరకు- యెంతెంత,
పలకి- దారిద్ర్యాన
నన్ను- కీర్తించారో!
నాచిన్న- బిడ్డలు
నాచెలా- పోయినా
తిక్కనా- తిమ్మనా
శ్రీనాథ- కవులనా!
నామరుమ- రాజైన,
మోహానా- గెరగరా!
నాపుత్రి- కవయిత్రి
మొల్లమ్మ- నెరుగరా!
మొన్నమొన్నటి- దాక
నన్ను- కీర్తించిరా
దీపతతికల- దారి
కేతోద్ధా- రకుని
నామద్దు- కొమరుని
నాకేశు- నెరుగరా!
వారలుండిన- నన్ను
ఏరీతి- గాతురో!
యితర- రాష్ట్రములందు
ఎన్నెన్ని- భాషలు
ఉన్నవో- ఒకసారి
కన్నెత్తి- గాంచరా!
యింత మా- త్రానికే
రేలమీ- కిల్లము,
ఆంధ్రమా- మాతల్లి
ఆంధ్రరాష్ట్రము- మాది
అనిబింక-ములు పల్కి
అల్లరులు- జేసేరు!

***

ఆశ ఒకరిని- మాడ
అనాథను- బోకరిది
అన్నట్లు- నీ- మీరు
ఆదరించగ- రార!
కన్నతల్లిని- గాన!
చిన్నబోన- ల్లార!

నేను:—

అమ్మరో- నీకంటు
నశ్రువుల- రాల్చకే!
నీబిడ్డ- లిందరము
నీకు- సాయముగామా!
అధికార- మైనట్టి
ఆపెద్ద- దొరలతో
"అతిసాహ- సుండంటు
ఆయరవ- రాజాలో
ఆపుణ్య- మూర్తినే
యుద్ధిం- చెదము మేము
"సవతిపోరూ- శేక
సవరింతు- మోయమ్మ!
శోకంబు- విడనాడి
కోల్భిల్లు- మోయమ్మ!
పదునాలు- కళలతో
భాసిల్లు- మోయమ్మ!
ఓపికతో- బూనవే
ఓ మా తెలుగు- తల్లీ!"

వేడికోలు

—చండ్యవట్ల రామారావు.

గండుమీసాలగల చెలమలోనచేలు
కోపలుతిరుగుచు కొలూ,
జమీనుదారుల పాలనమందలి
రైతుల సంకెళ్ళులూ॥

రైతులకృశింపన రాజులలియుందట
విజమేళాయిది పాపా,
రైతులేమిరేయ రాజులకలిమిందుట
వాస్తవమాయిది పాపా॥

రక్తమాంసముల రైతెకర్ణులకు
జొమికలనులుర్లమూ జేడా,
ప్రస్తైయు భ్రపమూ రాజార్పణమను
సజ్జనులకెమా జేడా॥

కలతచేలు దివాణపురైతులు
తీర్చుకున్నారు దివాలా,
చెరపులు, చేలు వరమ్ములు జొగక
గొడ్డువోయినవి చాలా॥

కొంపాగోడును గొడ్డుగోడలును
పిల్లాకెల్లలు తండ్రీ,
కళాకాంతిలేవాడు మెనుంగని
దౌర్భాగ్యులమా తండ్రీ॥

పంటలు పోయినా పన్నుమానవను
పద్ధతి మానవదయ్యా,
జీవితకాలము జరుకట్టించిన
బాకీ రద్దవదయ్యా.

నాలేలిలోపల నన్నవరకే
నాట్యములాగసే ప్రభువా,
జమీలోని దారిద్ర్యధ్వానిని
తాండవమరయుల ప్రభువా.

తిలుప్రులుమానిన నాములలో పుర
మూరేగటి మారాజా,
వీధులలో నడయాడు పీనుగుల
జాడలేల మారాజా.

రైతుల ఎముకలు కరిగియుపోసిన
రూపాయిలు మారాజా,
కాల్వలు గట్టుదు నావిలాసముల
కై, నిరతము మారాజా.

బంధుల మహోద్యోగుల కింకరులను
ఉపేక్షేదవా రాజా,
మగువలమానము మగల ప్రాణముల
కేటాడుదువా రాజా.

దొడ్డిని బెట్టిన గొడ్డులమందల
కోటుపాటు సాపాటులపై
ఇల్లెగదా స్వాతంత్ర్యమరయూమా
కిల్లువొత్తు పెళ్లాములపై.

మోసగాడు.

గూడూరు 7 తేది.

ఇతనికి వయస్సు 45 ఉంటుంది. చామనిచాయ, దీర్ఘకాయుడు, తల కొంచెం నరిసిఉంది, చిన్న పిలక, మీసాలు లేవు.

ఇతను కృష్ణజిల్లా గుడివాడ తాలూకా మలినపూడిలనే పేరు మనిల శివరామయ్య అని, నరాన్వేషణమతో యీపూరువచ్చినట్లు నటించి ఒకవరుణ్ణి వెంటబెట్టుకొని నెల్లూరువరకు పోగా ఆవరుడు కనుక్కొని కోవూరువరకు ఆ వ్యక్తిని దబ్బునిమతో లాక్కపోయి అక్కడ పదిమందిలో బైటబెట్టగా తిన్నగా జారుకున్నాడు.

ఇతను యీవిధంగానే మరి కొన్ని చోట్లగూడ మోసగించాడట! పెండ్లి పిచ్చితో యితర్లు మోసపోకుందురు గాక.

— జి. కె. చంగయ్య.

కోడూరు పాఠశాల

విద్యార్థి పోషకవర్గ సమావేశ ప్రారంభము.

కోడూరు మిక్సెడ్ పాఠశాల విద్యార్థి పోషక వర్గ సమావేశం తే 9 ది 8 గంటలకు కామిరెడ్డి వెంకటరెడ్డిగారి అధ్యక్షత క్రింద జరిగినది. 65 పాఠశాల విద్యార్థులు, ఇతరులు 15 మంది, విద్యార్థి పోషకులు 78 మంది హాజరైరి.

అధ్యక్షులు పోషకవర్గ సమావేశోద్దేశముల గూర్చి వుపన్యసించిరి. ఉపాధ్యాయుల పాఠశాల పరిస్థితులు వివరించిరి.

సంఘముయొక్క పాలకవర్గ సమావేశం జరిగింది. రాబోవుసమావేశం తే 30-11-38 ది జరుప నిశ్చయించిరి.

—చిలకపాటి సుబ్రహ్మణ్యం.

పెరాలిసిస్ క్యూర్

ప డిపోయినకాళ్లు చేతులను బాగుపర్చును.
క్ష యించిన అవయవములను చక్కజేయును.
వా తమునెల్ల ధ్వంసమొనర్చును.
త క్షణమే గుణమునిచ్చును.
ము ఖ్యమైన మందని వేనోళ్ల చాటినది.
న యమగుటకు వెుట్టి సందియము లేదు.
కు కరని జబ్బులను నశింపను కుదుర్చును.

వారంమందు వెల రు 5-0-0 లు.

డాక్టరు. బొమ్మా కేశవులు,
పక్షవాత స్పెషలిస్టు సంతపేట, నెల్లూరు.



బెర్లిన్ నగరంలో ఉన్న ఒక గాబరుములో 6 గురు అన్నదమ్ములున్నారు. నలుగురు అన్నదమ్ములు బతుకగా నలుగురు అక్కచెల్లెండ్రను పెండ్లిచేసుకొన్నారు. వాండ్లు అక్కచెల్లెండ్రు నలుగురు మాత్రమే కావడంవల్ల ఈ 6 గురు అన్నదమ్ముల్లో ఆఖరువాడు సన్యాసం పుచ్చుకొన్నాడు

* * *

జాంజిబారు ద్వీపంలో ఆడవారికి పనులు చాలా తక్కువగా వుంటవి. అక్కడ మగవాండ్లు పిల్లలను ఉయ్యాలలో పండుకోబెట్టి జోలపాడడం, బిడ్డలకు నీళ్లుపొయ్యడం, ఇంకా ఎన్నో మగతా యింటిపనులు చేస్తూవుంటారు. అక్కడి ఆడవారికి ఆస్వీకం స్వర్గంలో గాక మరేమిటి.

* * *

మొసళ్లుకూడా పైకెగురుతున్నవి. మొన్న విక్టోరియా సరస్సులో తొమ్మిదడుగుల పొడుగుగల ఒక మొసలి నీటి మట్టానికి నాలుగడుగులపైకి ఎగరడం ఒక వైమానికుడు చూశాడు. విమానం చూడడంతోటే దానికి రెక్కలు వచ్చినవేమో!

* * *

ఐలియమువార్డు అతని భార్య వివాహవిచ్ఛేదం చేసుకోడానికి నిశ్చయించారు. అన్నివస్తువులు సరిగా పంచుకొన్నారుగాని పెంపుడు కుక్క దగ్గర తగాదా వచ్చింది. ఈకేసు జడ్జిదాకా వెళ్లింది. వారానికి ఆరురోజులు ఆకుక్క ఐలియము భార్యవద్ద ఉండేటట్లు ఆదివారంనాడు మాత్రం ఐలియంవద్ద ఉండేటట్లు ఆజడ్జి తీర్పు చెప్పాడట.

* * *

మలయాలో ఒక హిందువుని మీసం పొడుగు 64 అంగుళాలు, ఇంతపొడుగైన మీసం ప్రపంచంలో ఇంకెవరికీ లేదు. ఆమీసం యింకా పెరుగుతున్నదట. మీసం దానంతట అది పెరుగుతున్నదో లేక అతను మందేమైన వాడుతున్నాడో!

* * *

కెన్యాలో ఒక ఏనుగు దంతం పొడుగు 10 అడుగులు. ఇంతవరకు ఆఫ్రికాలో మరేఇతర ఏనుగు దంతం ఇంత పొడవులేదు. దీని బరువు 190 పౌనులట. ఇంక ఆఏనుగు ఆకారం ఎలా ఉండేదో!

* * *

పంజాబ్‌లోని క్యోంధాల్ సంస్థానంలో నివ్వి ఆనందకిశోర్ అనే చిత్రకారుడు ఒకపోస్టుకార్డుమీద 500 పంక్తులు వ్రాశాడట. ఈ పంక్తులన్నిటిలో మొత్తం 679000 అక్షరాలున్నవి. ఈమధ్యనే ఇతను యంత్రసహాయమేమీ లేకుండానే, పోస్టుకార్డుమీద టాగూరు మహాకవి గీతాంజలిని, ఈట్స్‌ దొరయొక్క ఉపోద్ఘాతంతో సహా వ్రాశాడట.

* * *

దీర్ఘనిద్రయంటే మనవాండ్లు చెవి కోసుకుంటారు. న్యూయార్కులో [illegible] 18 యేండ్ల అమ్మాయి ఏడు నెలలు [illegible] నిద్రపోయింది. తర్వాత [illegible] మాట్లాడింది.

* * *

1901 నుండి 1926 వరకు [illegible] లోని దేశాల సైన్యం మొత్తం 1042[illegible] 25 సంవత్సరాలలో చచ్చిపోయిన సైనికుల సంఖ్య 20085150. ఇంగ్లండులో శతాబ్దాల మాటికి దాదాపు వస్తుంది సైనికులు చచ్చారట. ఈ ఇరవైయవ శతాబ్దంలో మాటికి 89 మంది చచ్చారు. మూడారా నాగరికతాభివృద్ధి ఫలితం.

* * *

మిస్సోరి దేశంలో విలియం అండ్రూస్ అనే కర్తపడ్రోతున్నాడు. అతనిమెడ నాలు ప్రమాదంవల్ల రెండుసార్లు విరిగినప్పటికీ జతను జీవించే ఉన్నాడు. మొదటిసారి విరిగినప్పుడు ఏదో మందుపడితే అది సరిచేసిఉండగాని తలను ప్రక్కలకు త్రిప్పడానికి వీలులేకపోయిందట. దీనికి మళ్లీ చేయడానికి డాక్టర్లకు ధైర్యంచాలలేదు. ఆరేండ్ల తరువాత రెండోసారి విరిగింది అతని మెడ. ఇదివరకు వాడిన మందును మళ్లీవాడితే ఈసారి తలను మామూలుగా ప్రక్కలకు త్రిప్పడానికి వీలయిందట.

* * *

మిల్లరు పట్టణానికి మేయరైన కర్నెల్ పై మనస్సు ప్రజలు తామిచ్చిన వోటుకు చేయుచున్నది శ్రద్ధగా గమనించారని వాదించేటప్పటికి ప్రజలంతా అతనిమాటవిని నవ్వారు. అంతట మేయరు తనమాటయొక్క సత్యాన్ని రుజువుచేయదలచుకొన్నాడు. కొన్నాళ్లకు ఒక కమిటీలో ఒక సీటు ఖాళీకాగా ఈయన బోస్టను కర్టిస్ అనే రిపబ్లికు పార్టీవానిని ఆస్థానానికి నిలబెట్టాడు. 100-కి 81 ఓట్లుచేయుటచే కర్టిస్ గెల్చెను. తరువాత ఎన్నుకొనబడిన ఈ కర్టిస్ మనిషి కాక ఒక కంచరగాడిదని ప్రజలు చివరకు తెలుసుకొన్నారట.

* * *

కొలంబసు అమెరికా ఖండాన్ని కనిపెట్టడానికి బయలుదేరినప్పుడు అతనికి నెలకు జీతం రెండు నావటా. ఓడకెప్టనుకు నెలజీతం 15 షిల్లింగులు, ఒక్కొక్క నావికునికి నెలకు $2\frac{1}{2}$ షిల్లింగులు కూలి. అమెరికా ఖండాన్ని కనిపెట్టడానికి అయినమొత్తం ఖర్చు 415 పవునులట. ఈ మొత్తాన్ని సమకూర్చడానికి స్పానిష్ గవర్నమెంటువారు ప్రత్యేకంగా ఒకబడ్జటును తయారు చేశారట.

* * *

బల్గేరియా దేశంలోని ప్లెన్టో బిట్కా అనేగ్రామంలో అలెగ్జాండరు డిరాక్ తన తండ్రిని 20 ఏండ్ల క్రింద ఖూనీచేస్తే ఇప్పుడు అరెస్టయినాడు. విచారణ జరుగుతున్నదట.

లేడీ డాక్టరు.

చెమ్మారామె అచ్చం మాతర్యాన్ దొరసాని లాగా వన్నెగా తయారై వచ్చింది. బాగానేఉంది గాని పొన్నినో!

తీరన్న జేసం. పటాటోపం బాగుందిగాని పేరయ్యభావ కొంపమునిందిదే.

రెడ్డి కు. చ. తప్పకుండా చప్పగించలివిద్యార్థి లాగా ఉంటాడు మృదుమధురంగా. అబ్బో! పాటకూడనుంది! వహావా!!

రెడ్డి! నీకుమ్మనవ నవనాగరిక ఆదర్శ స్త్రీ విద్యావతుల కిలదబ్బాడోయ్!

లతీఫ్:- జమా-ఖర్చు సరిపోయింది.

'నానాసూనవితాన వాసనల' దళ్కెనిపాట మధురిమంగానే ఉంది. శ్రీనివాసయ్యపుత్రుడు చిన్నపాత్రల రసోత్తమంగా పోషిస్తాడు.

సాంఘిక నాటకం కాబట్టి సహజంగానుంటే యింకా రుచిస్తుంది.

—ప్రేక్షకుడు.

గూడూరులో 5 వేల నల్లమందు పట్టుబడుట.

తే 4 ది మధ్యాహ్నము గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లోనుండి మద్రాసు ఉత్తర హిందూస్థానీవారు (ఒకరుసిక్కు ఒకరు ఆంగ్లోఇండియను ఒకమహమ్మదీయుడు) పడకలో చుట్టబడియున్న సూటుకేసులతో గూడూరులో దిగినారు. వారు వారిసామానులతో మద్రాసుపోవుటకు బస్సులో వచ్చి కూర్చున్నారు. వారిని అనుమానముతో మొన్నంటి వస్తూయుండిన సి. ఐ. డి. వారు వారి మద్రాసుకు బస్సుకదలు లోపుగ పట్టుకొని పడకలోని సూటుకేసును విప్పిచూచిరి.

వారిదగ్గర అర్ధసేరు నల్లమందు కేకులు 104 పట్టుబడినవి వానివెల రూ 5000 లని చెప్పుకొనుచున్నారు. వారు సయాంనుంచి రంగూనుతో వ్యాపారముసాగించే వారట అంటే పాత పందికొక్కులన్నమాట.

గూడూరు విలేఖరి.



తమాషాలు

వెదకడం

ముద్దాయి: నేను ఏం ఎత్తుకపోయానని మీరు అనుమానపడుతున్నారు?

పోలీసు యిన్‌స్పెక్టరు: గుర్రం బండి.

ముద్దాయి: అయితే నన్ను వెదుకండి చెయ్యండి నాకభయంలేదు.

***

వంకాయలు

మాస్టరు: వంకాయలు ఏడు అణాలయితే ఒక మణుగు ఏమి అవుతుంది?

బాలుడు: పుచ్చువంకాయ లవుతవండి.

***

అసాధ్యం.

ఒకడు: ఈలోకంలో అసాధ్యమనేది ఏదీలేదు.

ఇంకొకడు: అయితే నాపెళ్లాం సంగతి నవ్వు ఎరుగవన్నమాట.

***

గుండీలు.

ఉపాధ్యాయుడు: నీ కోటుకు ఎన్ని గుండీలు వున్నాయి.

బాలవిద్యార్థి: అయిదు.

ఉపాధ్యాయుడు: నేను నాలుగు తీసుకుంటే

బాలవిద్యార్థి: మానాన్న కొంతాడుసార్!

***

ముట్టలదుకాణం!

ఒకడు: నీముట్టల దుకాణానికి నిప్పంటుకొన్నదని విన్నాను. అంతా తగలబడి పోయిందా ఏమిటి?

ఇంకొకడు: అగ్నిభాగం కాలిందికాని, ముట్టలు మాత్రం కాలలేదు.

***

కోరిక

భార్య: మీరు చిన్నప్పుడు ఎలాంటి చిన్నకోరికైనా చెల్లిస్తాననేవారు

భర్త: నిజమే. చిన్నకోరికను కోరుతావేమోనని యింతకాలంనుంచీ కనిపెట్టుకు వున్నాను.

***

రైలుకు ఎదురు:

ఒకడు: లక్ష్మయ్య రైల్వే ఇంజనుకు ఎదురుగా పోయాడు విన్నారా?

ఇంకొకడు: అయితే రైలుక్రింద పడ్డాడా?

ఒకడు: లేదు అప్పుడు ఇంజను ముందునుంచి వెనుకకు పోతున్నది.

***

పోలీసులు-

ముద్దాయి: నామీద చాలమంది కాచుకొని వున్నారు. వాళ్లేవట్ల దయచూపండి.

మెజిస్ట్రేటు: ఎవరు వాళ్లు? నీ పిల్లలా!

ముద్దాయి: కాదు అంతా పోలీసువాళ్లు.

***

మెడల్.

ఒకడు: నన్ను రక్షించండి. నాకు నీళ్లలో మునిగి చావాలని వుంది.

ఇంకొకడు: అయితే ఇంకేమాట. చావచ్చుకే. కాని నేను నిన్ను నీళ్లలోనుండి పైకి తీసినందుకు మెడలియిస్తారు.

తూకములు-కొల్తలు:

—యేలెల్ల వెంకటసుబ్బయ్య.

ప్రతి పల్లెటూరులోను పట్టణములలోను యీ తూకపు రాళ్లయొక్కయు కొల్తపాత్రలయొక్కయు గతులు విచిత్రంగా మారిపోవుచున్నవి. గవర్నమెంటు ముద్రలువేసిన తర్వాత అచ్చటచ్చట వ్యాపారాభివృద్ధి వచ్చినది కొలపాత్రలు కొంతకు అరిగిపోవుటయు అట్టి వ్యాపారము చేయు కొందరు నెంబర్లు వేయని వాటితో యిమ్మటను అధికంగా కొన్ని తేడాల్ని యుంచుటయు లేక ఎప్పుడో నెంబర్లు వేసిన వాటికే నూతన శిఖాల క్రింద దగావతి చేయుటయు, ఎరువు రావి పాటకపు జనులనిరు సరియైనవని నమ్మి తెచ్చుకొనుచుండుటయు, సాధారణముగా జరుగుచున్న విషయము. మామూలుగా వర్తకుల యిండ్ల దిక్కులేని విండో తెచ్చుకోవాలని పెద్ద వర్తకులు సాంకేతిక భావతో చెప్పుచుండును వీలు స్తాదని తాను తీసుకోవాలసినట్లుయితే పెద్దోడా యని పిలుస్తారని అందరు చెప్పుకుందురు కాని అమాయకులైన ప్రజలట్టి దారుణ మార్గాలను గవర్నమెంటువారు పన్నుతావాతులేక నీర్లు నమలి యూరకుండుట పరిపాటి అయినది. ఇక పట్టణాల విషయమాలో విస్తారము. మిల్లుల విషయం తెలుసును కుంటే ను. ఇకే పద్ధతి. ప్రతి తీసుకునే కాటా బాట్లతో ప్రతి యిచ్చిన లెఖ్ఖను బట్టిమాస్తే ఖ 1 కి వాల్లు వందల ఎవధియిపోన్లు లెఖ్ఖ తేలుతుంది ఇక చేరుకునగ కాయలు తీసుకొనుటకైనా మొదట ఖ 1 కి 500 పౌన్లుగా వుండేవి. క్రమేణ 505 ఆటుతర్వాత 507¼ చేశారు. ఇప్పుడు మిల్లుయజమానులంతా జాయింటయి ఖ 1 కి 531 పౌన్లు చేల్చారు. వారినిర్ణయమానమైన సదరు ఖ 1 కి తగ్గించికొన్నచో అట్టివారికి మిల్లులలో ప్రాకర్యము లేదాపాదని శాసిస్తున్నారు. ఒకచోట ఒక విధమైన ఖండీయు మరియొకచోట వేరవిధమైన ఖండీయు చలామణిలో నుంటున్నది. ప్రభుత్వమువారు నిర్ణయించిన ఖండీకి 500 పౌన్లు అని వినుచున్నాము అట్టిచో ఇతరులు వేరొకఖండీని అములులో పెట్టుట కేవలము ప్రజలను మోసగించుటకైయున్నది మాతాలూకాలో ఇట్టిఖండీల వ్యవహారముకు రైతులెంతరో తిక్కున నష్టమును పొందుచున్నారు. యీచిక్కులతో రైతులు త్రొక్కిళ్లాడుతుంటే ఇకేసమయమని పైకెటువ్యాపారస్తులు కెరసినాయిల్ డబ్బాల పాత్రలగా నుపయోగించుచున్నారు. అవియొకటి ఎనిమిదిమానికలు మరియొకటి పది లంకొకటి పదకొండు. ప్రజలు అన్నిడబ్బాలకేగదా యనుసర్దము మాత్రమే మెరుగుదురు యీవిధమైనపాత్రలు ఖరీదు 1 కి 25 మొదలు 30, 32 చేస్తారు. ఇక చిల్లరగా వేరుశెనగకాయ కొను వర్తకులనూమాసైతే ఒక్కరూ సరియైన కొలపాత్రల నుపయోగింపరు. రెండు శేర్ల పాత్ర అములులో నుండగా వీరుపయోగించేది రెండుశేర్లన్నర మూడుశేర్లుంటాయి. ఫ్యాక్టరీ తూకపురాళ్లుమాస్తే గ్రామాదులలో కాటాను పంపేవాటికి అదుపు ఆజ్ఞలున్నట్టు కన్పడదు. యీ విధంగా వ్యాపారస్తుల నిర్దయానికి రైతులు నాల్గువైపులా నలిగిపోతున్నారు వారి యిమమైనన్ని పోనులతో ఖండీ ఏర్పాటుకు ప్రభుత్వమువారు తోక్యముకలిగించు కొనకయున్న రైతుభూస్వాతిగా నాశనమగుటయేకద్దు. ఇ. సైతాం గవర్నమెంటువారు యిందు విషయమై జనరల్ ప్రచారంపెట్టు మొదలయిన పోట్ల మార్కెటింగు నిర్ణయించి 500 పౌనులుగల ఖండీని చలామణి యగునట్లొనర్చి మార్కెటింగు ఆఫీసర్లను రైతువర్తక ప్రతినిధులను సమకూర్చి అమూతాక రైతులకు కవటి కల్పించియుండిరి. సరకు కొనువారుడు కొను వారే జాగ్రత్తవహించవలెను గాని కొన్నతర్వాత పేచీలుపెట్టరాదు అట్లుచేసిన నేరముగును. అందువలన అచటి రయితులు కొంతకాలు మేలుకొంద గలిగిరి.

పూర్వము ఇండియా ప్రభుత్వపు మార్కెటింగు ఆఫీసరు గారును మద్రాసు మార్కెటింగు ఆఫీసరు గారును కొల్తపాత్రలు తూకపురాళ్ల విషయమై అలగవుండాను, దగాల జరుగకుండాను చూడకలెనని మద్రాసులో నుడివియుండిరి సర్వశాధకు గారును తమ రైతులయిని మోచన నిశే దికయుండు తెలిపియుండిరి ఇదివరకే ప్రభుత్వంవారి జ్ఞాపకములోనున్న ఇట్టి అన్యాయపద్ధతులను వెంటనే మాన్పించుట ప్రభుత్వధర్మము అప్పటి కల్పాడే సగం సరకు యీ అన్యాయపు తూకాల పాలయినది అసలు ఈసంవత్సరం వర్షాలు అధికముగు భూమిలో కొంత ప్రల్లి తీరు తరువాత వర్షాలు లేక తెగిపోయి చాల తక్కువ పంట పండినది. దానికితోడు ధరలుతగ్గినవి. పుట్టికి 25 పాములు రొమ్ముగా రైతు కోలుపనే స్థితిలోలేదు విత్తనములు వేసినదాది వర్షాలు లేక కొన్ని పంటగిడ్డకు గింజలే యూపామికయ్యేటట్లు లేదు. కాలిచాలికి కేవల పంట సరిపోయినా గవర్నమెంటు శిస్తు కదుపులో యుంట. గాటిలోనికి చొప్ప కరవు, రైతుమీద దూకటానికి సిద్ధంగావున్నాయి మద్రాసు ప్రభుత్వంవారు తగిన ప్రాకర్యాలు గలంకేస్తేనే తప్ప రైతును సుఖంలేదు. ఇట్టి పద్ధతులు ఆంధ్రదేశమంతటను కలవుగావున అన్నివోట్లనుండియు ప్రభుత్వమువారికి పైనాటి విషయములో తమ అభిప్రాయాలను స్థానిక సంఘాలున్నూ, రాష్ట్రీ గాంగ్రెసు, రైతు సంఘాలున్నూ తగిన పద్ధతులను ప్రకటించుటకై తెలుపు తారని నమ్ముచున్నాను.

గుడ్లదోన డాక్టరు.

గుడ్లదోన ఆయుర్వేద డాక్టరు జేబుపూర్చి కుంటుతారు. స్వంతపనులు చూచుకొంటుంటారు పాపం! ఈ అనుభవులు వైద్యుల జీవనాధారం నిమిత్తం ఏర్పడ్డది గానట్టి వైద్యుడురావిన్నా జీతం యివ్వడానికి చట్టం ఒప్పుకోందట తిరాజోలు!

సార్! ఇకనుండైనా రాకుంటే పై వారిదాకా పోతుంది సుమా!

—ఓ. వి.

వంశధారానది వరదలు.

ఉత్తర విశాఖపట్నం జిల్లాలో వంశధారానది పొంగి వరదలు వచ్చుటచేతను తుంగ, తుంపర, మొదలగు అనేక గ్రామాల ప్రజలు తిండిలేక, కట్టగుడ్డలేక అల్లాడుచున్నారు. శ్రీ వరహాగిరి వేంకటయ్య పంతులు గారు నచ్చటి ప్రజలకొరకు విశేషంగా పాటుపడుచున్నారు. దాన విజయనగర పౌరులు తమ ఔదార్యము చూపి బాధితుల సహాయార్థమై విరాళ మంపుడని ప్రార్థన.

ఉదయగిరి శీతారామయ్య,
రిలీఫ్ కమిటి కార్యదర్శి

శ్రీమాన్
ఆయుర్వేదభూషణ
పండిత

ఏటూరు శ్రీనివాసాచార్యులవారి సుప్రసిద్ధ ఔషధములు.

పూర్ణచంద్రోదయము:- స్వర్ణమిశ్రితము, స్వర్ణము సిందూరరూపముగ నిందు చేరి యున్నది. బుద్ధి బలమును, భుజబలమును, కామోద్దీపనమును, కలిగించును. క్షయాది సమస్తరోగములను కుదుర్చును. ఆయుర్వృద్ధిని కలిగించును.

(క్రయం తులం 1 కి రు 12-0-0)

స్వర్ణమాలినీవసంతము:- ధాతుగతజ్వరము, పురాణజ్వరము, క్షయజ్వరము, నూతికాజ్వరము, సన్నిపాతజ్వరము, వీనికి దివ్యౌషధము, బలకరము. తు॥ 1 కి రు 12/- మోతాదు 1 కి రు 0-2-0.

వసంతకుసుమాకరము:- మధుమేహము మొదలగు సమస్తమూత్రవ్యాధులు, కాస మొదలగు శ్వాసకోశవ్యాధులు, వీనిని పోగొట్టును. శరీరమునకు బలమునొసంగి ఈ యౌషధసేవనము చేసినవారినందరిని వసంతకాలమున వృక్షములు, లతలు, చిగిర్చి పుష్పించి ఫలవంతములగునటుల నవయౌవనులను జేసి, వసంతకుసుమాకర మను పేరును సార్థకము చేయుచున్నది. తులం 1 కి రు 16-0-0 లు మోతాదు 1 కి రు 0-3-0 లు.

రజత చంద్రోదయవటి:- 'సవామేహము' అనశ్వేవాయు, గనోరియా, ఉపదంశ వ్రణములు వీనికి దివ్యౌషధము. జీర్ణించిన అంటువ్యాధులను మొదలంటు పోగొట్టి శుక్రధాతువునకు బలము నొసగును. దీనిని సారిబాద్యరిష్టమును అనుపానముగ సేవించుటయుత్తమము. 1 కి రు 5-0-0లు మోతాదు రు 0-1-0 లు.

స్మృతిసాగరరస:- ఉన్మాదమును గంటలలో కుదుర్చును. మోతాదు 1-కి 0-1-0 దీనిని మాలక్యగంధారిష్టమునుగాని, మాతులుంగ రసాయనమునుగాని, అనుపానముగ సేవించవలెను.

(ప్యాకింగ్ పోస్టుఖర్చులు ప్రత్యేకం)

గవర్నమెంటు ఇండియన్ మెడిసిన్ స్కూల్ సెంట్రల్ బోర్డువారిచే ప్రకటింపబడి పుస్తకములోని సమస్తౌషధములును - ఓ నుదుటులు మావద్ద సిద్ధముగనున్నవి.

ఇండియన్ మెడికల్ స్టోర్సు అండ్ డిస్పెన్సరీ,
టవున్ హాలుకు ఎదురుగ, నెల్లూరు.

పాదరక్షలు

4 వ పేజి కొరవ.

యినాను. పాదరక్షలతోపాటు ప్రపంచపు సమ్మునంతావిడిచి, లోనికిపోయినాను. లోనికిబోయి దీర్ఘసమాధిలోనికి పోయినాను

మరి పాదరక్షలుమాత్రం బయటనే వున్నవి. ప్రభాతాలు అస్తమానాలు తమ కెంపులను బంగారును వాటిమీద నిత్యం పోస్తూవుండేవి. కుంటివాడిని మోగిగాజేసిన పాదరక్షలమీద పోస్తూ వుండేవి.

తానుగూడా పాదరక్షలమాదిరి అహంకారము వీడి దీనాతిదీనమయి, గురుపాదములవంటి యుండవలయునని ముత్యాలు ప్రార్థించుటలేదా?

గంపలగూడెం ఎస్టేటు.

అక్రమ శెస్సులు తొలగించుట.

గంపలగూడెం ఎస్టేటులో వసూలు చేయుచున్న

మజుందారీ	రు 1 కి 0-0-6
మహాశ్యాలుదారీరు	1 కి 0 0-2
మొత్తం	రు 1 కి 0-0-8

అక్రమశెస్సులను యీ సంవత్సరం గంపలగూడెం తూర్పువంటు ఎస్టేటువారు వసూలుచేయుట మానివేసిరి.

శిస్తు బాకీలకొరకు జప్తులు.

చిట్టేల గ్రామములో కొల్లి బుచ్చయ్య, వెలుగులేటి రామారావు, దేవిశెట్టి పుల్లయ్య, పెమ్మరాజు వేణుగోపాల కృష్ణమూర్తిగార్లు మున్నగువారు యివ్వవలసిన సన్ 1348 ఫసలీ అక్టోబరు కిస్తీ బాకీలను యివ్వమని జమీందారుగారి ఉద్యోగులు అడుగగా కట్టాముచ్చిలికాలు విలియాపర్చమనియు, యేభూమికి ఆభూమి నెంబరు వేసి శిస్తుకు రశీదుయివ్వమని అడుగగా, యేభూమికి ఆభూమి నెంబరువేసి రశీదు యివ్వమనియు, పట్టామొత్తంను రశీదు యిచ్చెదమనిరి. ఆక్టుప్రకారం యేభూమికి ఆ భూమి నెంబరువేసి రశీదు పొందవలెనని యున్నదిగాన అట్లు యివ్వనిచో మేము శిస్తు ఇవ్వమనిరి. తర్వాత జమీందారుగారి ఉద్యోగులు శిస్తుబాకీకి జప్తులు ప్రారంభించి, జప్తుచేయుటలో పైవారు చెల్లించవలసిన కిస్తీ శిస్తుమొత్తాను జప్తులుచేయక ... వారిపట్టాలలో గల కొన్నికొన్ని భూములను యివ్వవలసిన శిస్తుడబ్బుకు మాత్రమే జప్తుచేసిరి.

మురుకుంట్ల వెంకటప్పయ్య.

బైరాగి:

—ఎ. లక్ష్మణరాజు, బి. ఏ., బి యల్.

[ఒక నవజీవన సిద్ధాంతం]

ఒక బైరాగి సమాధిలో ఉండి ఉండి జ్ఞానోదయం కాగా ప్రపంచం లోకి వచ్చి కార్మికులను అందులో ముఖ్యంగా రైతులను ఉద్దేశించి ఒక క్రొత్త జీవన సిద్ధాంతాన్ని బోధిస్తున్నాడు—

రాముడుగాజన్మ మంటు • బ్రహ్మముగాజన్మ మంటు
కొంత్రికరాంతం అని రన్నా
ఇది ప్రార్థ్యముగాజన్మము • ఇది మృత్యుముగాజన్మము
ఇది సత్య మెటుక కోరన్నా 1

కష్ట ఫలముల మింకు • కష్టలము పాము లేదు
పాపములను గద్ద లేదు నన్నా
జేక గద్దలను దిశ • దేగలను బోయు లేదు
దీనిమర్మము మెరుగు మన్నా 2

ఇందులో మానవులు • యేమైన మేలా! వి
మర్శించి చూడ కోరన్నా
ఆగోన్న పరివారి • కరకడుపుకే పుట్టి
చంపురుడు పెద్దదిగ నన్నా 3

మోసాన దొమ్మార్ • ముందు దోచిన సొత్తు
అక్కడిగ పన్నపు దన్నా
ఈదొంగ అధికార • పేర్వరచుకొని మనను
కాకసిదారు వాటి నన్నా 4

ఎట్టిదైన బలముచెడ • ఇకరు లాస్తుల కన్న
కొందు రసాధ్యమూతో నన్నా
పరధనము వాంచిత్తె • పాపమబ్బు నటంచు
భావాల సృష్టించి రన్నా 5

ఈపాపమునకు ఫల • మీనరకబాధ యని
పామరుల భయపెడుదు రన్నా
పాపభీతిని సొత్తు • పై కన్న వేయరి
పామరులు అని తెలిసి యన్నా 6

ఈకథలతో బద్ధి • పాకదల బంధించి
ఉశ్వాసహమును చంపి రన్నా
శకపాకే పీయ • శేవిభద్రిరో నరక
కూపాన బడి తిరిగి యన్నా 7

కలపులను కట్టండి • కలకొవటు కట్టబడ
దన్న మర్మము తెలిసి యన్నా
ఐహికము మాయ యని • ఆశలను పరలోక
పథములో పెట్టినా రన్నా 8

ఒక్కపొద్దుల పెట్టి • ఉపవాసముల పెట్టి
కాయపుష్టిని చంపి రన్నా
పరదైవసేవలను • పట్టించి ఆత్మ వి
శ్వాసాన్ని బాల్చినా రన్నా 9

ఐహికము మాయ యని • జేవాసు కల్లయని
మోసాన నమ్మించి రన్నా
మాయలో బడి మనము • పాయగా సర్వాన్ని
తామనుభవిస్తు కోరన్నా 10

మనకేమో మాయ! • మనయాకలా మాయ
మనబాధలా మాయ! యన్నా
కనబడే దెటు మాయ! కనబడని దెటు నిజము
కని కల్ల తెలియ కోరన్నా 11

ఈయిహము మిధ్య యని • యెంత బోధించినా
తుత్తు రాదంటుంది యన్నా
పర మెంతొ నిత్య మని • భావాని కెక్కినా
కంక కింది తుందు నన్నా 12

మాత్రి ముక్తని నిన్న • బాధలలో దించేరు
శివముక్తి తెన్నెరుగ రన్నా
భావోటి తప్పిస్తె • సర్వముగ యిది ముక్తి
మార్గమున మెడలేర మన్నా! 13

ముందుజన్మముగరులు • ముందుగా తెలియదలె
నన్న వి చ్చెందు కో రన్నా!
స్వర్గమూ నరకమూ • సర్వమూ నీమనసు
లోని మరి బయట లే రన్నా 14

కవుడని దత్యాగుని • తిక్కబడి, నోటబడు
పిడచ బూడిద చెయ్య కన్నా
నీ నోటిమాటికే • నిప్పుపాల్ చేసితే
నీ కెందు రాకేవు దన్నా! 15

"అరమః మతో పగము • అర్పన్తి దది తప్పు
రాదింది తె" మ్మందు రన్నా
మొదట సర్వము పెట్టి • యెంతగా మొక్కినా
మొద్దు దేవుడు కదల దన్నా 16

చిక్కపాడుపున దంచి • సూర్యాస్తమానాన
యెత్తితే నడు మెత్తు టన్నా
చెమటలోనే దుక్కి • చేసినా నీకడుపు
నిండదను సందేహ మన్నా 17

ఎన్నేండ్లు బతికినా • సన్నదా కేపెట్ల
అనుభవము లేని రా ద్రన్నా!
ఈదొడ్డబతుకు నీ • కిచ్చినందుకా నీవు
దేవుళ్ళ కొలువవలె నన్నా! 18

కడుపులోనిది చల్ల • కదలకుండా బతుకు
వారిప్రార్థన కర్థ మన్నా
చెమటకాదే కదా! • నీకలా ఈయాత్మ
దైన్యమూ నీ కెందు కన్నా! 19

ఈచెమటకాదైన • ఇయ్యకద్దా, యంటు
కొలువవా దేవుళ్ళ యన్నా!
చెమటకాటికి యెప్పుడు • నేగిలే దిక నాత్మ
గౌరవము చెడుమకోకన్నా 20

ఇన్నికష్టాల్ నీకు • ఎందుకో తెలుసునా
లే దాత్మవిశ్వాస మన్నా
ఫలితమమ్మక, పాటు • బంధించి తిరుగబడు
నీశక్తి నపుడెరుగుదువన్నా 21

ఆకలిరగ నోట్లు • అర్చేదు కొన్నంత
మాత్రాన యేమారెదవన్నా!
నీగింజ నీగుడ్డ • నీపాటు నీబలము
నీవిచ్ఛనిది మారదన్నా 22

నీశక్తి నీపెరిగి • చే కకలు సాగదని
ముందుగా సృష్టించి రన్నా
పరదైవతాన్ని నీ • భావాలబంధించ,
మాయలోబడి చెడితివన్నా 23

నిన్న యేమార్పోకడు • నీకడుపుకొట్టి
సొత్తెల్ల దోచుకొనుచున్నా
తోడుదొంగొకడొచ్చి • "వాళ్లేయా దేవుడే
కాదతాడు నిడువు" మను నన్నా 24

పైనొకడు కలడన్న • పాట్లనే, కష్టాలో
కనకుండ రెటు నమ్ముటన్నా
వున్నాడ దందాము • యెన్నటో వాస్తి కొడి
తే స్వప యేమి మేలన్నా 25

"తెలివి, పాటూ కలి • స్తే కాని పని కాదు,
అందు తెలివెక్కు" వనిరన్నా
వినుమోసపదవి యిటు • నీచేత ఒప్పించి
నీకష్టమును దోచు రన్నా 26

తెలివి పాటూ కలి • స్తే కాని పని కాదు
అదికొంతవరకు నిజ మన్నా
ఈ తెలివిపాట్లలో • యేది ముఖ్యమెం తెరుగు
టకు మర్మ మెంకటున్న దన్నా 27

పాటుకలియని తెలివి • కల్ల ఫలమును మాత్ర
మును కలుగబోదు కోరన్నా
తెలివికలియనిపాటు • కల్ల కొంతైనాను
ఫలము కలుగును తెలియుదు మన్నా 28

ఎవ్వరగ్గున నిద్ర • యింకరలె నంటె యీ
మర్మాన్ని తెలియవలెనన్నా
యేది లేని ఫలము • లేదో యది ప్రధ్యానమని
యిక తెలివి ప్రాశస్త్యమెట్లన్నా! 29

ఈ తెలివి లేదన్న • యీ ప్రపంచము నడచు
కడుపు నిండక పోదన్నా
నీపాటు లేమంటె • నిప్పుస్తుతే కదా!
యీ తెలివి ప్రాశస్త్యమెట్లన్నా! 30

నిన్న మోసముచేసి • నీకడుపు కొట్టెదరి
నీచెమటకూడుతిని, యన్నా!
నీవు నీచుడ వంటు • నీ పాటు కష్టంటు
చెప్ప నెంత కృతఘ్ను లన్నా! 31

మోసాన దోచుకొని • కోసాన కొందురని
పనుబలము కూడ దని రన్నా
యెట్లు తగ బుద్ధిబల • మెట్లు చెడె కాయబల
మకలిన తీర్పుతో నన్నా! 32

నీ కళ్ళాద వటంచు • నీను తెవరో గాని
సర్కిహా దెవ్వ డన దన్నా
సకలసౌఖ్యములకుత్తు • చల్లాద్యదారె యి
ఆప్పడో! యింక ఘను డెవ్వ డన్నా 33

నీపాటు సఫల మై • నీవు పండిస్తెనె
తీను రాజేలు వీరి కన్నా
నీవు పండించవి • నీమైపవా రంత
ఆకటికి చస్తురో రన్నా 34

సోమారిపోతులకు • పోరసామాన్యలూ
దాసాలు చేసినా రన్నా
కష్టజీవులసొత్తు • కత్తిమెన దోచి, యా
శ్రితుల కిడి దాత లై రన్నా 35

పరధనము తెగువతో • పంచినందుకు దాత
లని కావ్యములు పొగడు నన్నా
నీకష్టమున జగము • నిల్వ గదా! పురా
ణా లేవి నిను పొగడ వన్నా! 36

—సశేషము.

న్యూయార్కు నందలి నూతన విద్యావిధానము

న్యూయార్కు నగరమందలి బాలురకు పల్లెలకు వెళ్ళి విజ్ఞానము సంపాదించుకొను అవకాశములు లేవు గాన ప్రభుత్వమువారు పెద్ద పెద్ద లారీలను నిర్మించిరి. ఈలారీలయందు 7 టన్నుల బరువుల మోయుగలవు. ఈలారీలయందు బాలురకు బోధపడునట్లు పల్లెలను సృష్టించిరి.

ఈలారీలను సారవంతమగు మట్టితో నింపుదురు. అభూమిపైని పల్లెలయందలి వివిధ మొక్కలను, ధాన్యములనేగాక ఫలపుష్ప జాతులనుగూడ నాటి, వానిని శ్రద్ధగ పోషింతురు. ఇప్పుడీలారీలు ప్రతి ప్రభుత్వపాఠశాలలకును పోవును. అచ్చటి విద్యార్థులు యీ మొక్కలనుండి, పల్లెల నిర్మాణ విధానములను, అందలి ధాన్యరకములను తెల్సుకొందురు. ఇట్టి లారీలయందు వినవలసినవిషయము చెప్పేమియు యుండజాలదు.

సర్వసుధ

సర్వాంగశక్తియును బలహీనతను పోగొట్టుటకేయును. కండపుష్టిని ధాతుపుష్టిని కలిగించి శరీరమునకు మిక్కిలి బలమును చేకూర్చును.

1 నెలకు 60 మాత్రలు రు10-0-0 లు

స్త్రీసుధ

స్త్రీల సమస్త వ్యాధులకు

20 సంవత్సరములనుండి మా అనుభవములో నున్నది

పైల పరిగ రానుండుట, బురదలు, తెల్లు పు బట్ట.

పైల అధికముగ అగుట మొదలగువానికి

1 నెలకు 1 తులం రు 3-0-0 లు.

N.B. ఇంకను 250 రకముల ఔషధములను, మరికొన్ని అనుభూత మందులను, మాచే రచింపబడిన ప్రసిద్ధములగు ఆయుర్వేద గ్రంథములను మావద్ద దొరకును.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

బెజవాడ.

మాఅనుభవగుండులకును గ్రంథములకును ప్రసిద్ధముగు ప్రతిషాపులోను అడుగవలయును.

ఆంధ్రహోటాం—

—మద్రాసులో.

ఆంధ్రుల ప్రత్యేక వ్యక్తిత్వం కోసం స్థాపించాము దీన్ని—

పచ్చడి— పులుసులు— యోగా యలన్ని ఆంధ్రపద్ధతి మీదనే.

భోజనమేగాదు— బసలు గూడ.

ఆంధ్రహోటాం,

61- లజ్ చర్చిరోడ్డు

మైలాపూరు- మద్రాసు

గ్రామ మునసబుల పరీక్షా ప్రదర్శిని

మొదటిభాగము 1938.

శ్రీయుత మాకంద్రీగారగు వాశీమర్తి లక్ష్మీనరసింహంగారివల్ల రచియింపబడినటువంటి గ్రామ మునసబుల పరీక్షాప్రదర్శిని మొదటిభాగము అను పుస్తకము నూతనముద్రణ— (1938 సెప్టెంబరు) దొరకును వారు:

వాశీమర్తి నాగభూషణరావు,

అరండలుపేట, గుంటూరు.

కామాక్షి మెడికేటెడ్ పండ్లపొడి.

ఈ పండ్లపొడి సమస్త దంతవ్యాధులను నిర్మూలించి దంతములను కాపాడును సదా దీనిని వాడుడు. వెలస్వల్పం— ఫలమధికం.

అన్నిచోట్ల దొరకును. వెల 0-0-6 మాత్రమే.

కామాక్షి మెడికేటెడ్ పండ్లపొడి

ట్రంకురోడ్డు, నెల్లూరు.

రైతులోకం

బీరారు

పీలంచేరు ప్రస్తుత అధ్యక్ష పరిస్థితులను పరిశీలించి అన్నదాతలకు కలుగుచున్న అనేక అసౌకర్యములను తొలగించడానికి బీరారు ప్రభుత్వంవారు భూమిశిస్తు శాసనాన్ని సవరించడానికి భూమిశిస్తు కమీషనును నియమించారు.

భూమి శిస్తుకు బకాయిపడ్డ రయితుల వివిధ కారణాలలో వ్యవధించడానికి ప్రస్తుతం పరిపాటిలో వున్న అధికారములను తాసిల్దారులకును అధికారము ఇవ్వాలని.

కొత్త రైతుల తరపున పరిశీలించి ప్రభుత్వం వారు రెవిన్యూ ఉద్యోగులకు యీ అధికారాన్ని యిచ్చే క్లాజును భూమిశిస్తు శాసనంలోనుండి తొలగించమని ప్రభుత్వంవారు తీర్మానించారు

పంజాబు

ప్రభుత్వంవారి తీర్మానము ప్రకారము కొత్త రైతులు, భూస్వాముల మధ్య కలిగియుండిన తగాదాలను తొలగించుటకు ముల్తాన జిల్లాలో రైతులు కొన్ని ధార్యములు కోరిరి. భూస్వాములు గ్రామాలలో వుండువారు కారు గనుక ఆ ధార్యాలు అంగీకరింపబడలేదు. రైతులు పనులు మానిరి. రైతులకు అనుకూలముగ విధముగ ప్రభుత్వంవారు జమీందారులను అంగీకరించుటకు చటులుచేసిరి.

నం॥ రా॥ జమీందార్ల

దౌడరింపు

పంయుక్త రాష్ట్రంలో లెజిస్లేటివ్ అసెంబ్లీ విషయంలో జమీందారులు అందోళన చేయుచున్నారు- రైతులు ప్రస్తుతపు అసెంబ్లీయు యీ మాత్రం మాత్రమునకు పీలుచేదంటున్నారు- రాయలసీమ ద్వారా గౌరవనీయులగు ఒడంబడిక ప్రకారమే జమీందార్లు అంగీకరింతురుగాని, కాంగ్రెసు ప్రభుత్వంవారు ఈ ఆక్రమము చేయుటలో జమీందార్లను పశ్చాగ్రసానుపక్షమున కొచ్చుకొట్టివేట్టుగుని కార్యాచరణలో జరిగిన జమీందార్ల పథకాలు ప్రకటించిరి.

కొల్లేరు సరస్సు

ప్రాంతములు ముంపు

కృష్ణజిల్లా కలెక్టరుగారు కొల్లేరు సరస్సు పరిసరముల భూములను, కొల్వలను స్టీమరులాంచీల ద్వారా కొల్లగొట్టి తీరితో కూడా కృష్ణజిల్లా యాస్టరక్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరుగారు, గుడివాడ డివిజన్ రెవిన్యూ డివిజనల్ అధికారిగారు వుండిరి. వారిద్దరు గ్రామపట్టు మండు గ్రామములనుండి ప్రజలను పిల్చి కలెక్టరుగారికి తమ యిబ్బందుల గురించి చెప్పుకొనిరి, కలెక్టరుగారు వెళ్లిపోయిన తరువాత వారు చేయించిన కొలతలు తప్పుగా వున్నవని, ఇంజనీరు గారు కొల్లేరు సరస్సు ప్రాంతములు ముంపుకు గురికావని చెప్పిరని, కలెక్టరుగారు వెళ్లిపోయిన తరువాత ఇంజనీరుగ

టాకీలు

భారతదేశం ఫిల్ము పరిశ్రమ.

భారతదేశము ఫిల్ము పరిశ్రమలో దినదినాభివృద్ధి గాంచుచున్నది. విదేశ ఫిల్ములతో సరిసమానముగా పోటీకి నిలబడదానికి కూడా తయారయినది.

"ప్రభాత" కంపెనీవారి "అమరజ్యోతి" వెనిస్‌లో జరిగే అంతర్జాతీయ పారిశ్రామిక ప్రదర్శనానికి పంపబడి ప్రశంసనొందినది. [illegible] కూడా ఎక్కువ ప్రశంసాపాత్రమైనది. ప్రభాత ఫిలింకంపెనీ వాళ్లమాదిరిగా [illegible] కంపెనీ వాళ్ళు కూడా కేవలం వినోదానికి [illegible] కళాప్రియత్వంగా ఫిల్ములు తీస్తూ కళాసేవ చేస్తున్నారు.

* * *

మన తెలుగు ఫిల్ములు కూడా తమిళ ఫిల్ముల కంటె అత్యుత్తమంగాను అమోఘంగాను ఉన్నా తమిళ దేశంలోనున్న స్టూడియోలు వాళ్లు తీసిన ఫిల్ములు మన [illegible]. అది మనదౌర్భాగ్యం తప్ప వేరే దానికి కారణమూ కాదు.

మన ఆంధ్రులు కళాపోషకులు కారని కాదు కాని మనవాళ్లకు ఒక సంస్థను స్థాపించి పెట్టుబడి [illegible] ఆంధ్రకళా[illegible] [illegible] ఉంటారు.

* * *

ఫిల్ములు

భారతదేశంలో మొత్తం ఫిలిం పరిశ్రమకు 6,00,00,000 రూ. పెట్టుబడి పెట్టారు దానిలో 110 ప్రొడ్యూసింగ్ కంపెనీలు 99 డిస్ట్రిబ్యూటింగు కంపెనీలు, 670 సినిమాలు, 25000 మంది ఉద్యోగులు.

హిందీ, ఉర్దూ, బెంగాలీ, అరవము, తెలుగు, గుజరాతీ, పంజాబు, మరాఠీ, మలేయా, పర్షియా ఇంగ్లీషు భాషలలోను ఫిల్ములు తీస్తున్నారు. కన్నడంలోను, మలయాళంలోను యింతవరకు వచ్చిన ఫిల్ములు చాల తక్కువ.

నటీ నటుల జీతాలు

హిందూ నటీమణుల్లో ఎక్కువ జీతం నెలకు రూ 1000/- లు నటుల్లో నెలకు జీతం చెల్లించేది రు 2000/- లు అంటే ఆడవాళ్లకే తక్కువ [illegible]న్నమాట.

మన టాకీలు.

మన ఇండియన్ టాకీలు ప్రదర్శించేది ఒక ఇండియాలోనే కాదు బర్మా, సిలోను, బ్రిటీషు మలేయా, డచ్ యిండీస్, ఇండోచైనా, సయాం, [illegible], [illegible], బ్రిటీషు ఈస్టుఆఫ్రికా, దక్షిణాఫ్రికా వెస్ట్ ఇండీస్ దక్షిణ అమెరికా మొదలగు దేశాల్లో ప్రదర్శనలు జరుగుచున్నాయని "[illegible]" అను ఆంగ్ల వారపత్రిక ప్రకటించింది.

* * *

నిర్బంధము తొలగిన కాంగ్రెసుఫిల్ములు.

1918 వ సంవత్సరపు సినిమా ఫోటోగ్రాఫ్ చట్టముక్రింద నిషేధింపబడిన ఈ క్రింది 17 ఫిల్ములపైన నిషేధమును బొంబాయి ప్రభుత్వమువారు తొలగించారు.

* * *

"మహాత్మాగాంధీ స్వాతంత్ర్య యాత్ర" (సాగర ఫిల్ము కంపెనీ)

* * *

"మహాత్మాగాంధీ చారిత్రాత్మకమగు దండయాత్ర 1930 మార్చి 12" (శ్రీకృష్ణా ఫిల్ము కంపెనీ)

* * *

"మహాత్మాగాంధీ యాత్ర 12 మార్చి అహమదాబాదు, (శ్రీ రంజిట్ ఫిల్ము కంపెనీ)

* * *

"లండను నుండి మహాత్మాగాంధీ తిరిగి వచ్చుట" (శ్రీకృష్ణా ఫిల్ము కంపెనీ)

* * *

"మహాత్మా గాంధీ [illegible]" (వార్తావిశేషము) (ఇండియన్ టాపికల్ కంపెనీ)

* * *

"మహాత్మా గాంధీగారికి బొంబాయి స్వాగతము" (యం. బి. బిలిమోరియా)

* * *

"మహాత్మా గాంధీగారికి బొంబాయిలో స్వాగతము" ([illegible] సైటిలుతో యం. బి. బిలిమోరియా)

* * *

రౌండు టేబిల్ కాన్ఫరెన్సు నుండి మహాత్మా గాంధిగారిరాక (ఇంపీరియల్ ఫిల్ము కంపెనీ)

* * *

రౌండుటేబిల్ సమావేశమునుండి గాంధిగారి రాక (ఇంపీరియల్ ఫిల్ము కంపెనీ)

* * *

"బహిరంగ సభలో మహాత్ముని ప్రసంగము" (సింక్రొనైజ్డ్) [కృష్ణా టోన్]

* * *

శాంతియాత్రనుండి మహాత్మా గాంధిగారు తిరిగి వచ్చుట. (సరస్వతి ఫిల్ము లేబరేటరీ)

* * *

కరాచీ యందలి 45 వ ఇండియన్ నేషనల్ కాంగ్రెసు (గుజరాతీ సైటిలుతో) (ఈస్టరన్ ఫిల్ము కంపెనీ)

* * *

కొరవ 11 వ పేజీలో చూడుడు.



రాధాకృష్ణ

★ రెండు అద్భుతమగు పౌరాణిక చిత్రాలు

శ్యామసుందర

నూతన భావాలు—
అపూర్వ పోకడలు—
అందమగు సెట్టింగులు—

[illegible] ఫిలిం టెక్నిక్, అత్యద్భుతం [illegible] పరిపూర్ణత్వంగాను ఒప్పింది.

డైరక్టర్ : ఎ. పి. కపూర్ బొంబాయి-
స్టూడియో: హంస్ పిక్చర్ కొల్హాపూర్-

★

Apply for Booking:—
Lakshmi Cinetone- 146 [illegible]
or
La[illegible]

Printer Publisher, and Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press, [illegible]